

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17 వ వసంతంలోకి దిగ్విజయంగా..

4 నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల చప్పుడు తెలంగాణ పత్రిక..

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 302 | ఎడిటర్ : బి. వెంకటేశం | బుధవారం, ఫిబ్రవరి, 5, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


తీన్మార్ మల్లన్న ఇతర కులాలను

## దూషించడం సరికాదు

- తీన్మార్ మల్లన్నకు బీ ఫారం ఇచ్చి గెలిపించుకున్నాం: కోమటిరెడ్డి
- జిల్లాకు మంత్రిగా ఉన్న నేను... పార్టీ అభ్యర్థి ఓడిపోవాలని కోరుకుంటానా? అని ప్రశ్న
- వ్యక్తిగతంగా విమర్శిస్తే పట్టించుకోం
- ఒక కులాన్ని దూషించడం సరికాదు..: కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



హైదరాబాద్,ఫిబ్రవరి,4,తెలంగాణ పత్రిక
తీన్మార్ మల్లన్న బీసీ సభను ఏర్పాటు చేసి ఇతర కులాలను దూషించడం సరికాదని తెలంగాణ రాష్ట్ర మంత్రికోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. బీసీ సభలో తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలపై సొంత పార్టీలోని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వేను తప్పుబట్టారు.
ఒకసామాజిక వర్గం బీసీలను రాజకీయంగా ఎదగనీయకుండా చేస్తోందని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. గెలుపోట ములను నిర్ణయించేది వ్యక్తులు కాదని, ప్రజలని గుర్తించాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో తీన్మార్ మల్లన్న గెలుపు కోసంపని చేశామన్నారు. భారీ ర్యాలీ నిర్వహించి,అన్ని వర్గాలను మెప్పించి అతనిని గెలిపించుకున్నామని మంత్రి తెలిపారు.

ప్రతి ఇంటికీ మంచి నీరు అందించడంపై..

## దృష్టి సారించాం

గతంలో ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామాలకు 16 పైసలు చేరేవి

రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ
పేదరిక నిర్మూలనే తమ ప్రధాన ధ్యేయం
– ప్రధాని మోదీ
లోక్ సభలో ప్రధాని మోదీ స్పీచ్
రాష్ట్రపతి ప్రసంగం తమలో ఆత్మవిశ్వాసం నింపిందని వెల్లడి
గత ప్రభుత్వాలపై ప్రధాని మోదీ విమర్శనాస్త్రాలు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి,4:** రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై లోక్ సభలో చర్చ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడారు. నా ప్రభుత్వాన్ని మూడో సారి కూడా ఎన్నుకున్నందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానంటూ మోదీ తన ప్రసంగం ప్రారంభించారు.
రాష్ట్రపతి ప్రసంగం తమలో ఆత్మవిశ్వాసం నింపిందని అన్నారు. పేదరిక నిర్మూలనే తమ ప్రధాన ధ్యేయమనిచెప్పారు. వికసిత్ భారత్ సాధనే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని, ఈ క్రమంలో మధ్య తరగతి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాల్సి ఉందని మోదీ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా గత యూపీఏ పాలనపై విమర్శనా స్త్రాలు సంధించారు.
"గత ప్రభుత్వాలు గరీబీ హఠావో అంటూ నినాదాలు మాత్రమే ఇచ్చాయి. మేంగత పదేళ్ల కాలంలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటికి తీసుకువచ్చాం. కొందరు నేతలు బంగ్లాలు కట్టుకోవడంపై దృష్టి సారించారు. మేం ప్రతి ఇంటికీ మంచి నీరు అందించడంపై దృష్టి సారించాం. దేశంలో పేదల కోసం 12 కోట్లకు పైగా మరుగుదొడ్లు కట్టించాం. కొందరు నేతలు కేవలం పేదలతో ఫొటోలు దిగేందుకే ఉత్సాహం చూపిస్తుంటారు... పార్లమెంటులో పేదల గురించి మాట్లాడుతుంటే అదే నేతలు విసుగ్గా ముఖం పెడతారు. అప్పట్లో ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామాలకు 16 పైసలే చేరుతున్నాయని ఓ ప్రధాని వాపోయారు.
గతంలో ఢిల్లీ నుంచి గల్లీ వరకు ఒకే ప్రభుత్వం ఉన్నప్పటికీ అదే పరిస్థితి!
కానీ ఇప్పుడు ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామానికి రూపాయి చేరుతోంది. నగదు బదిలీ(డీబీటీ) ద్వారా నేరుగా ప్రజలకే సొమ్ము చేరుతోంది. ప్రజల సొమ్ము ప్రజల చేతికే అనేది మా నినాదం. డిజిటల్ టెక్నాలజీ ద్వారా పారదర్శకత పెంచాం. 10 కోట్ల నకిలీ బ్యాంకు ఖాతాలను గుర్తించి తొలగించాం. చమురులో ఇథనాల్ బ్లెండింగ్ ద్వారా విదేశీ మారకద్రవ్యాన్ని ఆదా చేశాం.
గతంలో లక్షల కోట్ల అవినీతి అంటూ రోజూ వార్తలు వచ్చేవి. గత పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు లేవు. కొందరు శీష్ మహల్ నిర్మాణం కోసం అవినీతికి పాల్పడతారు. ఎన్డీయే ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనపై భారీగా వెచ్చించింది. కేంద్రంలో పదేళ్లుగా అవినీతి లేకపోవడం వల్ల ప్రజలు లాభపడ్డారు. ఆయుష్మాన్ భారత్, జన ఔషధి కేంద్రాల ఏర్పాటు వల్ల రోగులకు ఎంతో మేలు జరిగింది. ప్రజలకు రూ. 12 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు ఇచ్చాం.
మేం అధికారంలోకి రాకముందు ఎల్ఈడీ బల్బు ధర రూ. 400 ఉండేది... మేం వచ్చాక ఎల్ఈడీ బల్బును రూ. 40కే పంపిణీ చేశాం. ఎల్ఈడీ బల్బులను ప్రభుత్వం పంపిణీ చేయడం ద్వారా ప్రజలకు రూ. 20 వేలకోట్లు ఆదా అయ్యాయి. అవినీతి వార్తలు ఉండేవి... మాహయంలో ప్రతి రూపాయిని ప్రజల కోసమే ఖర్చుచేస్తున్నాం. ప్రజల డబ్బును మేం అద్దాల మేడలు నిర్మించడానికి ఉపయోగించడంలేదు.

సర్వేలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు

## వివరాలు ఇవ్వలేదు!

- అసెంబ్లీలో రేవంత్ రెడ్డి

- బీఆర్ఎస్ నేతలు కుల గణనలో ఎందుకు పాల్గొనలేదో చెప్పాలని నిలదీత
- బీజేపీ ఎంపీ డీకే అరుణ కూడా కుల గణన సర్వేలో పాల్గొనలేదన్న ముఖ్యమంత్రి
- సర్వేలో భూముల వివరాలు చెప్పాలని అడిగితే సమాచారం ఇవ్వలేదని విమర్శ



**హైదరాబాద్, ఫిబ్రవరి,4, తెలంగాణ పత్రిక :**
కులగణన సర్వేపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో కీలక వ్యాఖ్యలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్ రావు సహాపలువురు బీఆర్ఎస్ నేతలు కుల గణన సర్వేలో పాల్గొనలేదని ఆయన విమర్శించారు. అసెంబ్లీలో సామాజిక, ఆర్థిక,కుల గణనపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ నేతలు సర్వేలో ఎందుకు పాల్గొనలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. సర్వేలో పాల్గొనని వారికి ఈసభలో మాట్లాడే అవకాశం ఇవ్వవద్దని సభాపతికి ఆయన విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా ఎమ్మెల్యేలు పద్మారావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్రెడ్డి,మహబూబ్ నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ కూడా సర్వేలో పాల్గొనలేదని రేవంత్ రెడ్డి తెలిపారు. సర్వే ఫారంలో భూముల వివరాలు అడిగేకాలమ్ ఉన్నప్పటికీ ఎవరూ సమాచారం ఇవ్వలేదని ఆయన పేర్కొన్నారు. భూముల వివరాలు అడిగితే కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు భయపడి సర్వేలో పాల్గొనలేదని ముఖ్యమంత్రి ఆరోపించారు.

కేసీఆర్‌కు

## మోదీ లేఖ..

ఇటీవల కన్నుమూసిన కేసీఆర్ సోదరి సకలమ్మ
కేసీఆర్ కు సంతాప సందేశాన్ని పంపిన మోదీ



**హైదరాబాద్, ఫిబ్రవరి,4, తెలంగాణ పత్రిక :**
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అక్క చీటి సకలమ్మ ఇటీవల కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఇవాళ ఆమె దశ దిశ కర్మ నిర్వహించారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ కు ప్రధాని మోదీ సంతాప సందేశాన్ని పంపారు. కేసీఆర్ కు లేఖ రాశారు. అక్క మరణ ంతో బాధాతప్త హృదయంతో ఉన్న కేసీఆర్ కు, వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియ జేస్తున్నానని ప్రధాని పేర్కొన్నారు. సకలమ్మ మరణ వార్త తెలుసుకుని దిగ్భ్రాంతి చెందానని చెప్పారు. ఈ ఘటన తనను బాధకు గురి చేసిందని తెలిపారు. ఆమె మరణం కుటుంబ సభ్యులకు తీరని లోటు అని అన్నారు. సకలమ్మ అనురాగశీలి, మానవీయ దయా గుణాలు కలిగిన గొప్ప వ్యక్తి అని చెప్పారు. ఆమె మానవతా విలువలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు. కుటుంబ సభ్యులకు ఆమె అందించిన విలువలు, మార్గదర్శ నం ప్రేరణగా నిలుస్తాయని చెప్పారు. ఆమెతో గడిపిన మధుర జ్ఞాపకాలు ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని, మనోబలాన్ని ఇస్తా యని అన్నారు. ఆమె మృతి పట్ల సంతాపాన్ని తెలు పుతున్నానని చెప్పారు. కేసీఆర్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని అన్నారు. ఈ విషాద క్షణాలను అధిగమించే శక్తి, సహనాన్ని కుటుం బస భ్యులు పొందాలని లేఖలో పేర్కొన్నారు.

అక్రమ వలసదారుల అంశంపై..

## సుప్రీం సీరియస్....

అసోం ప్రభుత్వంపై సుప్రీంకోర్టు అసహనం - అక్రమ వలసదారులను ఎన్నాళ్లు పోషిస్తారని ప్రశ్న
వారిని పంపేందుకు ముహూర్తం కోసం చూస్తున్నారా..? అంటూ వ్యాఖ్యలు..



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి,4:** అక్రమ వలసదారుల అంశంలో అసోం ప్రభుత్వంపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. 63 మంది విదేశీయులను నిరవధికంగా నిర్బంధ కేంద్రాల్లో ఉంచడం పట్ల అసంతృప్తి వెలిబుచ్చింది. అక్రమ వలసదారులను రెండు వారాల్లోగా వారి స్వదేశాలకు పంపాలని అసోం ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇలా రోజుల తరబడి అక్రమ వలస దారులను పోషించలేం కదా అని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. అక్రమ వలసదారులను ఎప్పుడు పంపిస్తారు? అందుకేమైనా మంచి ముహూర్తం కోసం చూస్తున్నారా? అని ప్రశ్నించింది. ఇప్పటివరకు ఎంతమందిని స్వదేశాలకు పంపించారో నివేదిక ఇవ్వాలని కోరింది. కాగా,అక్రమ వలసదారుల చిరునామాలు తెలియవని అసోం ప్రభుత్వం అఫిడవిట్ లో పేర్కొనడంపై సుప్రీంకోర్టు స్పందించింది. వారిని వారి సొంత దేశాల రాజధాని నగరాలకు పంపించేయాలని స్పష్టం చేసింది.

తీన్మార్ మల్లన్నపై

## రెడ్డి సంఘం నేతల ఫిర్యాదు

- వరంగల్ లో బీసీ సభను నిర్వహించిన తీన్మార్ మల్లన్న
- తమ కులంపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ మల్లన్నపై రెడ్డి సంఘం నేతల ఫైర్
- కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్




**హైదరాబాద్, ఫిబ్రవరి,4,తెలంగాణ పత్రిక :**
కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్మల్లన్నపై తెలంగాణ రెడ్డి సంఘం నేతలు పలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. తమ కులాన్ని దూషించారని, వెంటనే ఆయన పై చర్యలు తీసుకోవాలనివారు డిమాండ్ చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే...ఆదివారం నాడు వరంగల్లో తీన్మార్ మల్లన్న బీసీ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రెడ్డిసామాజికవర్గంపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ రెడ్డి సంఘం నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా రు.రెడ్లను కుక్కలతో పోల్చుతూ దూషించారని మండిపడుతున్నారు. తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నా రు. మల్లన్నపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డీజీపీని కలిసి కోరారు.

ప్రభుత్వ పాఠశాలల్లో

## టెన్త్ విద్యార్థులకు స్టడీ అవర్స్

తెలంగాణలో 10వ తరగతి విద్యార్థులకు స్నాక్స్ మెనూ ఇదే!
సాయంత్రం పూట స్నాక్స్ అందించాలని ప్రభుత్వం నిర్ణయం
ఫిబ్రవరి 1 నుంచి మార్చి 20 వరకు స్నాక్స్...



**హైదరాబాద్, ఫిబ్రవరి,4,తెలంగాణ పత్రిక :**
రాష్ట్రంలో 10వ తరగతికి సిద్ధమవుతున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం అందించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించి తాజాగా మెనూ రూపొందించా రు. తృణధాన్యాలతో చేసిన బిస్కెట్లు (మిల్లెట్ బిస్కెట్లు), పల్లీచిక్కీ, ఉడకబెట్టిన బొబ్బర్లు (పెద్ద శనగలు), ఉల్లిపాయ పకోడీలు,ఉడకబెట్టిన పెసర్లు,శనగలు–ఉల్లిపాయ వంటి వంటకాలను రోజుకొకటి చొప్పున విద్యార్థులకు అందించాలని అధికారులు నిర్ణయించారు.

## అమెరికా ఉత్పత్తులపై 15 శాతం సుంకం పెంచిన చైనా

ట్రంప్ కు అదిరిపోయే కౌంటర్ ఇచ్చిన చైనా
రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ట్రంప్
వివిధ దేశాలపై వాణిజ్య టారిఫ్ ల సవరణ
చైనా నుంచి వచ్చే అన్ని ఉత్పత్తులపై 10 శాతం సుంకం పెంపు
అమెరికా ఉత్పత్తులపై 15 శాతం సుంకం పెంచిన చైనా



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి,4:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చీ రావడంతోనే వివిధ దేశాలపై వాణిజ్య టారిఫ్ ల సవరణకు పూనుకున్నారు. పలు దేశాలు అమెరికాకు ఎగుమతి చేసే వస్తువులపై భారీగా సుంకాలువిధిస్తూ కార్యనిర్వాహక ఆదేశాలు జారీ చేశారు. ట్రంప్ ముఖ్యంగా చైనాపైనా ఫోకస్ చేశారు. చైనా నుంచి అమెరికాకు వచ్చేఅన్ని రకాలఉత్పత్తులపై 10శాతం సుంకం విధించారు. తద్వారా డ్రాగన్ కంట్రీతో వాణిజ్య యుద్ధానికి మరోసారి తెరలేపారు. దీనిపై చైనా కూడా దీటుగా స్పందించింది. అమెరికా నుంచి తమ దేశానికి వచ్చే బొగ్గు, ద్రవరూప సహజ వాయువులపై 15 శాతం సుంకం విధిస్తున్నట్టు తాజాగా ప్రకటించింది. అంతే కాకుండా,అమెరికా టెక్ దిగ్గజం గూగుల్ పైనా చైనా విచారణకు ఆదేశించింది.
దీనిపై చైనా ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పందించింది. టారిఫ్ లు పెంచుతూ అమెరికా తీసుకుంటున్న ఏక పక్ష నిర్ణయాలు వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ నియమావళిని ఉల్లంఘించడమేనని పేర్కొంది.
ఇలాంటి నిర్ణయాలు అమెరికా సమస్యలను పరిష్కరించలేవని... ఇటువంటి వైఖరి చైనా–అమెరికా మధ్య సాధారణ ఆర్థిక, వాణిజ్య సహకారాన్ని బలహీనపరుస్తుందని వివరించింది.

## వాగులో ఇసుక తీయద్దని రైతులు కాళీ టాక్టర్లను అడ్డుకున్నారు



ముస్తాబాద్ ఫిబ్రవరి 04 (తెలంగాణ పత్రిక) :ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామంలో మానేరు వాగు నుండి అధికారులు మండల ప్రజల అవసరాల కోసం ఇసుక అనుమతులు ఇచ్చినప్పటికీ కొండాపూర్ వాగు పరివాహ ప్రాంత ప్రాంతం నుండి ఇసుక అనుమతులు లేవని ఆ ప్రాంత రైతులు కాళీ ఇసుక ట్రాక్టర్లను వాగులోకి దిగకుండా రైతులు అడ్డుకున్నారు వెంటనే తాసిల్దార్ కు సమాచారం అందించక సంఘటన స్థలానికి ఆర్ ఐ రఘు విచ్చేసి ప్రభుత్వం అధికారికంగా ఇసుక రిచ్ అనుమతులు వచ్చాయా రైతులకు తెలపగా గత కొన్ని ఏండ్లు గా కొండాపూర్ నుండి ఇసుక రిచ్ లేకున్నప్పటికీ అధికారులు ఇలా ఇసుక పరిమిషన్ ఇస్తారని ఆ ప్రాంత రైతులు అధికారుల పై ప్రశ్నించారు . కొండాపూర్ వాగు పరివాహ ప్రాంతంలో ఇసుక తీయడం వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయి వందల ఎకరాల పంట పొలాలు ఎండుతాయని రెవెన్యూ అధికారులకు రైతులు విన్నవించుకున్నారు. కొండాపూర్ ప్రాంతం నుండి ఇసుక రిచ్ ఇవ్వద్దని వేడుకున్నారు. ఇసుక తీయడం వల్ల చేతి పంపు బోర్లు భూగర్భ జలాలుఅడుగంటి పోతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ఐ రఘు. ప్రాంత రైతులకు సర్ది చెప్పి ఇసుకకు వచ్చిన కాళీ టాక్టర్లను వెనుకకు మళ్ళించారు. ఇట్టి విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని రెవెన్యూ అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రాంత రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రథసప్తమి సందర్భంగా ఆంజనేయ స్వామికి పాలాభిషేకం చేసిన బోడేపూడి రాజా





(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఫిబ్రవరి 4):-ఖమ్మం జిల్లా ఖమ్మం నగరం గాంధీ చౌక్ లో కొలువై ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి రథసప్తమి సందర్భంగా పాలాభిషేకం నిర్వహించి గజ మాలను సమర్పించిన బోడేపూడి రాజా ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న భక్తులకు మరియు శ్రేయోభిలాషులకు మరియు తన మిత్ర బృందం అందరికీ పాల్గొన్న ప్రతి ఒక్కరికి పులిహోర మరియు పానకం స్వామివారి తీర్థప్రసాదాలు పంచి పెట్టడం జరిగింది అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి స్వామివారి ఆశీస్సులు స్వామివారి దీవెనలు స్వామి కటాక్షం మెండుగా ఉండాలని అందరూ కూడా ఆయురారోగ్యాలతో సుఖ తో సంతోషాలతో క్షేమంగా ఉండాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో తనతోపాటు పాల్గొన్న మరొక అతిథి 36 వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు మరి కొంతమంది మిత్రబృందం పాల్గొనడం జరిగింది.వారు చింతమల్ల గురుమూర్తి, వేములపల్లి నగేష్, దేవత అనిల్, జలకంటి సురేష్ కుమార్, వేములపల్లి వెంకన్న, కరాటే వేణు, మెల్లమీ దినేష్ నాయుడు, కాటబత్తిని రామకృష్ణ, బత్తుల వీర, బానోత్ సాయికుమార్, నీలం అనంత్ కుమార్, పాల్గొనడం జరిగింది.

## సామాజిక న్యాయానికి ప్రతీక ప్రజాపాలన : తోట దేవి ప్రసన్న

కొత్తగూడెం ఆర్ సీ ఫిబ్రవరి 4 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల పొంగులేటి క్యాంప్ ఆఫీస్ నందు. పరిధిలోని తోట దేవి ప్రసన్న ఆధ్వర్యంలో. సమాజంలో మేము కుల జన గణన వల్లనే సాధ్యం. కాంగ్రెస్ పార్టీ లక్ష్యం, రాహుల్ గాంధీ గారి ఆలోచనకు పదును పెట్టి దేశంలోనే ప్రాధాన్యతను సంతరించుకున్న తెలంగాణ రాష్ట్రం కుల జనగణ. తెలంగాణ రాష్ట్రంలో కులజనగణకు కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి క్యాబినెట్ మంత్రుత్వనికి ప్రత్యేక ధన్యవాదాలు. బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా కుల జనగనన చేపట్టాలని కోరుతున్నము, 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నటువంటి టిఆర్ఎస్ బీసీలను పట్టించుకోలేదు కానీ ఇప్పుడు సవితి తల్లి ప్రేమను వలకబోస్తుంది, రిజర్వేషన్ను 33 % ఉంటే దానిని 18% తగ్గించి కెసిఆర్ బీసీలపై వివక్ష చూపించి ఇప్పుడు కవితమ్మ ఏమో బీసీల కోసం ఒక దంపుడు ఉపన్యాసం ఇస్తా ఉన్నది, కానీ కుల జనగణ సర్వే చేయించి బీసీలకు 42% శాతానికి తగ్గొద్దు అని చెప్పినటువంటి ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ది మంత్రి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన మహిళా కాంగ్రెస్ సమావేశంలో పాల్గొన్న మహిళా కాంగ్రెస్ నాయకురాలు రాజేశ్వరి, రాణి,జ్యోతి, పద్మ, సౌజన్య కృష్ణవేణి, శ్రీ లక్ష్మి, సుశీల,, స్వరూప, రూప, పార్వతి, శాంత కుమారి, జయసుధ, తదితరులు పాల్గొన్నారు



## అభాగ్యులు, నిస్సహాయ స్థితిలో ఉన్న వృద్ధులకు తన వంతు సహాయ సహకారాలు, సేవలు అందిస్తున్న జర్నలిస్ట్ కిరణ్ కుమార్.

కొత్తగూడెం ఆర్సి జనవరి 4 ( తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం.. జిల్లా కేంద్రం కొత్తగూడెంలో గత కొన్ని నెలలుగా కాళ్లకు ఇన్ఫెక్షన్ అయి, ఎన్నో ఇబ్బందులు పడుతూ ఫుట్ పాత్ మీద జీవనం సాగిస్తున్న వృద్ధుడు బాబూరావు. అతని దుర్భర జీవితాన్ని, కాళ్లకు ఇన్ఫెక్షన్ అయి అతను పడుతున్న బాధను గమనించిన జర్నలిస్ట్ కిరణ్ కుమార్ గత నెలలో ఉచిత వైద్య సేవలు అందేలా సహకరించి,తన స్వంత డబ్బుతో రెండు నెలలకు సరిపడా ఖరీదైన మందులు ఇప్పించాడు . అయిన వాళ్లే పట్టించుకోని పరిస్థితుల్లో, ఇబ్బందుల్లో ఉన్న వారిని చూసి పలకరిస్తే ఎక్కడ సహాయం అడుగుతారేమోనని పరిచయం ఉన్న వాళ్ళు పక్కకి తప్పుకొని వెళ్తున్న నేటి రోజుల్లో, తనకేమీ కానటువంటి ,తనకు సంబంధం లేని నిర్భాగ్యుల పట్ల కిరణ్ కుమార్ ఔదార్యాన్ని చూపిస్తున్నాడు. చలికి వణుకుతూ ఫుట్పాత్ మీద ఉన్నటువంటి అనాథలకు దుప్పట్లను స్వెటర్లను పంపిణీ చేసి నిర్భాగ్యుల పట్ల తన మానవత్వాన్ని చాటుకున్నాడు. కాళ్లకు ఇన్ఫెక్షన్ అయిన బాబూరావును కిరణ్ స్వయంగా ఆటోలో ప్రభుత్వ ఆసు పత్రికి తీసుకువెళ్లి దగ్గరుండి తాను కూడా ఫస్ట్ ఎయిడ్ చేయడంలో సహాయ పడ్డారు.



మానవసేవే మాధవసేవ అని పెద్దలు చెప్పిన మంచి మాటే స్ఫూర్తిగా కిరణ్ కుమార్ సేవలు నిలుస్తాయి. వయస్సులో చిన్న వాడే అయినా కిరణ్ ఆలోచనలు, పనులు గొప్పవి అనడంలో అతిశయోక్తి లేదు. ప్రభుత్వం ఇలాంటి వారిని ఆదుకోవాలని కిరణ్ కోరుతున్నారు. కిరణ్ కుమార్ సేవలను పలువురు అభినందిస్తున్నారు.

### కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కి మద్దతుగా

# నరేంద్ర మోడీ కి పాలాభిషేకం



నేరేడుచర్ల ( సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రికా ప్రతినిధి:- ఫిబ్రవరి 4 భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకురాలు చల్లా శ్రీలతరెడ్డి మరియు టౌన్ అధ్యక్షులు కొనతం నాగిరెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025 -26 బడ్జెట్ లోని కేటాయింపులను కొనియాడుతూ, నరేంద్ర మోడీ కి పాలాభిషేకం చేయడం జరిగింది. రాష్ట్ర నాయకురాలు చల్లా శ్రీలత రెడ్డి మాట్లాడుతూ 2014లో పన్ను రాయితీ పరిమితి 2,00,000/-వరకే ఉండేదని, మధ్యతరగతి మరియు ఉద్యోగస్తుల జీవితాలను మెరుగుపరిచే విధంగా 12,00,000/- వరకు పన్ను రాయితీని ప్రకటించడం నరేంద్ర మోడీ దేశ ప్రజలకు ఇచ్చిన గొప్ప బహుమతి అని , రైతుల కోసం కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా పరిమితి 3,00,000/ -నుండి 5,00,000/- వరకుపెంచి 3%వడ్డీతో ఇవ్వడం జరుగుతుందని, ప్రధానమంత్రి ధన్ ధాన్య యోజన ద్వారా 1.7 కోట్లకు పైగా రైతులకు ప్రయోజనం చేకూరుతుందని , తెలంగాణ రైతుల రసాయన ఎరువుల కోసం 33 వేల కోట్ల సబ్సిడీని ప్రకటించడం జరిగిందని, 36 రకాల ప్రాణాంతక వ్యాధులకు వాడే ఔషధాలకు పన్ను రాయితీని కల్పించడం దేశ పురోగతి కి తోడ్పడుతుందని , గ్రామీణ మహిళ వ్యవసాయదారులకు 10 వేల కోట్ల విలువైన పథకం ద్వారా ,5లక్షలమంది మహిళ వ్యవసాయదారులకు 2 కోట్ల వరకు రుణ సదుపాయం ద్వారా మహిళా సాధి కారత చేకూరనుందని మాట్లాడడం జరిగింది. టౌన్ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి మాట్లాడుతూ వచ్చే ఐదేళ్లలో 75 వేల మెడికల్ సీట్లను పెంచుతూ మరియు గ్రామీణ ప్రాంతాల ప్రభుత్వ పాఠశాలలకు బ్రాడ్ బ్యాండ్ సేవలు కల్పిస్తూ బడ్జెట్లో కేటాయించడం హర్షనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో జిల్లా కౌన్సిల్ మెంబర్ సంకలమద్ది సత్యనారాయణరెడ్డి ,టౌన్ ఉపాధ్యక్షులు ఉరిమల్ల రామ్మూర్తి, కిసాన్ మోర్చా అధ్యక్షులు తాళ్ల నరేందర్ రెడ్డి, యువ మోర్చా అధ్యక్షులు కాల్వ సైదులు, సీనియర్ నాయకులు మెట్టు శ్రీనివాసరెడ్డి, మెట్టు మధు,తాళ్లూరి రమేష్ నాయుడు , నంద్యాల వెంకటరెడ్డి, బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్చార్జులు పుల్లెంల సైదులు, సంకలమద్ది మధు ,బూత్ అధ్యక్షులు కాంపెల్లి నారాయణరెడ్డి , పూర్ణచందర్రావు, పరమేశ్వర్ రెడ్డి, కాలం నాగయ్య, వెన్నం సురేష్,, కొణతం కిరణ్, . సైదులు ,కాపర్తి కిరణ్, దేవిరెడ్డి నాగిరెడ్డి మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

### ఆడపిల్లల్ని మగ పిల్లలతో సమానంగా చూడాలి చదివించాలి

## ధర్మసాగర్ పి హెచ్ సి ఆరోగ్య అధికారి డాక్టర్ గోపీనాథ్

ధర్మసాగర్ ఫిబ్రవరి 4 (తెలంగాణ పత్రిక): మంగళవారం ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల పిలుపు మేరకు భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ గోపీనాథ్ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి మెయిన్ రోడ్ చౌరస్తా వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ని ఉద్దేశించి డాక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ ఆడపిల్లలకు 18 సంవత్సరములు నిండిన వారికే వివాహాలు చేయాలనీ భ్రూణ హత్యలు చేయవద్దని ఆడపిల్లలయిన మగ పిల్లలయిన సమానముగా చూడాలని ఆడపిల్లల్ని మగ పిల్లలతో సమానముగా చదివించాలని లింగ నిర్ధారణ పరీక్షలు చేయరాదని అలా చేసినట్లు తెలిస్తే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని లేక 1098 కు సమాచారం అందించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బానోత్ నెహ్రూ





చంద్ నాయక్ కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ రాంమోహన్ సులోచన ప్రసన్న కూమారి సూపర్ వైజర్స్ నరేష్ కృష్ణమూర్తి సత్య ప్రకాష్ విద్యపతి వైద్య సిబ్బంది ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

### కబడ్డీ పోటీలో గెలుపొందిన

# విజేతలకు బహుమతులు అందజేత



నార్సింగి ఫిబ్రవరి 04 తెలంగాణ పత్రిక : మెదక్ జిల్లా నార్సింగి మండలం లోని పెద్ద తాండా లో సేవాలాల్ జగదాంబ 14వ వార్షికోత్సవం సందర్భంగా పెద్ద తాండా యువకులు నరేష్, మహేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు రెండో రోజు అయిన మంగళవారం తో ముగిశాయి. ఆటల పోటీలకు ముందు దేవాలయం లో పూజారులు, తాండా వాసులు కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తాజా మాజీ జెడ్పీటీసీ కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైలారాం బాబు సేవా లాల్ దేవాలయంలో జరిగిన పూజా కార్యక్రమాలలో పాల్గొని దీవెనలు పొందారు. కబడ్డీ పోటీలలో జిల్లా వ్యాప్తంగా నుంచి పాల్గొన్న 30 జట్లలో లలో ఫైనల్ చేరుకున్న పెద్ద తాండా, కొడపాక జట్ల క్రీడాకారుల ను పరిచయం చేసుకొని టాస్ వేసి మ్యాచ్ ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువకులు చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించాలని అన్నారు. దేశ భవిష్యత్తు యువకుల పైనే ఆధారపడి ఉందని, యువకుల తోనే దేశ అభివృద్ధి సాధ్యమని అన్నారు. యువత చదువు ఆటలతో పాటు గ్రామ అభివృద్ధిపై కూడా దృష్టి పెట్టాలని అన్నారు. జిల్లా స్థాయి నుంచి కబడ్డీ పోటీలలో పాల్గొన్న 30 జట్లలో ఫైనల్ కు చేరుకున్న ఇరు జట్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఆటలను క్రీడా స్ఫూర్తితో ఆడాలని, నైపుణ్యం, ప్రతిభ ను చాటి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో కూడా రాణించాలని క్రీడాకారులకు ఉత్సాహ పరిచారు. అనంతరం ఫైనల్ పోటీలో విజేతలుగా నిలిచిన పెద్ద తాండా జట్టు కు నగదు బహుమతి, కప్పు ను, ద్వితీయ స్థానంలో నిలిచిన కొడపాక జట్టు కు కూడా బహుమతి, నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ క్షత్రియ, పెద్ద తాండా అధ్యక్షుడు భాష నాయక్, నితిన్, అశోక్, నరేష్, చందర్ మహారాజ్, మంగ్య మహారాజ్, తాండా నాయక్ సోమ్లా, జగన్, పీఈటి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాజకీయ పార్టీలతో ఓటర్ల జాబితా సమావేశం : ఎంపీడీవో ఆనంద్

నార్సింగి ఫిబ్రవరి 04 తెలంగాణ పత్రిక : మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం లో రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అన్ని రాజకీయ పార్టీలతో గ్రామపంచాయతీ ఓటర్ల జాబితా సమావేశం నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో ఆనంద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 1 నుండి డిసెంబర్ 31 వరకు కొత్తగా చేర్చినటు వంటి ఓటర్ల జాబితాను పరిగణనలోకి తీసుకొని గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నూతనంగా ఓటు పొందిన వారితో పాటుగా మండల వ్యాప్తంగా పురుషుల ఓట్లు 6467 ఉండగా మహిళలు 7037 ఉన్నారని, మొత్తం మీద 13504 ఓటర్లు ఉన్నారని, వీరు స్థానిక ఎన్నికలలో వారి ఓటు హక్కును వినియోగించు కొవాలని కోరారు. ప్రభుత్వ ఎన్నికల నోటిఫికేషన్ అనంతరం జరిగే ఎన్నికలలో ఎన్నికలు సజావుగా జరపడానికి అన్ని పార్టీల నాయకులు తమ సహాయ సహకారాలు అందజేయాలని నాయకులతో ఎంపిడిఓ ఆనంద్ విజ్ఞప్తి చేశారు. ఈ





కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు, తాజా మాజీ జెడ్పీటీసీ కృష్ణా రెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు అంచనూరి రాజేష్, జహీర్, బీజేపీ మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి, కుమ్మరి నర్సింహులు,అధికారులు పాల్గొన్నారు.

## 2025-26 ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ పై మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఫిబ్రవరి 4) ఖమ్మం : కేంద్ర ప్రభుత్వం 2025-26వ సంవత్సరానికి ప్రవేశపెట్టిన వార్షిక కేంద్ర బడ్జెట్ సందర్భంగా ముస్తాప నగర్ ఏపీజే అబ్దుల్ కలాం గుర్రాల సెంటర్ వద్ద బీజేపీ 1 టౌన్ అధ్యక్షులు గడీల నరేష్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బీజేపీ నాయకులు శీలం పాపారావు పాల్గొని దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి మాట్లాడారు . భారతీయుల ఆకాంక్షలను నెరవేర్చే విధంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలనలో సామాన్యులకు , వ్యవసాయదారులకు , ఉద్యోగస్తులకు అందుబాటులో ఉండే విధంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కేంద్ర బడ్జెట్ ను అందుబాటులోకి తీసుకురావడం శుభసూచకం అన్నారు . అలాగే ప్రతిపక్షాలు సైతం అభినందించే విధంగా ఉండటం గమనహర్దం హర్షనియం అన్నారు . ఈ కార్యక్రమంలో నాయకులు మంద సరస్వతి , బోయినపల్లి శేఖర్ , వీరవల్లి రాజేష్ గుప్తా , బచ్చు సతీష్ , చింతమల్ల వీరస్వామి , బండ్ల రేగన్ , కందుల శ్రీకృష్ణ , మట్ట దుర్గాప్రసాద్ రెడ్డి , ప్రతాప్ , రుద్ర ప్రదీప్ , టౌన్ నాయకులు దీకొండ శ్యామ్ , పాలపు రాము , వెగ్గలం జగదీశ్ , ఊరుకొండ ఖాదర్ , రుద్ర ప్రతాప్ , గోలి ఫణి కుమారి , మన్యం నాగమణి , పసుమర్తి సతీష్ , పొట్టి మూర్తి జనార్ధన్ , బాలి బిందు , మనోజ్ , దార్ల శంకర్ , శ్రీకాంత్ తదితరులు పాల్గొనడం జరిగింది .

## పాల్వంచ పట్టణ మైనార్టీ అధ్యక్షరాలుగా షేక్ ఫర్జానా తస్లీమా.ఎన్నిక.



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 4 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తెలంగాణ ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య ఆదేశాల మేరకు షేక్ ఫర్జానా గారికి కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహిముద్ ఖాన్. ఆధ్వర్యంలో పాల్వంచ పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకురాలు గత ఎన్నో ఏళ్లుగా పార్టీలో క్రియాశీలకంగా పనిచేసిన నాపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా. నియామక పత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా షేక్ ఫర్జానా తస్లీమ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యత ఇచ్చినందుకు నమ్మకాన్ని వమ్ము కానివ్వకుండా బాధ్యతగా నిర్వర్తిస్తానని మైనార్టీల అభ్యున్నతికి పాటుపడతానని తెలియజేస్తూ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, నా నియామకానికి సహాయ సహకారాలు అందించిన కొత్తగూడెం నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు షేక్ గౌసుద్దీన్ కి, పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు కి, పట్టణ మైనార్టీ కార్యదర్శి ఖాజా కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మరి అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులకు మండల, పట్టణ నాయకులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులు జముల రాజశేఖర్ , షేక్ కరీం ఖాదిరి, జావిద్, అఫ్జల్, మహిళ నాయకులు ఆస్మా, హసీనా, మున్ని, జమీల, మాలం, రేష్మ, షబానా, సైనజ్, రేష్మ, జానీ, తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్న : వనమా





కొత్తగూడెం ఆర్ సి జనవరి 4 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ఈరోజు తెల్లవారు జాము నుంచి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను పోలీసు వారు అరెస్టులు చేసినారని తెలిసింది,

బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను అరెస్టులు చేసి భయభ్రాంతులకు గురిచేసినంత మాత్రాన ఏమి సాధించగల రని, ప్రజాస్వామ్యంలో ఈ అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తు న్నానని, అరెస్టులు చేసినంత మాత్రాన కరుడుగట్టిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు చెదిరిపోరని, మా పోరాటం ప్రజలపక్షనే ఉంటుంది. ఆయన అభిప్రాయపడ్డారు.

## ఫార్మ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

యాచారం ఫిబ్రవరి 04 (తెలంగాణ పత్రిక):-యాచారం మండలంలోని ఫార్మ గ్రామాల రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పంతం మధు యాదవ్ అన్నారు.

మంగళవారం యాచారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఫార్మ రైతులకు రోజుకో మాట చెప్పుకుంటూ కాలం గడపడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఫ్లాట్స్,యువతకు ఉద్యోగావకాశాలు,ఇతర హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. లేని పక్షంలో రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పడం ఖాయం అని అన్నారు.

# సంపాదకీయం

## ఆర్థిక వృద్ధికి మార్గం ఏది?

ప్రభుత్వం తరపున వకాల్తా పుచ్చుకుని మాట్లాడేవారంతా–అటు కన్సల్టెన్సీ సంస్థల మొదలు ఇటు ఆర్థిక వ్యవహారాల మీద రాసే పత్రికల వరకూ–అందరూ ఇప్పుడు ఒకటే పాట అందుకున్నారు. దిగజారిపోతున్న భారతదేశ ఆర్థిక వృద్ధి రేటు మళ్ళీ పుంజుకోవాలంటే దేశీయంగా వినిమయాన్ని పెంచే దిశగా చర్యలు తీసుకోవాలంటూ వారంతా ఘోషిస్తున్నారు. ఈ బృందంతో తాజాగా ఇప్పుడు రిజర్వు బ్యాంకు కూడా గొంతు కలిపింది. పారిశ్రామికవేత్తల 'వేటాడే జంతు ప్రవృత్తి'ని మళ్ళీ ప్రేరేపించాలంటే తక్షణమే దేశీయ వినిమయాన్ని పెంచాల్సిందేనంటూ తాజా బులెటిన్‌లో ఆర్‌బిఐ పేర్కొంది. వాళ్ళందరూ చెప్తున్నట్టు 2024–25లో మన దేశ ఆర్థిక వృద్ధిరేటు ముందు అనుకున్న 7 శాతం బదులు 0.5 శాతం తగ్గి 6.5 శాతంగా ఉండబోతోందన్నదే వాస్తవమైతే ఇంత ఆందోళన పడిపోవడం దేనికి? 6.5 శాతం వృద్ధి రేటు గనుక ఉండేట్టయితే అదేమీ అంత దిగజారిపోవడం కాదు. అర్జెంటుగా 'వేటాడే జంతు ప్రవృత్తి'ని ప్రేరేపించాల్సిన అగత్యమూ లేదు. ఐనా వాళ్ళంతా ఇంత ఆందోళన పడుతున్నారంటే వాళ్ళు చెప్తున్న జిడిపి లెక్కలన్నీ తప్పుల తడకలన్నమాట. అతి అంచనాలు వేసి మనకు చూపిస్తూ వచ్చారన్నమాట. ఇక ఆర్‌బిఐ మాట్లాడుతున్న 'దేశీయ వినియోగం' అనేది శ్రామిక ప్రజల వినియోగం కాదు. కేవలం పట్టణ మధ్య తరగతి వినియోగం మాత్రమే. ఒకవేళ శ్రామికవర్గ పేదల వినియోగాన్ని పెంచాలని అనుకుంటే అందరికీ వేతనాల స్థాయిని పెంచితే సరిపోతుంది. చట్ట ప్రకారం చెల్లించవలసిన కనీస వేతనాన్ని పెంచుతూ ప్రభుత్వం నిర్ణయిస్తే చాలు. కాని ఎల్ అండ్ టి చైర్మన్ వారానికి 90 గంటలు పని ఉండేలా పెంచాలని డిమాండ్ చేశాడు. తక్కిన ఏ పరిశ్రమాధిపతీ అతనితో విభేదించలేదు. అతను కోరినదే గనుక అమలైతే అప్పుడు మన ఫ్యాక్టరీలన్నీ జర్మన్ నాజీ నిర్బంధ శిబిరాలుగా మారుతాయి. వాటిలోకి వెళ్ళినవాళ్ళు మళ్ళీ తిరిగి రావడం అంటే శవాలుగానే! ఇళ్ళల్లో భార్యల కళ్ళల్లోకి చూసుకుంటూ కాలాన్ని వృధా చేసేకన్నా ఆ సమయాన్ని డ్యూటీలో వెచ్చించడం మంచిదని ఆ ఎల్ అండ్ టి చైర్మన్ వ్యాఖ్యానించాడు! జర్మనీ లోని ఆశ్విజ్ కాన్సెంట్రేషన్ క్యాంప్ దగ్గర "పని చేయడం ద్వారానే స్వేచ్ఛ పొందుతారు" అన్న బోర్డు ఉండేది. ఇతగాడు చెప్పినది చూస్తే ఆ బోర్డు గుర్తుకొస్తోంది. ఏదేమైనా, యజమానులు పని గంటలు పెంచాలంటున్నారే తప్ప వినిమయ శక్తి పెంచుతాం అని, లేదా వేతనాలను పెంచుతాం అని చెప్పడం లేదు. మరి పట్టణ మధ్య తర గతి ప్రజల వినిమయ శక్తిని పెంచడానికి ఏం చేయాలని సూచిస్తున్నారు? ఆహార వస్తువుల ధరల పెరుగుదలను నియంత్రించాలని సూచిస్తున్నారు. అలా చేస్తే ఇతర వినిమయ వస్తువుల కొనుగోళ్ళు పెరుగుతాయని అంటున్నారు. ఆహార వస్తువుల ధరల నియంత్రణ చేయవలసిందే. కాని దానివలన పట్టణ మధ్య తరగతి ప్రజల వినియోగం కొత్తగా పెరిగిపోయేది ఎంత? వారి ఆదాయాల్లో ఇప్పుడు ఆహార వస్తువుల కొనుగోలు కోసం ఎంత శాతం ఖర్చు చేస్తున్నారు? శ్రామిక వర్గం అయితే తమ ఆదాయంలో అత్యధిక శాతం ఆహార వస్తువుల కొనుగోలుకే వెచ్చిస్తున్నారు. వాటి ధరలు పెరిగితే వాటి వినియోగం పడిపోతుంది. బడా పరిశ్రమలు ఉత్పత్తి చేసే సరుకుల ప్రధాన వినియోగదారులు పట్టణ మధ్యతరగతి ప్రజలు. ఆహార వస్తువుల ధరలను నియంత్రించినంత మాత్రాన ఆ సరుకుల డిమాండ్ పెరిగేది పెద్దగా ఏమీ ఉండదు. వాణిజ్యాన్ని పూర్తిగా సరళతరం చేశాక నయా ఉదారవాద వ్యవస్థలో ఆర్థికవృద్ధి వేగం పుంజుకోవాలంటే ఎగుమతులు పెరిగితేనే సాధ్యపడుతుంది. దేశీయంగా తాత్కాలికంగా రియల్ ఎస్టేట్ మార్కెట్ పుంజుకున్నప్పుడు అది కూడా వృద్ధికి తోడ్పడవచ్చు. కాని అది నిలకడగా ఉండేది కాదు. ఎగుమతుల మార్కెట్ విస్తరిస్తేనే వృద్ధి వేగం పెరుగుతంది. ఇంతవరకూ ప్రభుత్వం కూడా ఎగుమతులను పెంచడం ద్వారా వృద్ధి జరగాలనే చెప్తూ వస్తోం ది. మరి ఇప్పుడు ఉన్నట్టుండి ఆ విషయాన్ని వదలిపెట్టి దేశీయ డిమాండ్‌ను పెంచుకోవాలని ఎందుకంటున్నారు? నయా ఉదారవాద వ్యవస్థ పరిధి లోపల వాళ్ళు కోరుతున్నట్టు దేశీయ డిమాండ్‌ను పెంచుకోవడం సాధ్యపడేదేనా? రుణాలను మరింత ఎక్కువ మొత్తంలో అందించడమో, లేక రుణాల మంజూరును మరింత సరళతరం చేయడమో పరిష్కారం కాదు. దాని వలన పట్టణ మధ్య తరగతి కూడా తమ విని యోగాన్ని పెంచు కుంటారని భావించలేము. తాత్కాలికంగా అప్పులు తీసుకుని సరుకులు కొన్నా, ఆ అప్పుల వాయిదాలు కట్టడానికి ఆ వెంటనే ఎక్కువ మొత్తాన్ని ఆదాయం నుంచి కేటాయించాల్సి వస్తుంది. అప్పుడు మళ్ళీ డిమాండ్ పడిపోతుంది. అందుచేత పట్టణ మధ్య తరగతి మరింత ఎక్కువ అప్పు కావాలని కోరుకోరు. ఆహార వస్తువుల ధరలను తగ్గించినా అది కూడా తాత్కాలికంగా వినిమయాన్ని పెంచుతుందే తప్ప వినిమయం నిరంతరాయంగా పెరుగుతూ పోయే పరిస్థితి ఉత్పన్నం కాదు. వినిమయం పెరిగితే అప్పుడు ఆదాయాలు కూడా పెరుగుతాయి. అలా ఆదాయాలు పెరగడం మళ్ళీ వినిమయం పెరగడానికి దారితీస్తుంది. ఇలా వినిమయమూ, ఆదాయాలు ఒకదాని వెంట మరొకటి పెరుగుతూ పోతాయి కదా అని వాదించవచ్చు. కాని ఏ కారణంగానైనా ఒకానొక కాలంలో వినిమయం పడిపోతే అప్పుడు ఆదాయాలు పడిపోవడం కూడా మొదలౌతుంది. ఈ క్రమాన్ని కూడా ఎవరూ ఆపలేరు. అంటే వినిమయాన్ని పెంచడం ద్వారా సాధించే వృద్ధిని పడిపోకుండా నిలబెట్టాలంటే వెలుపలి నుండి ఒక దన్ను ఉండాలి. ప్రభుత్వ వ్యయాన్ని పెంచి తద్వారా వచ్చే అదనపు ధనాన్ని వినియోగదారులకు అందించగలిగితే అప్పుడు వినిమయం పడిపోకుండా నిలబెట్టడం సాధ్యపడుతుంది. ఇది జరగాలంటే ప్రభుత్వ వ్యయాన్ని ఒక్కసారిగా పెంచాల్సి వుంది. అవసరం అయితే నేరుగా వినియోగదారులకు నగదును కూడా బదిలీ చేయవచ్చు. కాని ప్రభుత్వం అదనపు వ్యయాన్ని చేయాలంటే అందుకోసం అప్పులు చేసైనా ఖర్చు చేయాలి (దాన్నే ద్రవ్య లోటు పెంచడం అని కూడా అంటారు). లేదా సంపన్నుల మీద అదనపు పన్నులు విధించి అలా సమకూరిన సొమ్మునైనా ఖర్చు చేయాలి. పేదవాళ్ళ మీద పన్నులు విధిస్తే ప్రయోజనం ఉండదు. పేదవారిమీద రూ.100 పన్ను అదనంగా విధిస్తే ఆ మేరకు వారి వినియోగం పడిపోతుంది. కాని నయా ఉదారవాద వ్యవస్థ ఇందుకు అంగీకరించదు. ఎఫ్ఆర్‌బిఎం చట్టం ప్రభుత్వ వ్యయం మీద ఒక పరిమితిని విధించింది. ఇక సంపన్నుల మీద అదనపు పన్నుల విధిస్తే వాళ్ళు తమ పెట్టుబడులను ఈ దేశాన్నుంచి ఇతర దేశాలకు తరలించుకుపోతారు. అప్పుడు వృద్ధి రేటు పెరగకపోగా పడిపోతుంది. దేశాన్ని విడిచిపెట్టి క్షణాల మీద బైటకు జారుకునే పెట్టుబడిలో ద్రవ్య పెట్టుబడి పారిశ్రామిక పెట్టుబడి కన్నా ముందే ఉంటుంది. దాని ఫలితంగా దేశ ఆర్థిక వ్యవస్థ మరీ చిక్కుల్లో పడుతుంది. వ్యవసాయదారుల ఆదాయాలను పెంచే దిశగా చర్యలు తీసుకుంటే అప్పుడు వారి వినిమయం పెరిగి ఆర్థిక వృద్ధి వేగం పెరుగుతుంది. కాని ఇది జరగాలంటే రైతు–అనుకూల విధానాలు అమలు చేసే ప్రభుత్వం ఉండాలి. కార్పొరేట్ ప్రయోజనాలను, అగ్రి–బిజినెస్‌ను ప్రోత్సహించే ప్రస్తుత ప్రభుత్వ విధానాలు రైతుల ఆదాయాలను పెంచడం లేదు సరికదా మరింత కుంగదీస్తున్నాయి. ప్రభుత్వం ఈ విధానాలను నయా ఉదారవాదం ఆదేశాల మేరకే చేస్తోంది. దీనిని బట్టి ఒక విషయం స్పష్టం ఔతోంది.

# సబ్ స్టేషన్‌లు గల గ్రామాలలో సోలార్ ప్లాంట్

### - రాజన్నపేట, కోరుట్ల పేట, నారాయణపూర్ లో ఏర్పాటుకు సన్నాహాలు - భూములు లీజుకు ఇచ్చే వారికి భారీగా నజరానా



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం ,తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 4 మండలాలలో పలుప్రభుత్వ కంపెనీ ద్వారా సోలార్ ప్లాంట్ లు ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని రాజన్నపేట, కోరుట్ల పేట, నారాయణపూర్, తిమ్మాపూర్, అక్కపల్లి, ఎల్లారెడ్డిపేట లో విద్యుత్ సబ్ స్టేషన్ లు ఉండగా వాటి పరిధిలో గల గ్రామంలో సోలార్ ప్లాంట్ లు ఏర్పాటు చేసేందుకు భూ సేకరణ చేస్తున్నామని స్త్రీ శక్తి ప్రవేట్ లిమిటెడ్, రాజన్న సిరిసిల్ల విమెన్ అగ్రిప్రెన్యూర్స్ ఫెడరేషన్ కంపెనీ తెలియజేసింది. సోలార్ ప్లాంటు ఏర్పాటు చేసేందుకు రైతులు ఎవరైనా ఒక ఎకరం భూమి ఇస్తే వారికి సంవత్సరానికి 30 వేల రూపాయలతో పాటు ఒకరికి అందులో ఉద్యోగం కల్పిస్తామని తెలిపారు. ఎకరం భూమికి ప్రతి సంవత్సరం 10% పెంచడం జరుగుతుందని భూమి లీజుకు ఇస్తే 25 సంవత్సరాల పాటు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. భూమి లీజుకు ఇచ్చిన రైతు కుటుంబంలో వారి చదువును బట్టి నెలకు 20 వేల నుండి 50 వేల వరకు జీతం గా వచ్చే ఉద్యోగాన్ని ఇస్తామని కాబట్టి భూమిని లీజుకు ఇవ్వడానికి రైతులు ముందుకు రావాలని తెలిపారు. ఒక్కో గ్రామంలో రెండు ఎకరాల నుండి 10 ఎకరాల వరకు అవసరం ఉంటుందని ప్రతి సంవత్సరం ఒక ఎకరానికి 30 వేల రూపాయల వరకు ఇవ్వడంతో పాటు ఒకరికి ఉద్యోగం ఇవ్వడం జరుగుతుందని సోలార్ ప్లాంట్ నిర్వాహకులు తెలిపారు. సోలార్ ప్లాంటును నిర్వహించేందుకు గ్రామానికి ఒక కోఆర్డినేటర్ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరైనా భూములు ఇచ్చే రైతులు ఉంటే ఈనెల ఆరవ తారీకు లోపు 9652971213 జిల్లా కోఆర్డినేటర్ మల్లేష్ ను సంప్రదించాలని సూచించారు,

### ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల పెండింగ్ జీతాలు ఇప్పించండి

# జీతాలు ఇవ్వకుంటే సమ్మె వెళతాం

### డి.ఎం.ఈ నాగేందర్ కుమార్ కు హైదరాబాద్ లో పెండింగ్ జీతాలపై పిర్యాదు-వారం రోజులలో పరిష్కరిస్తామని హామీ


చొప్పదండి, తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 04. కరీంనగర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి షానిటేషన్, పేసెంట్ కార్, సెక్యూరిటీ గార్డ్ కార్మికులకు గత నాలుగు నెలలుగా జీతాలు పెండింగ్ లో ఉన్నాయని వెంటనేజీతాలు ఇవ్వాలని, లేదంటే సమ్మెకు వెళతామని హైదరాబాద్ కార్యాలయం లో డి ఎం ఈ నాగేందర్ కుమార్ కు టియుసిసి జాతీయ కమిటీ సభ్యులతో కలిసి హాస్పిటల్ యూనియన్ గౌరవ అధ్యక్షులు బండారి శేఖర్ వినతి పత్రం అందజేశారు. అనంతరం బండారి శేఖర్ మాట్లాడుతూ వైద్య అధికారులు, కాంట్రక్టర్ నిరక్ష్యం వల్లనే కార్మికులకు సకాలంలో జీతాలు రావడం లేదనీ విమర్శించారు. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి 542 బెడ్లకు రావాల్సిన బిల్లు కేవలం 332 బెడ్లకు మాత్రమే బిల్లులు రావడం వల్ల కార్మికుల జీతాలు ఇవ్వలేకపోతున్నామని అధికారులు, కాంట్రాక్టర్ చెప్తున్నారు. కానీ గత 6 నెలలుగా సమస్యను పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యాహరిస్తున్నారని అన్నారు. సంక్రాంతి పండగకు కూడా కార్మికులు పస్తులు ఉన్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి కిరాయి, కిరాణ సామాను, స్కూల్ ఫీజులు కట్టలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కానీ అధికారులు మాత్రం పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. గత నెల రోజులగా ప్రభుత్వ వైద్యాధికారులతో, ఏజిల్ సంస్థ యజమాన్యంతో, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ గారితో పెండింగ్ జీతాల గురించి మాట్లాడితే కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్ 542 పడకల గదులకు బిల్లు రావాలి. కానీ 332 పడకలకు మాత్రమే బిల్లు వచ్చింది అని సూపరింటెండెంట్ గారు, ఏజిల్ సంస్థ యజమాన్యం చెబుతుంది. 542 పడకల గదులకు బిల్లు వస్తేనే జీతాలు చెల్లిస్తామని ఏజిల్ సంస్థ యాజమాన్యం చెప్తున్నారు. దీని విషయంలో



గత ఐదు నెలల క్రితం కార్మికులందరు పెద్ద ఎత్తున సమ్మె కూడా చేయడం జరిగింది. సమ్మె సందర్భంగా డీఎంఈ వాణి, కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ తో జరిగిన చర్చలలో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి 542 పడకలకు ఆర్థిక శాఖ నుంచి క్లియరెన్స్ వచ్చినట్లుగా చెప్పడం జరిగింది. కానీ ఇప్పటి వరకు ఆర్థిక శాఖ నుంచి ఎలాంటి క్లియరెన్స్ తీసుకోలేదు. అధికారుల నిర్లక్ష్యం వల్లనే కార్మికుల జీతాలు ప్రతిసారి పెండింగ్ లో ఉంటున్నాయి. ప్రభుత్వ వైద్య అధికారులు, కాంట్రాక్టు యాజమాన్యం కార్మికుల పట్ల నిర్లక్ష్యాన్ని వీడి 542 పడకలకు ఆర్థిక శాఖ నుంచి క్లియరెన్స్ తీసుకు రావాలని డిమాండ్ చేస్తున్నాము. కార్మికులకు ప్రతి నెల 5 తేదీ లోపు కార్మికులకు జీతాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని తెలిపారు. యూనియన్ అధ్యక్షులు పి. అరుణ్, నాయకులు ఎస్. రాజు. ఏ. నరేష్, ఆర్. మల్లయ్య పాల్గొన్నారు.

### సింగాపూర్ కిట్స్ లో క్యాంపస్ ప్లేస్మెంట్స్

## ఉద్యోగాలకు ఎంపికైన 116 మంది విద్యార్థులు



హుజురాబాద్ ఫిబ్రవరి 04 (తెలంగాణ పత్రిక):హుజురాబాద్ మండలం సింగాపురంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ చివరి సంవత్సరం (ఫైనల్ ఇయర్) చదువుతున్న వివిధ బ్రాంచ్ లకు చెందిన 116 మంది విద్యార్థులు ఇటీవల జరిగిన క్యాంపస్ ప్లేస్ మెంట్స్ కు ఎంపికయ్యారు. ప్రసిద్ధ డెల్ఫీ – టీవీఎస్ టెక్నాలజీస్ సంస్థ కళాశాలలో పరీక్షలు, ఇంటర్వ్యూలు నిర్వహించి 116 మంది విద్యార్థులకు ఉద్యోగాలకు ఎంపిక చేసుకుంది. క్యాంపస్ ప్లేసెమెంట్స్ లో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కిట్స్ సెక్రెటరీ, మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, డైరెక్టర్ డా. కందుకూరి శంకర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇంద్రనీల్ వొడితల, ప్రిన్సిపాల్ డా. కె ఈశ్వరయ్య, రిజిస్ట్రార్ డా. వి. రాజేశ్వర్ రావు, ట్రైనింగ్ అండ్ ప్లేసెమెంట్ అధికారిణి కె. విజయలక్ష్మి, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించారు. కిట్స్ ఇంజనీరింగ్ విద్యార్థులు 116 మందికి క్యాంపస్ ప్లేసెమెంట్స్ రావడంపట్ల కళాశాల ప్రిన్సిపాల్ డా. కందుకూరి శంకర్ హర్షం వ్యక్తం చేసారు. మంగళవారం అయన విలేకరులతో మాట్లాడుతూ.. విద్యార్థులు అకడమిక్ పరంగా మంచి మార్కులతో పాటు, బ్రాంచ్ కు సంబంధిచిన అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలని, ప్రస్తుతం మార్కెట్లో ఎక్కువగా నడుస్తున్న, పేరున్న అప్లికేషన్ లపై పట్టు, నైపుణ్యం కలిగి ఉండాలని సూచించారు. నైపుణ్యం కలిగిఉన్న అభ్యర్థులకు ఉద్యోగాలు ఇచ్చేందుకు పలు కంపెనీలు, సంస్థలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. విద్యార్థుల్లో నైపుణ్యం, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. విద్యార్థులు విలువైన సమయాన్ని వృధా చేయకుండా.. ఇటు అకాడమిక్స్ లో ఉన్న సబ్జెక్టులతో పాటు ఉద్యోగాలు పొందేందుకు కావాల్సిన నైపుణ్యం కూడా పెంచుకోవాలని కోరారు.

## అసెంబ్లీ ముట్టడికి బయలు దేరుతున్న జహీరాబాద్ మండల బిఆర్ఎస్ నాయకుల అరెస్ట్

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(ఫిబ్రవరి 4):తమ పదవి కాలంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగులో ఉన్న బిల్లులు చెల్లించాలని కోరుతూ రాష్ట్ర సర్పంచుల జెఏసి ఇచ్చిన పిలుపుమేరకు ఈ రోజు ఉదయం జహీరాబాద్ నుండి హైదరాబాద్ తరలి వెళ్తున్న జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ తాజా మాజీ సర్పంచులు చిన్న రెడ్డి (శేఖపూర్) విజయ్ ( రాయిపల్లి డి)లను పట్టణంలోని అతిథి హొటల్ వద్ద జహీరాబాద్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు తమ పదవి కాలం ముగిసి ఒక సంవత్సరం గడిచిపోయినా ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో ఈ రోజు రాష్ట్ర సర్పంచుల జెఏసి అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వడంతో జాహీరాబాద్ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు ఉదయమే హైదరాబాద్ కు తరలి వెళ్ళడానికి సిద్ధం కావడంతో పోలీసులుఅరెస్టు చేశారు. ఈ సందర్భంగా తట్టు నారాయణ మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు చెల్లించాలని న్యాయస్థానం ఆదేశించిన ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఉద్యమానికి సిద్ధమైనట్టు తెలిపారు ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పంచాయతీలో నిధులు అందుబాటులో లేకపోయినప్పటికీ సర్పంచులు అప్పు చేసి మరి అభివృద్ధి పనులు చేశారని ఆ బిల్లులు చెల్లించకపోవడం




విచారకరమని ఆవేద వ్యక్తం చేశారు బిల్లులను వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు గ్రామ ప్రథమ పౌరులుగా ఉండి ప్రజలకు సేవలందించిన మాజీ సర్పంచ్ లు తమ బిల్లుల కోసం అడిగే ప్రయత్నం చేస్తే పోలీసులు అరెస్టు చేయడం తగదని వారు ఖండించారు తదనంతరం పోలీసులు సొంత పూచీకత్తు పై విడుదల చేసారు

### నూతన కమిషనర్ ను కలిసిన మందమర్రి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు



మందమర్రి టౌన్ ఫిబ్రవరి 0 4 (తెలంగాణ పత్రిక) మందమర్రి పట్టణ మున్సిపాలిటీకి నూతన కమిషనర్ గా తుంగ పిండి రాజలింగు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా మున్సిపల్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్ లో మందమర్రి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శనిగారపు సాగర్ పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘన సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు మన మందమర్రి మున్సిపాలిటీ అభివృద్ధికి అన్ని వర్గాల నాయకులు, ప్రజలందరూ సహకరించాలని కోరారు ఈ యొక్క కార్యక్రమంలో సోమారపు సమ్మయ్యేలు, వద్లూరి సునీల్ కుమార్, జమీల్ రాజు మరియు తదితరులు పాల్గొనడం జరిగింది

### బిల్లులు ఇవ్వమని అడిగితే అరెస్టులు చేయడం సమంజసం కాదు - మాజీ సర్పంచులు



నార్సింగి ఫిబ్రవరి 04 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండలం లో పలు గ్రామాలకు మాజీ సర్పంచుల ను మంగళవారం రోజు ఉదయం చలో సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారుని సర్పంచులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి 14 నెలలు గడుస్తున్నా పెండింగ్ బిల్లులను చెల్లించడం లేదని వాపోయారు. గ్రామాల అభివృద్ధి కోసం అనేక అభివృద్ధి పనులు చేశామని,అభివృద్ధి పనులకు అప్పులు తెచ్చి మరీ పనులు పూర్తిచేశామని అన్నారు. చేసిన పనులకు బిల్లులు రాకపోవడం వల్ల తమ పై చాలా భారం పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.చేసిన పనులు బిల్లులకు ఇవ్వమని అడిగితే అరెస్టులు చేయడం సమంజసం కాదని, ప్రశ్నించే గొంతు కలను కాంగ్రెస్ ప్రభుత్వం అనిచివేస్తుందని మండి పడ్డారు.ఇకనైనా ప్రభుత్వం స్పందించి సర్పంచుల పెండింగ్ బిల్లులను విడుదల చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు.

### మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఓటరు లిస్ట్ పై సమావేశం



కొడిమ్యాల ఫిబ్రవరి 04.తెలంగాణ పత్రిక..కొడిమ్యాల మండల కేంద్రంలో స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తేదీ:04. 02.2025 మంగళవారం రోజున ఉదయం 11. 00 గంటలకు అన్ని రాజ కీయ పార్టీల మండల స్థాయి అధ్యక్షులు,ఉపాధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శులతో ఓటర్ లిస్టు ప్రచురణాలపైన మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఇ. స్వరూప అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేసి పలు సూచనలు చేయడం జరిగింది .ఇట్టి కార్యక్రమములో సూపరిండెంట్ కె సురేందర్ సీనియర్ సహాయకులు బింగి సురేష్ జూనియర్ సహాయకులు శివకృష్ణ, టైపిస్ట్ మధుసూదన్. వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిలువేరు నారాయణ గౌడ్. గడ్డం చంద్రమోహన్ రెడ్డి. బిజెపి జిల్లా నాయకులు రేకులపల్లి రవీందర్ రెడ్డి. మండల అధ్యక్షులు బండ నరసింహారెడ్డి. బి ఎస్ పి. నాయకులు పాల్గొన్నారు.

### ఎరువులు పురుగు మందుల డీలర్లకు దేశి కోర్స్ ప్రారంభోత్సవం

గరిడేపల్లి,ఫిబ్రవరి 04(తెలంగాణ పత్రిక):శ్రీ అరబిందో కృషి విజ్ఞాన కేంద్రం గడిపల్లి నందుసూర్యాపేట జిల్లా కు చెందిన డీలర్స్ కి దేశి కోర్సును ఆత్మ సూర్యాపేట,సమేతి మరియు మేనేజ్ హైదరాబాద్ వారి సహకారంతో మంగళవారం నాడు ప్రారంభించినట్లు కేవీకే ఇన్చార్జ్ సీనియర్ సైంటిస్ట్ హెడ్ డి.నరేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి జి.శ్రీధర్ రెడ్డి పాల్గొని కార్యక్రమంను ప్రారంభించి దేశి డీలర్స్ ఉద్దేశించి మాట్లాడారు ఈ దేశీ కోర్సు యొక్క ఉపయోగాలు గురించి తెలియజేస్తూ దీనివలన రైతుల సమస్యకు తగిన విధంగా సలహాలు సూచనలు ఇవ్వడమే కాకుండా, వ్యవసాయం దాని సంబంధిత రంగాల పై అవగాహన ఉంటుందని అన్నారు. సీనియర్ సైంటిస్ట్ హెడ్ డి.నరేష్ మాట్లాడుతూ నలభై ఎనిమిది వారాల పాటు నిర్వహించే దేశి కోర్స్ డీలర్స్ కి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ఈ సర్టిఫికెట్ పొందిన డీలర్స్ కి వ్యవసాయ అనుబంధ రంగాలలో ప్రావీణ్యం కల్పిస్తారని తెలిపారు.దేశీ ఫెసిలిటేటర్ పి.శంకర్ రావు రిటైర్డ్ పాల్గొని ఈ కోర్సు లో థియరీ తో పాటు,క్షేత్ర అనుభవాన్ని కూడా కలుగ జేస్తూ శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులతో శిక్షణ ఇస్తూ అవగాహనా కలిపిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కె.వి.కె శాస్త్రవేత్తలు కె.వి.కె నందు జరిగే వివిధ అంశాలపై వివరించడం జరిగింది ఈ కార్యక్రమములో మండల వ్యవసాయధికారి ప్రీతంకుమార్ శాస్త్రవేత్తలు సిహెచ్ నరేష్,ఏ.కిరణ్,డి నరేష్,డి.ఆదర్శ్,టి.మాధురీ మరియు దేశి డీలర్స్ 40 మంది పాల్గొన్నారు.



# మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్ట్



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04మాజీ సర్పంచ్‌ల అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో మంగళవారం పోలీసులు వారిని ముందస్తు అరెస్ట్ చేశారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలన్న డిమాండ్‌తో బోధన్, సాలూర మండలాల మాజీ సర్పంచ్‌లు అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా వారిని అదుపులోకి తీసుకున్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కోరుట్ల తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 4.కోరుట్ల పట్టణంలో ప్రభుత్వ హైస్కూల్లో 2001b 2002 వ సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు ఒకే చోట ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పూర్వ విద్యార్థులు ఒకే చోట చాలా సంవత్సరాల తర్వాత కలువడంతో ఎంతో ఆనందంగా ఉ ందని తరగతి గదిలో చేసిన చిలిపి చేష్టలను గుర్తు చేసుకుంట సంతోషంగా గడపడం జరిగింది. అని పూర్వ విద్యార్థులు అన్నారు. ఇట్టి కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జర్నలిస్టు వన తడుపుల నాగరాజు మరియు అతని స్నేహితులు కొండగంటి ప్రభు , అఖిల్ , తిరుపతి , హరి ప్రసాద్ , సదుల ప్రసాద్ , రమేష్ నాయక్ , మోహన్ , నాగభూషణం , రమేష్ , గోపి , భీమ్ రావు ,మానస ,చంద్రకళ , భాగ్య , జ్యోతి , తదితరులు పాల్గొన్నారు

# నూతన ఎంపీడీవోని కలిసిన సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్



పినపాక నియోజకవర్గ ప్రతినిధి,, జనవరి 04,,తెలంగాణ పత్రిక పినపాక నూతన ఎంపీడీవో సునీల్ కుమార్ ని పినపాక సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ సభ్యులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిట్టా వెంకటేశ్వర్లు మొక్కను అందజేశారు. నూతన ఎంపీడీవో సునీల్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు. ఎవరికి ఎటువంటి సమస్య వచ్చిన తనను సంప్రదించాలన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు కొంపెల్లి సంతోష్ కుమార్, ఉపాధ్యక్షులు యాకన్నా, ప్రధాన కార్యదర్శి గుడికందుల రాజశేఖర్, ట్రెజరర్ గుమాస్ వెంకటేశ్వర్లు, సభ్యులు కొంపల్లి నాగేష్, దొడ్డ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 7న తుది ఓటర్ జాబితాను ప్రచురిస్తాం - జిల్లా అదరపు కలెక్టర్ అబ్దుల్ హమీద్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 04 (తెలంగాణ పత్రిక): ఈనెల 7న జిల్లాలోని గ్రామపంచాయతీలో జాబితాను ప్రచురిస్తామని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రిపరేషన్ కు సంబంధించి మంగళవారం కలెక్టరేట్లో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవితో కలిసి రాజకీయం పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా 28 సెప్టెంబర్ 2024 నాడు రాష్ట్ర ఎన్నికల సంఘం రాష్ట్రవ్యాప్తంగా వార్డు వైస్ ఓటర్ జాబితాను విడుదల చేయడం జరిగిందని అన్నారు. ఆ సమయంలో కొన్ని కారణాల వలన రాష్ట్ర వ్యాప్తంగా 64 గ్రామపంచాయతీ ఓటరు జాబితాను ప్రచురణ చేయలేదని అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ఎన్నికల సంఘం

# లక్ష డప్పులు.. వేల గొంతులు పోస్టర్ ఆవిష్కరణ

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 4 దండేపల్లి దండేపెల్లి: ఎమ్మార్పీఎస్ నేతల ఆధ్వర్యంలో లక్ష డప్పులు, వేల గొంతులు భగంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళీ కృష్ణ మరియు మండల సంఘము ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఎస్సీ వర్గీకరణ సాధనకై ఎమ్మార్పీఎస్ దళపతి మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న హైదరాబాద్లో జరిగే మాదిగ భారీ సాంస్కృతిక ప్రదర్శనలో మాదిగ, కులస్తులు పెద్దఎత్తున పాల్గొనాలని అధ్యక్షులు మంతెన నవీన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆవుల శ్రీను, జిల్లపెల్లి వినయ్ రాజ్, ముల్కల్ల నరేష్, శాతరాజి రజినీ, లింగంపెల్లి మహేశ్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు లింగంపెల్లి బాపన్న, బచ్చాల అంజన్న, బచ్చాల సుభాష్, కొంగల నవీన్, ఆరెపెల్లి రమేష్, తాగరపు సత్యం, అవునూరి సత్తయ్య, కొంగల సుధాకర్ శనిగరపు శంకరయ్య, ఉదయ్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి ఇతర మత్తు

# పదార్థాలకు బానిసలు కావద్దు..!

### - విద్యార్థి దిశ చాలా కీలకం- విలువైన సమయాన్ని వృథా చేయవద్దు- తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని విద్యార్థినీ విద్యార్థులు గుర్తుంచుకొని ఇష్టపడి చదువుకొని ఉన్నతంగా ఎదగాలి- చదువు, సంస్కారం, క్రమశిక్షణ, పెద్దలను, గురువులను గౌరవించడం మనిషి మనుగడకు ఎంతో ముఖ్యం- గజ్వేల్ పోలీస్ ఇన్స్పెక్టర్ బానోతు సైదా

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 04, (తెలంగాణ పత్రిక):గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని, విద్యార్థి దశ చాలా కీలకమని, విలువైన సమయాన్ని వృథా చేయవద్దని, తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని విద్యార్థిని విద్యార్థులు గుర్తుంచుకొని, ఇష్టపడి చదువుకొని ఉన్నతంగా ఎదగాలని, చదువు, సంస్కారం, క్రమశిక్షణ, పెద్దలను, గురువులను గౌరవించడం మనిషి మనగడకు ఎంతో ముఖ్యమని గజ్వేల్ పోలీస్ ఇన్స్పెక్టర్ బానోతు సైదా పేర్కొన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ హైస్కూల్ బూర్గుపల్లి విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి, అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దని, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందని, మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, మహిళల భద్రత మా ముఖ్య బాధ్యతని, చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దని అన్నారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని, సామాజిక రుగ్మతల గురించి, చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు బానిసలు కావద్దని సూచించారు. విద్యార్థి దిశ చాలా కీలకమని, ఈ సమయం పోతే మళ్ళీ తిరిగి రాదని, సమయం యొక్క విలువ తెలుసుకొని జీవితంలో ముందడుగు వేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో సమయం వృథా చేయవద్దని, డ్రగ్స్ కిట్స్ గురించి తెలియపరచి ఎవరైనా గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు తీసుకుంటే వారి యొక్క రక్తంలో, యూరిన్లో ఐదు నుంచి ఏడు రోజులు దాని ప్రభావం ఉంటుందని ఈ డ్రగ్ కిట్స్ ద్వారా పరీక్షించి నిర్ధారణ చేసిన తర్వాత కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇతర చెడు అలవాట్లకు బానిస కాకుండా ఒక గోల్ ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు సేవించవమని, సేవించే వారి సమాచారం పోలీసులకు తెలుపుదామని ప్రతిజ్ఞ చేయించారు. మహిళలను పిల్లలను ఎవరైనా ఇబ్బందులకు గురిచేసిన అవహేళన చేసిన కళాశాల ఆవరణంలో షీటీమ్ ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒక చీటీని అందులో రాసి వేయాలని విద్యార్థినిలకు సూచించారు. గజ్వేల్ షీ టీమ్ బృందం వారు వచ్చి అట్టి వ్యక్తులకు కౌన్సెలింగ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, గజ్వేల్ షీటీమ్ బృందం శ్రీరాములు ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుల్ లావణ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ లో ప్రజలు

# ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తాం

### మహిళా గ్రూప్ లకు 9కోట్ల రుణాల పంపణీ పక్రియ వేగవంతం చేయాలని సూచన.- మున్సిపల్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి04(తెలంగాణ పత్రిక):దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు స్వచ్ఛతకు అధిక ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు మంగళవారం దుబ్బాక మున్సిపల్ కమిషనర్ ఎం.శ్రీనివాసరెడ్డి తెలిపారు.మున్సిపల్ లోని ఎఫ్ఎస్టిపి, నర్సరీ, చేర్వాపూర్ లో పట్టణ ప్రకృతి వనం, పారిశుద్ధ్య పనులను పరిశీలించి, సిబ్బందికి తగు సూచనలు చేశారు.అనంతరం మున్సిపల్ కార్యాలయంలో మెప్మా సిబ్బందితో నిర్వహించిన సమావేశం లో కమిషనర్ మాట్లాడాతు నూతనంగా స్వయం సహాయక సంఘాల గ్రూపుల ఏర్పాటుతో పాటు, స్వయం సహాయక మహిళ గ్రూపులకు తొమ్మిది కోట్ల రుణాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.స్వయం సహాయక మహిళా సంఘాలకు సోలార్ ప్లాంట్ల ఏర్పాటుతో పాటు నర్సరీలను నిర్వహించుకునే అవకాశం కల్పిస్తామన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, మున్సిపల్ ఏఈ శ్రీకాంత్, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, మెప్మా సీవో రేణుక, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ముందున్న తెలంగాణ పత్రిక -కమిషనర్ చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ-



చెన్నూర్/ఫిబ్రవరి 4 (తెలంగాణ పత్రిక): ప్రజల సమస్యలను కథనాల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తూ సమస్యల పరిష్కారంలో తెలంగాణ పత్రిక ముందు వరుసలో నిలిచిందని మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలోని తన ఛాంబర్లో మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన తుంగపిండి రాజలింగును పట్టణ పరిధిలోని ఆరవ వార్డు నార్లాపూర్ బిఆర్ఎస్ పార్టీ మాజీ వార్డు అధ్యక్షులు చేగొండ శంకరయ్య, ప్రధాన కార్యదర్శి ఏనుగుల రాజయ్య, పార్టీ సీనియర్ నాయకులు చిట్టబొయిన పోశం, కోక్కర గట్టయ్య, తెలంగాణ పత్రిక ఆర్సి రవీందర్ లు పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపి శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారిచే తెలంగాణ పత్రిక నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో పత్రికలు చురుకైన పాత్ర పోషిస్తాయని అన్నారు విలేకరులు వృత్తి ధర్మాన్ని పాటిస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

# తప్పులతడకగా కులగణన సర్వే నివేదిక

### - రాజకీయ, విద్య, ఉద్యోగాలలో బీసీలకు అన్యాయం చేసే కుట్ర ఇది-సర్వే పేరుతో బీసీలకు పెద్ద మోసం- ప్రభుత్వం కులగనణ పేరుతో బీసీలను ముంచే ప్రయత్నం-బీసీలము రేవంత్ రెడ్డి సర్కారుపై ఉద్యమిస్తాం-జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి



ముస్తాబాద్ ఫిబ్రవరి 04 (తెలంగాణ పత్రిక):ముస్తాబాద్ మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ లోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం దగ్గర జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి ఆధ్వర్యంలో ప్రభుత్వం నూతనంగా చేసిన బీసీ కులగణన సర్వే తప్పుల తడకగా ఉందని బీసీలు నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా శీలం స్వామి మాట్లాడుతూ... 2011 గణాంకాల ప్రకారం తెలంగాణ జనాభా 3.50 కోట్లు ఉండగా 14 ఏళ్ల తర్వాత చేపట్టిన ఈ సర్వేలో 3.54 కోట్లుగా చూపించారు. కేవలం 4 లక్షలు జనాభా పెరిగినట్లు చూపించడం హాస్యాస్పదం. 2014లో కేసీఆర్ సర్కారు చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీ జనాభా 52 శాతం ఉండగా, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సర్వేలో 46.25 శాతాన్ని తగ్గించి చూపించారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ 10 శాతం కాపాడుకునే కుట్రలో భాగంగా ఈ సర్వే రిపోర్ట్ బయట పెట్టారు. 2014లో 7 శాతం లోపు ఉన్న ఓసి జనాభాను ఈనాడు 15.79 శాతానికి రేవంత్ రెడ్డి సర్కారు పెంచి చూపించారు. ఈ సర్వే తప్పులు తడకగా ఉందని చెప్పడానికి, ప్రభుత్వ డొల్లతనానికి నిదర్శనంగా కనబడుతుంది. బీసీలను పూర్తిగా అనగదొక్కే కుట్రలో భాగంగా ఈ సర్వే రిపోర్ట్ తయారుచేసి బీసీలకు ప్రభుత్వం అన్యాయం చేస్తూ బీసీల జనాభాను తక్కువ చూపిస్తూ బీసీ రిజర్వేషన్ గందరగోళాన్ని సృష్టించే విధంగా చేస్తున్న ప్రయత్నాన్ని, కుట్రను జాతీయ బీసీ సంక్షేమ సంఘం పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ఈ సర్వేలో పొరపాటు చేశామని తమ తప్పును ఒప్పుకొని ఒక హై లెవెల్ కమిటీ వేసి బీసీలకు అన్యాయం జరగకుండా చూడాలని, లేనిపక్షంలో ఈ సర్వే ద్వారా బీసీలకు జరుగుతున్నటువంటి అన్యాయాన్ని గ్రామీణ స్థాయి నుంచి గడపగడపకు తీసుకుపోయి కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటానికి బీసీలంతా సిద్ధమవుతామని రేవంత్ రెడ్డి సర్కార్ ను హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు గీస బిక్షపతి, సుద్దాల దేవయ్య, సుద్దాల స్వామి, రాంప్రసాద్, పూస దేవరాజు, నర్సింలు, శ్రీనివాస్, నీరటి శంకర్, రాజేష్, దరిపెల్లి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య భీమాను సద్వినియోగం చేసుకోవాలి



ఎల్లారెడ్డిపేట మండలం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 4ఆరోగ్య భీమాను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని టాటా ఏఐజీ సౌత్ ఇండియా జెడ్ఎస్ఎం రామకృష్ణ రెడ్డి అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కేంద్రంలో కొండ రంజిత్, చిర్రం నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టాటా ఏఐజీ బ్రాంచ్ కార్యాలయాన్ని మంగళవారం ఆర్ఎస్ఎం వివేక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ%ా%మారుమూల గ్రామాల ప్రజలకు సేవ చేయడానికే ఈ ప్రాంతంలో బ్రాంచ్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఆరోగ్య భీమాపై ప్రజలు అవగాహన పెంచుకోవాలన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వైద్య చికిత్స ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో ఆరోగ్య బీమా ఒక వరంగా మారిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఎం రాజ్ కుమార్, సిఎస్ఎం సతీష్, నాగేష్ , పీఎస్ఏ కొండ రంజిత్ , ఏస్ఏ చిర్రం నాగరాజు, టాటా ఏఐజీ ప్రొడ్యూసర్లు లింగాల సందీప్,సామల్ల దేవరాజు మరియు కస్టమర్ లు పాల్గొన్నారు.

# "ఆశ"డే లో పాల్గొన్న డిఎం అండ్ హెచ్‌ఓ



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఫిబ్రవరి 4: స్థానిక పీహెచ్సీ లో జరిగిన మంగళవారం జరిగిన ఆశ డే కార్యక్రమంలోడిఎం అండ్ హెచ్ ఓ గుండాల మురళీధర్ పాల్గొన్నారు. ఆశా వర్కర్లకు శుభాకాంక్షలు తెలిపి జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత కమ్యూనిటి చైతన్యంలో ఆశా వర్కర్ల పాత్ర ఎంతో కీలకమైనదన్నారు.యాంటీ నేటల్ చెకప్, న్యూట్రిషన్ శానిటేషన్ వంటి కార్యక్రమాలలో ఆశాల సేవలు అపూర్వమన్నారు. అనంతరం వైద్య సిబ్బందికి సూచిస్తూ మహిళల శిశు సంక్షేమ కార్యక్రమాలు, ప్రసూతి,చిన్న పిల్లలకు టీకాలు, టీబీ,లెప్రసీ గర్భిణీ స్త్రీల పరీక్షలు 100% పూర్తి చేయాలన్నారు.కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా.శారద,డా.రమ్య సిహెచ్ శాంతమ్మ,ఇంచార్జ్ డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ,పి హెచ్ ఎన్ రజిని సూపర్వైజర్లు వసంత షాహెన్ ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు.

## సంతు సేవాలాల్ మహారాజ్ జయంతికి ప్రభుత్వం సెలవు దినం ప్రకటించాలి



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి ఫిబ్రవరి 04 సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని కోరుతూ మండల ఎమ్మార్వో లావూరి మంగకు మండల గిరిజన శక్తి ఈశ్వర్ నాయక్ వినతి పత్రాన్ని అందజే శారు ఎమ్మార్వో మాట్లాడుతూ పై అధికారులకు నివేదిక అందజేస్తాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో గిరిజన శక్తి మండల కార్యదర్శిలు మాలోతు నరసింహ నాయక్ బానోతు కొండ నాయక్ గిరిజన శక్తి నాయకులు భూక్య నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సనుగుల పాఠశాలలో రాష్ట్రీయ బాల స్వస్థియ కార్యక్రమం

చందుర్తి మండలం.తెలంగాణ పత్రిక. జనవరి 04.చందుర్తి మండలం సనుగుల గ్రామ ప్రాథమిక పాఠశాల సనుగులలో మంగళవారం రాష్ట్రీయ బాల స్వస్థియ (ఆర్‌బిఎస్‌కే )కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్ సమక్షంలో నిర్వహించరు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు హీమోగ్లోబిన్ పరీక్షలు డా.అభినయ ఆద్వర్యంలో విద్యార్థులందరికి పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సూచనలు చేసారు. పిల్లలు ఆరోగ్యంగానే ఉన్నారని పరిశుభ్రత పాటిస్తూ ప్రతి నిత్యం బలవర్ధకమైన పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని ఉడికించిన గ్రుడ్డు ఆకుకూరలు పండ్లు రాగిజావ వంటి అన్ని రకాల కూరగాయలు ఆహారంగా తీసుకోవాలని, నూనెలు తక్కువ వాడుతూ చక్కెరలు అతిగా ఉన్న చిప్స్, కేక్స్, చాక్లేట్స్ వంటి నిల్వచేసిన ఆహార పదార్థాలను తీసుకోరాదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ సంధ్యారాణి, ఏ.ఎన్.ఎం దివ్య ఉపాధ్యాయులు కోరెపు శ్రీనివాస్, మేకల పద్మ, చింతల హరిష్మా, అగోలం మాధవి పాల్గొన్నారు.



# స్వర్ణగిరి క్షేత్రంలో ఘనంగా రథసప్తమి వేడుకలు

## - స్వర్ణగిరి క్షేత్ర దర్శనం..మహా పాప వినాశనం..-సప్త వాహనాల పెన్నిధి..స్వర్ణగిరి క్షేత్ర సన్నిధి..



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 04 :యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో మంగళవారం రోజు రథసప్తమి వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. స్వామివారి నిత్య కైంకర్యములలో భాగంగా నేటి వేకువ జామున సుప్రభాత సేవతో మొదలుకొని అన్ని కార్యక్రమాలు శ్రీ శ్రీ శ్రీ రామానుజ త్రిదండి చిన్న జీయర్ స్వామి మంగళ శ్యాసనాలతో అంగరంగ వైభవంగా ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యుల నేతృత్వంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ధర్మకర్త మానేపల్లి రామారావు మాట్లాడుతూ.ముందుగా ఆలయానికి విచ్చేస్తున్న భక్తులందరికీ రథసప్తమి శుభాకాంక్షలు తెలియజేశారు. యాదాద్రి తిరుమల స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో రథసప్తమి వేడుకలను చూసేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తున్నట్లు తెలిపారు.భూమిపై జీవరాసులు సుభిక్షంగా మనగలు గుతున్నయంటే అందుకు కారణం సూర్యుడు. ఈ కారణంగానే భానుడిని కనిపించే దేవుడు అని అంటారు.హిందూ సాంప్రదాయం ప్రకారం సూర్యధనకు ఎంతో విశిష్టత ఉంది. ముఖ్యంగా భక్తులు సూర్య జయంతి రోజు ఎక్కువగా పూజిస్తారు.మాఘమాస శుక్లపక్షం సప్తమి తిథి నాడు ఈ పర్వదినం వస్తుంది.దీన్నే రథసప్తమి అని కూడా అంటారు. ఈ సందర్భంగా చైర్మన్ మానేపల్లి మురళీకృష్ణ మాట్లాడుతూ సూర్య భగవానుడు ఏడు గుర్రాల రథంపై దక్షణాయనం ముగించి పూర్వోత్తర దిశగా ప్రయాణం సాగిస్తుందని భక్తులు విశ్వసిస్తారు. అది నేటి నుంచే ప్రారంభ మవుతుంది. మాఘ సప్తమి నుంచి రానున్న ఆరు మాసాలు ఉత్తరాయణ పుణ్యకాలంగా పరిగణిస్తారు.50 ఏళ్ల తర్వాత మూడు గ్రహాల అరుదైన కలయిక. ఈ రాశులకు కనక వర్షం కురవడం కాయమంటారు..? ఏడు గుర్రాలు ఎందుకంటే.. సూర్యుడి ఏడు గుర్రాలు ఏడు వారాలకు సంకేతాలు. ఈ ఏడు గుర్రాలను వేద చందస్సులు అని అంటారు.గాయత్రి,త్రిష్టుప్,జగతి,అనుష్టుప్ , పంక్తి ,బృహతి,ఉష్ణిక్ అనే ఏడు గుర్రాల రథం ఈ పండుగ యొక్క ప్రత్యేకత అన్నారు. మరో చైర్మన్ మానేపల్లి గోపికృష్ణ మాట్లాడుతూ సూర్యుడు రథానికి ఉన్న ఇరుసు పగలు రాత్రికి ప్రతీక అని,చక్రాలకున్న ఆరు ఆకులు ఋతువులకు , ధ్వజం ధర్మానికి ప్రతీకలని పురాణాల్లో వ్రాసి ఉంది. అందుకే సూర్యుడి జన్మ దినాన్ని ఆయన పేరుతో కాకుండా రథసప్తమి అని పిలుస్తారు. నేటి నుండి ఆదిత్యుని శక్తి భూమికి పుష్కలంగా లభిస్తుంది.సర్వ దేవతామ యుడైన ఆదిత్యుని ఆరాధించడం చేత తేజస్సు , ఐశ్వర్యం, ఆరోగ్యం సమృద్ధిగా లభిస్తాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఆలయ ప్రధాన అర్చకులు శ్రవణా చార్యులు మాట్లాడుతూ రథసప్తమి అంటే సూర్య భగవానుని పూజించే పండుగ. దీనిని మాఘమాస శుక్లపక్ష సప్తమి పర్వది నంగా నిర్వహించుకుంటుంటారు.రథసప్తమి మహాతేజం , మన ఆధ్యాత్మిక గ్రంధాల ప్రకారం మొత్తం ద్వాదశ ఆదిత్యులు అనగా 12 గురు సూర్యులు అన్నమాట. సంవత్సరంలో ఒక్కో నెలకు ఒక్కొ సూర్యుడు ప్రాధాన్యతను వహిస్తాడు. అందులోనివి.. (1) చైత్రమాసంలో వచ్చే సూర్యుడు పేరు దాత (2) వైశాఖంలో అర్యయుడు (3) జేష్టం మిత్రుడు (4) ఆషాడం వరుణుడు (5) శ్రావణం ఇంద్రుడు (6) భాద్ర పాదం వివస్వంతుడు (7) ఆశ్వీయుజం త్వష్ట (8) కార్తీకం విష్ణువు (9) మార్గశిరం అంశుమంతుడు (10) పుష్యం బాగుడు (11) మేఘం పూషుడు (12) పాల్గుణం పర్జన్యుడు ఆ నెలలో సూర్యుడి లక్షణాలను బట్టి ఆ పేర్లు వచ్చాయని చెబుతారు.భూమి నుంచి 14.98 కోట్ల కిలోమీటర్ల దూరంలో ఉన్న సూర్యుని కిరణాల ప్రయాణ వేగం ఒక నిమిషానికి 3 లక్షల కిలోమీటర్లు.అవి భూమిని చేరుకోవడానికి పట్టే కాలాన్ని ఎనిమిది నిమిషాలుగా అంచనా కట్టారు ఖగోళ శాస్త్రవేత్తలు.పురాణ కథనం ప్రకారం బాల్యంలో హనుమంతుడు సూర్యుడిని ఎర్రమి తినే పండు అనుకొని తిందామనే ఉద్దేశంతో అక్కడికి ఎగిరి వెళ్ళాడట..అందుకోసం హనుమంతుడు వెళ్లిన దూరాన్ని "యుగ సహస్ర యోజన పరాభాను" అని తులసీదాస్ హనుమాన్ చాలీసా లో చెబుతారు.దీన్ని లెక్క కడితే యుగం అంటే..12000 ఏళ్లు,సహస్రం 1000,యోజనం 8 మైళ్ల,మైలు 1.6 కిలోమీటర్లు కలిపి దాదాపు 15 కోట్ల కిలోమీటర్లని ఇది ఖగోళ శాస్త్రవేత్తలు చెబుతున్న 14.98 కోట్ల కిలోమీటర్లకు దాదాపుగా



సరిపోతుంది.సూర్యకాంతి 7 వర్ణాల కలయిక అని వైజ్ఞానికులు చెబుతుంటే ఆయన ఏడు గుర్రాలు ఉన్నా రథం మీద లోక సంచారం చేస్తాడని వేద వ్మాయం చెబుతుంది.ఏడు గుర్రాలు అనగా గాయత్రి,త్రిష్టుప్, జగతి, అనుష్టుప్ , పంక్తి , బృహతి,ఉష్ణిక్ వీటి రూపాలు సప్తవరణాలకు సరిపోతా యి.రామ రావణ యుద్ధం సమయంలో రామాయణంలో ఉంది. ఇందులో 30 శ్లోకాలున్నాయి.వీటి స్మరణ వల్ల శారీరక,మానసిక రోగము శోకము వంటి ఇబ్బందులు తొలుగుతాయి.ఈ రోజున తల స్నానం చేయమని ధర్మశాస్త్రం చెబుతోంది.సూర్యుడు మకరంలో ఉండగా వచ్చే ఈ దివ్య సప్తమి నాడు సూర్యుని నమస్కరించి స్నానం చేస్తే ఈ జన్మలో చేసిన,గత జన్మలో చేసిన,మనసుతో మాటతో శరీరంతో తెలిసి తెలియక చేసిన సప్తవిధములైన పాపాలను పోగొట్టుకునే శక్తి ఈ రథసప్తమికి ఉంది. ఈ రోజున ముఖ్యంగా తల్లిదండ్రులు లేని వారు వారికి తర్పణం విడుస్తారు. ఆకాశంలో నక్షత్ర కూటమి రథం ఆకారంలో ఉంటుందన్నారు.నేటి ఉదయం యాదాద్రి తిరుమల దివ్య క్షేత్రంలో ఉదయం ఆరు గంటల 30 నిమిషాలకు సూర్యప్రభ వాహన సేవ ఉదయం 9 గంటలకు పెద్దశేష వాహన సేవ,మధ్యాహ్నం 12 గంటలకు హనుమంత సేవ ,2 గంటలకు చక్ర స్నాన మహోత్సవం 3 గంటలకు గజవాహన సేవ,సాయంత్రం 5 గంటలకు సింహ వాహన సేవ,7 గంటలకు గరుడ వాహన సేవ రాత్రి 8 గంటలకు స్వర్ణగిరి శ్రీనివాసుడి రథోత్సవ సేవలు ఉంటాయని భక్తులెవరైనా ఈ వాహన సేవలో పాల్గొనాలనుకుంటే 2501/- రూపాయల రుసుము చెల్లించి టికెట్లు పొంది స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వరుని అనుగ్రహానికి పాత్రలు కాగలరని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణ తెలిపారు.

# మోడీ చిత్రపటానికి పాలాభిషేకం....

## -కేంద్ర బడ్జెట్ లో పేదల కోసం అదిక నిధులు



పాలకుర్తి,ఫిబ్రవరి 04(తెలంగాణ పత్రిక):కేంద్ర బడ్జెట్ లో పేదల కోసం నిధులు కేటాయించినందుకు మోడీ చిత్రపటానికి పాలాభిషేకం పార్లమెంటులో కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో నిరుపేదల, మధ్య తరగతి ప్రజల, రైతుల కోసం నిధులు కేటాయించి నందుకు పాలకుర్తి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మారం రవికుమార్ ఆధ్వర్యంలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిరుపేదల కోసం బడ్జెట్లో నిధులు కేటాయించడం, రైతులకు కోసం కిషన్ క్రెడిట్ కార్డు లిమిట్ 3లక్షల నుంచి 5లక్షల వరకు పెంచడం ,అదేవిధంగా మధ్యతరగతి ఉద్యోగుల ఆదాయ పన్ను పరిమితిని 12 లక్షల వరకు జీరో టాక్స్ విదించడం ఇలా చెప్తే పోతుంది అనేక సంక్షేమ నిధులు ఒక రాష్ట్రానికి ఎక్కువ మరొక రాష్ట్రానికి తక్కువ అని కాకుండా దేశంలో ఉన్న ప్రజలంతా సమానమే అనే భావనతో నిధులు కేటాయించారని ,10 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిన నిధులతో పోలిస్తే పదిరెట్లు నిధులు పెరిగాయని ,దీనిని హర్షించాల్సిన ప్రతిపక్ష పార్టీలు మోడీ దిష్టిబొమ్మ తగల పెట్టడం సిగ్గుచేటును ఇది కేవలం రాజకీయ స్వార్థం కోసమే చేస్తున్నారని ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్ జిల్లా అధికార ప్రతినిధి కదుదుల నిరంజన్ రెడ్డి ,జిల్లా నాయకులు దుంపల సంపత్, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజు పెనుగొండ సోమేశ్వర్ ,పట్టణ అధ్యక్షులు పబ్బా సంతోష్, రాణా ప్రతాప్ పూజారి, మహేష్ ఓ బి సి మోర్చా మండల అధ్యక్షులు వెంకన్న ,ఘన ఘన రాజు ,గోనె అమరేందర్, లకవత్ రవి, శంకర్ అశోక్ సతీష్, మహేష్,బొనగిరి శ్రీను ,ఈర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు నియమా నిబంధనలు పాటిస్తూ విధులు నిర్వహించాలి

## రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 04:వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు నియమా నిబంధనలు పాటిస్తూ విధులు నిర్వహించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి నోడల్ ఆఫీసర్లకు ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాలులో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..నియమించిన నోడల్ అధికారులు తమ విధులు నియమ నిబంధనలను పాటిస్తూ రోజువారి రిపోర్టులు సమయంలో పంపాలని, జిల్లాలో మొత్తం 985 ఓటర్లు ఉన్నందున వారు సకాలంలో వచి ఓటు హక్కు వినియోగించుకునేలా తగిన ఏర్పాట్లు చేయాలని, పోలింగ్ కేంద్రాలకు అవసరమైన మెటీరియల్ ను సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేర్చాలని,17 పోలింగ్ కేంద్రాలకు 6 రూట్ల ద్వారా 17 మండలాలకు బ్యాలెట్ బాక్సులు పంపే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. బ్యాలెట్



బాక్సులు పోలింగ్ కేంద్రాలకు పంపే ముందల పరిశీలన చేయాలన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, భువనగిరి,చౌటుప్పల్ ఆర్డీవోలు కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి,సంబంధిత నోడల్ అధికారులు,సూపరింటెండెంట్ లు రామారావు, శాంతి లాల్, డిటి సురేష్,ప్రశాంత్ కుమార్ పాల్గొన్నారు.

# రైతు వేదికలో ప్రతి రైతు నేస్తం కార్యక్రమం

## అడవి పందుల నుండి పంటను రక్షించుకోవచ్చు. సోలార్ ఫెన్సింగ్



కొడిమ్యాల ఫిబ్రవరి 04:తెలంగాణ పత్రిక.కొడిమ్యాల మండలం పూడూరు రైతు వేదికలో ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమం వీడియో కాన్ఫారెన్స్ జరిగింది. అడవి పందుల బెడద- పంటల సంరక్షణ పద్ధతుల గురించి శాస్త్రవేత్తలు వివరించడం జరిగింది. దీనిలో భాగంగా పంట చుట్టూ ముళ్ళ తీగ ,పంది కొవ్వు పూసిన కొబ్బరి తాళ్ళు, వివిధ రకాల సౌండ్ పరికరాలు ,సోలార్ ఫెన్సింగ్ వంటివి ఏర్పాటు చేస్తున్నట్లైతే అడవి పందుల నుండి పంటను రక్షించుకోవచ్చు. సోలార్ ఫెన్సింగ్ మరియు మిరప లో తామర పురుగు లకి సంబంధించి ఇతర సందేహాలను శాస్త్రవేత్తలతో వెల్మల రామిరెడ్డి అడిగి తెలుసుకున్నారు.ప్రతి మంగళవారం జరిగే రైతు నేస్తం కార్యక్రమంలో రైతులు తమకున్న సందేహాలను నేరుగా శాస్త్రవేత్తలతో అడిగి తెలుసుకునే అవకాశం కలదు.మండల వ్యవసాయ అధికారి పి.జ్యోతి,వ్యవసాయ విస్తరణ అధికారి రాజేష్ మరియు రైతులు పాల్గొన్నారు.

# శాస్త్రోత్వంగా స్వామివారికి నిత్య కళ్యాణం



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 04 శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం, మట్టపల్లి మహాక్షేత్రం నందు శ్రీ స్వామి వారికి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు అద్దేపల్లి లక్ష్మణాచార్యులు, ఫణిభూషణ మంగాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. ఇట్టి కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కె. వెంకటరెడ్డి, సుందర్ రాకేష్, వినోద్ వారలు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో దేవస్థానం అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావు, విజయ్ కుమార్ వారలు పాల్గొన్నారు.

# ఘనంగా జన్మదిన వేడుకలు



రాయికోడ్ తెలంగాణ పత్రిక జనవరి 04 రాయికోడ్ మండల పరిధిలోని షాపూర్ గ్రామానికి చెందిన కురుమ సంఘం మండల యువ నాయకుడు అంజి కురుమ కుమార్తె బర్త్ డే వేడుకలను జడ్పిహెచ్ఎస్ పంపాడు పాఠశాలలో ఘనంగా నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలను మరియు పెన్స్ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయురాలు మరియు సిబ్బంది నాయకులు అంబాజీరావు వినోద్ కుమార్ గణేష్ పాండు పాఠశాల సిబ్బంది గ్రామ పెద్దలు మహిళలు విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది

# అగ్నిప్రమాద బాధితులకు అర్ధిక సహాయం



తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 4 దండేపల్లి దండేపల్లి జన్నారం మండలం తిమ్మాపూర్ గ్రామంలో ఇటీవల అగ్ని ప్రమాదానికి గురై సర్వస్వం కోల్పోయిన గోల్కొండ పోచమల్లు కుటుంబాన్ని ఆదుకోవడానికి తాళ్లపేట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా ఇటీవల దుబాయిలో రోడ్డు ప్రమాదంలో మరణించిన కూకటికారి రమేష్ కుటుంబానికి రూ. 5 వేలు, ఆంగ్ల ఉపాధ్యాయురాలు రుక్మిణి తన వంతు సహాయంగా వ్యక్తిగతంగా రూ. 5 వేలు అందించారు. ఇరు కుటుంబాలకు చెందిన విద్యార్థులు గోల్కొండ చరణ్,కూకటికారి కౌశిక్ తాళ్లపేట ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిరంగి సుదర్శన్, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

అర్థిక సహాయం అందిస్తున్న ఉపాధ్యాయులు.,,

# బాధిత కుటుంబాలకు చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు.



దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి04(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం దౌల్తాబాద్ మండలం హైమద్ నగర్ గ్రామానికి చెందిన షేక్ సఫియాకు రూపాయలు 30000/- చెక్కు,తిర్మలాపూర్ గ్రామానికి చెందిన వెంకన్నగారి రాములమ్మకు రూపాయలు 60000/- చెక్కును, అప్పాయిపల్లి గ్రామానికి చెందిన కాశబోయిన శేఖర్ కు రూపాయలు 32500/- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐలపురం కనకయ్య, మండల అధ్యక్షుడు పడాల రాములు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బండారు లాలు, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ నాయకులు.

దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి04(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం దుబ్బాక మండలం శిలాజినగర్ గ్రామానికి చెందిన అజ్మీర జంకి రూపాయలు 60,000/- చెక్కును, గంభీర్ పూర్ గ్రామానికి చెందిన నీరుటి నరసవ్వ రూపాయలు 12000/- చెక్కును మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంగరి రవి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కడుదూరి నరేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్, ఐరేని సాయి తేజ గౌడ్, కిష్టమ్మ గారి శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్, జింక కనకయ్య, దేవా గౌడ్ రాంజీ, శంకర్. తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదికలో ప్రతి రైతు నేస్తం కార్యక్రమం



సారంగాపూర్ ఫిబ్రవరి 04:తెలంగాణ పత్రిక.సారంగాపూర్ మండలం లోని రైతు వేదికలో ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమం వీడియో కాన్ఫారెన్స్ జరిగింది. అడవి పందుల బెడద- పంటల సంరక్షణ పద్ధతుల గురించి శాస్త్రవేత్తలు వివరించడం జరిగింది. దీనిలో భాగంగా పంట చుట్టూ ముళ్ళ తీగ ,పంది కొవ్వు పూసిన కొ బ్బరి తాళ్ళు, వివిధ రకాల సౌండ్ పరికరాలు ,సోలార్ ఫెన్సింగ్ వంటివి ఏర్పాటు చేస్తున్నట్లైతే అడవి పందుల నుండి పంటను రక్షించుకోవచ్చు. సోలార్ ఫెన్సింగ్ మరియు మిరప లో తామర పురుగు లకి సంబంధించి ఇతర సందేహాలను శాస్త్రవేత్తలతో వెల్మల రామిరెడ్డి అడిగి తెలుసుకు న్నారు.ప్రతి మంగళవారం జరిగే రైతు నేస్తం కార్యక్రమంలో రైతులు తమకున్న సందేహాలను నేరుగా శాస్త్రవేత్తలతో అడిగి తెలుసుకునే అవకాశం కలదు.మండల వ్యవసాయ అధికారి పి.ప్రదీప్ రెడ్డి,వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటేష్ మరియు రైతులు పాల్గొన్నారు.

# పిచ్చి కుక్క దాడిలో ముగ్గురికి తీవ్ర గాయాలు



చందుర్తి మండలం. తెలంగాణ పత్రిక. జనవరి 04.చందుర్తి మండల కేంద్రంలో మంగళవారం రోజున వీధి కుక్క పలువురి వ్యక్తులపై దాడి చేసింది .ఆ దాడి లో చందుర్తి మండలానికి చెందినముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలైనవి. వివరాల్లోకి వెళ్తే....మండలం లోని మహాలక్ష్మి ఆలయ ఆవరణలో రోడ్డుపై నడుచుకుంటూ వస్తున్న తరుణంలో వ్యక్తులపై వీధి కుక్క దాడి చేయగా తీవ్ర గాయాలు కావడంతో అక్కడ ఉన్న స్థానికులు 108కు సమాచారం ఇవ్వగా, అంబులెన్సులో తీవ్ర గాయాలైన వారిని స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకు వెళ్లారు.గాయపడిన వారిలో పిరమండ్ల లాస్మవ్వ 72 తరుపున బంధువులు రాకపోవడం తో ఈమెను ఎందుకు తీసుకువచ్చారని అంబులెన్స్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. దీనిపై వైద్య సిబ్బందిని వివరణ కోరగా పొంతన లేని సమాధానాలు ఇచ్చారు.

# యువ క్రీడాకారుల్లో నైపుణ్యాలను వెలికితీయాలి

పాల్వంచ: జిల్లాలోని వివిధ క్రీడల్లో పాల్గొంటున్న యువ క్రీడాకారుల్లో నైపుణ్యాలు వెలికి తీయాలని ఐటీడీఏ పీవో రాహుల్ సూచించారు. వారిలోని ప్రతిభ పాటవాలను గుర్తించి వారికి నచ్చిన క్రీడల్లో ప్రోత్సాహించాలని ఆకాంక్షించారు. వారు జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొని పతకాలు సాధించే విధంగా తోడ్పాటు అందించాలని సూచించారు. జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో పాల్వంచ మినీ స్టేడియంలో నిర్వహించిన అథ్లెటిక్స్, ఆర్చరీ క్రీడా పోటలను ఆయన ప్రారంభించారు.




# ఏజెన్సీలో అక్రమ ఇసుక నిల్వలు స్వాధీనం

## రహస్య ప్రదేశాల్లో వందల కొద్ది క్యూబిక్ మీటర్ల ఇసుక నిల్వలు

- అనేకమార్లు పట్టుబడిన తీరు మార్చుకొని స్మగ్లర్లు
- కేసులు పెట్టడం. వదిలివేయటం సర్వసాధారణమని ధీమా !
- అర్ధరాత్రి సమయంలో తవ్వకాలకు పూనుకుంటున్న ఇసుక దొంగలు
- అధికార పార్టీ నాయకుల అండదండతో బరితెగింపు
- అయినా వదిలేది లేదు అంటూ పట్టుకుంటున్న రెవెన్యూ శాఖ
- 24 క్యూబిక్ మీటర్ల ఇసుకను స్వాధీనం చేసుకున్న రెవెన్యూ అధికారులు




అశ్వారావుపేట ఫిబ్రవరి 4 (తెలంగాణ పత్రిక): నియోజకవర్గంలోని పలు మండలాల్లో పకృతి వరమైన ఇసుక అందుబాటులో ఉండటంతో దానిపై కన్నేసిన స్మగ్లర్లు రాత్రి సమయం నందు యంత్రాలతో వాగుల నుండి రహస్య ప్రదేశానికి తరలించి నిల్వలు చేసి భారీ వాహనాల ద్వారా ప్రాముఖ్య పట్టణాలకు చేరవేసి లక్షల గడిస్తున్న ఇసుక స్మగ్లర్ల పై స్థానిక అధికారులు నిగా పెట్టి దాడులు ప్రతి దాడులు నిర్వహించటంతో చేసేది ఏమి లేక కొందరు కావాలని వారిని పట్టిస్తున్నారని వారిపై కేసులు సైతం నమోదు చేస్తున్న ఘటనలు మండలాలలో లేకపోలేదు ఇటువంటి కేసులు నమోదు జరుగుతున్న రెవెన్యూ శాఖ మాత్రంవిధి నిర్వహణలో ఏది జరిగిన అక్రమాలను సహించేది లేదంటూ నిఘా వ్యవస్థను మెరుగుపరుస్తున్నారు. ఇటువంటి నిగపై కొందరు స్మగ్లర్లు కోపగ్రస్తులుగా ఉన్నప్పటికీ విధి నిర్వహణ తప్పదని అధికారులు తేల్చేస్తున్నసంఘటనలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం లోని ములకలపల్లి పట్టణంలో చోటు చేసుకున్నాయి.

**వాగుల్లో ఇసుక కథనాలపై కేసులు మోపిన స్మగ్లర్లు**

గత కొన్ని నెలల క్రితం మొలకలపల్లి మండలం సమీపంలోని పూసగూడెం సీతారాంపురం గుర్రాల గుంట గ్రామ సమీపంలో జనవరి నెలలో అక్రమంగా వాగుల్లో ఇసుకను తరలించడంతో స్థానిక రెవెన్యూ అధికారులు వాహనాలను మరియు స్మగ్లర్ల పై కేసులు నమోదు చేయటం అట్టి విషయాన్ని పత్రికల్లో కథనాలు వెల్లడించడంతో ఆగ్రహించిన స్మగ్లర్లు కొందరు మీడియా సోదరుల సహాయంతో స్థానిక పోలీస్ స్టేషన్ నందు కేసులు నమోదు చేయడంతో మీడియా సోదరులు సైతం వారిపై మరల కేసును నమోదు చేయుటకు ప్రయత్నించగా పట్టణానికి చెందిన కొందరు ప్రముఖులు ఇరువర్గాలను శాంతింప చేసి అట్టి విషయాన్ని సర్దుమడిగే విధంగా చర్చలు జరిపినట్లు తేలింది.

**మంగళవారం సైతం ఇసుక నిల్వలను స్వాధీనం చేసుకున్న అధికారి యంత్రం**

ములకలపల్లి మండలంలోని ఆనందపురం గ్రామంలో ఓ రిసార్ట్స్ వెనుక భాగంలో వందల కొద్ది మెట్రిక్ టన్నుల ఇసుకను అక్రమంగా నిల్వలను మంగళవారం స్థానిక రెవెన్యూ అధికారులు గుర్తించడం జరిగింది ఇటువంటి నిల్వలు పట్టణానికి చెందిన కొందరు స్మగ్లర్లు రాత్రి సమయం నందు భారీ వాహనాలతో వాగుల్లో నుండి ఇసుకను బయటకు తీసుకురావటం వీటిని పట్టణాలకు తరలించడం వంటి సమాచారం గత కొద్దికాలం నుండి సమాచారం వస్తుందని అందులో భాగంగా మంగళవారం నాడు స్వాధీనం చేసుకున్న ఇసుకను వాహనాల ద్వారా ములకలపల్లి రెవెన్యూ కార్యాలయానికి తరలించడం జరిగినట్లు అధికార యంత్రాంగం తెలుపుతున్నారు.

**మీడియా ముసుగులో అక్రమాలకు నిలయంగా మారిన ములకలపల్లి**

నియోజకవర్గంలోని కృత్రిమంగా ఇసక దొరికే ప్రదేశాలలో ములకలపల్లి ఒకటి ఇటువంటి పట్టణానికి దగ్గరలోని గ్రామాలలో లక్షల కోట్ల మెట్రిక్



టన్నుల ఇసుక నిల్వలు కలిగిన వాగులు ఉండటంతో స్మగ్లర్లకు పనులకు ఆటంకం కలగకుండా ఉండేందుకు ముందుగా అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు తోపాటు కొందరు మీడియా మిత్రుల సలహాలు మేరకు స్మగ్లర్లు రాత్రి సమయంలో ఎటువంటి చీకట వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. వీరికి నెల నెల స్మగ్లర్ల వద్ద నుండి వేల రూపాయలు జీతభత్యాలుగా అందుతున్నాయని దానివల్లనే జనవరి నెలలో వందల పై కేసులు నమోదు చేయడం కొరకు మీడియా మిత్రులు పూర్తి సహకారం ఉన్నట్లు పట్టణంలోని ఇటువంటి ఘటనలు హల్చల్ చేశాయి. వాగుల్లో దొరికే అక్రమ ఇసుకను లారీలు ద్వారా తరలించేందుకు ముఠా భారీ స్థాయిలో ధనం చేతులు మారుతున్నాయని ఇటువంటి వాటికి అధికార పార్టీ నాయకులు సైతం అండదండలు అందించడం జరుగుతుందని పట్టణంలోని ప్రజలు లో గుసగుసలు వినిపిస్తున్నాయి. మంగళవారం పట్టుబడిన ఇసుక పై ఇప్పటికే స్మగ్లర్లు అనేక ప్రణాళిక రూపకల్పన చేశారని వారి ప్రణాళికలను అధికార యంత్రాంగం చంద్రవంతర చేయడంతో చేసేదేమీ లేక వదిలివేయడం జరిగిందని తదుపరి ఏ అమాయకులు బలి అవుతారు చేతిలో తెలియదని పట్టణంలో భారీ స్థాయిలో విమర్శిస్తున్నారు.

# ఖమ్మం డీసీఎంఎస్ ద్వారా 4.13 లక్షల క్వింటాళ్ళ ధాన్యం కొనుగోళ్ళు.

### రాష్ట మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 4 (తెలంగాణ పత్రిక ) ఉమ్మడి ఖమ్మం జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ డీసీఎంఎస్ నిధుల ద్వారా 2024-2025 వానాకాలం వరి ధాన్యం 4.13 లక్షల క్వింటాళ్ళకి గాను 116.49 కోట్ల ధాన్యాన్ని కొనుగోలు చేశామని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,అన్నారు. ఖమ్మంలోని డీసీఎంఎస్ కార్యాలయంలో మంగళవారం కొత్వాల ధాన్యం కొనుగోలు వివరాలను, వెల్లడించారు. ఖమ్మం జిల్లాలోని 29 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 3.18 లక్షల క్వింటాళ్ళకు గాను 89.71 కోట్ల ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారుభద్రాద్రి జిల్లాలోని 11 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 94,960 క్వింటాళ్ళకు గాను 26.78 కోట్లు ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు, ఈ సీజన్లో,మొత్తం సన్న, దొడ్డు రకాల వరి ధాన్యాన్ని రైతుల వద్ద నుండి



కొనుగోలు చేసి రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికా కుండా చర్యలు తీసుకున్నామన్నారు. భద్రాద్రి జిల్లాలో ఈ సీజన్ నుండే ధాన్యం కొనుగోళు ్ళ చేశామని, రాబోయే సీజన్లో కొనుగోలు కేంద్రాలను మరింత విస్తరిస్తామని కొత్వాల అన్నారు, ఈ కార్యక్రమంలో,కొత్వాల, తో పాటు డీసీఎంఎస్, బిజినెస్ మేనేజర్ కె,సందీప్,పాల్గొన్నారు.

# రాష్ట్ర కౌన్సిల్ మెంబర్గా నియమితులైన వడ్డేపల్లి నర్సింహా రాములు కు శుభాకాంక్షలు తెలిపిన మండలాల కమిటీ మెంబర్స్

నర్సంపేట ఫిబ్రవరి 04 (తెలంగాణ పత్రిక) భారతీయ జనతా పార్టీ నర్సం పేట నియోజకవర్గంలో గత 30 సంవత్సరాలుగా నర్సంపేట భారతీయ జనతా పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ గత 12 సంవత్సరాలుగా నర్సంపేట నియోజవర్గ కన్వీనర్ గా పార్టీకి అత్యున్నత సేవలు అందించి నాటి నుంచి నేటి వరకు కాషాయమే తన ఊపిరిగా పార్టీకి సేవలు అందిస్తున్నటువంటివడ్డేపల్లి నర్సింహారాములు కి పార్టీ వారి సేవలను గుర్తించి రాష్ట్ర ఎన్నికల అధికారి ఎండల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో రాష్ట్ర బీజేపీ కౌన్సిల్ మెంబర్ గా నియమించారు నియమితులైనందుకు వారికీ నర్సంపేట నియోజకవర్గ బీజేపీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, నర్సంపేట మండల తనుగుల అంబేద్కర్, చెన్నారావు పేట మండల అధ్యక్షులు దామరుప్పుల శేఖర్, ఖానాపూర్ మండల అధ్యక్షులు రాధారపు అశోక్, దుగ్గొండి మండల అధ్యక్షులు నెదురు



రాజేందర్, నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్ కుమార్ నియోజకవర్గ కార్యకర్తల తరపున హార్థిక శుభాకాంక్షలు

# ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ఐఎంఏ కామారెడ్డి ఆధ్వర్యంలో అవగాహన




తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 4: ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉదయం 11:30 గంటలకు ఐఎంఏ కామారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమా సికింద్రాబాద్లోని కిమ్స్ హాస్పిటల్కు చెందిన స్నేహ సాగర్ మెడికల్ ఆంకాలజిస్ట్ను ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం 2025 యొక్క థీమ్ ప్రత్యేకమైనది. ముఖ్య అతిథి డా. స్నేహ సాగర్ మాట్లాడుతూ ఈ క్యాన్సర్ వ్యాధిని ముందస్తుగా గుర్తించడం వల్ల మరణాలను తగ్గించవచ్చు అన్నారు. స్త్రీలలో 45 సంవత్సరాల తర్వాత ప్రతి సంవత్సరం మమోగ్రామ్, 21 సంవత్సరాల తర్వాత ప్రతి 3 సంవత్సరాలకు పీఏపీ స్మెర్ క్యాన్సర్ను ముందస్తుగా గుర్తించడంలో సహాయపడుతుందన్నారు. రొమ్ముల్లో ఏదైనా గడ్డ కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని యువతులకు సూచించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ రాధా రమణ మాట్లాడుతూ ధూమపానం మద్యపానం మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కాబట్టి వాటికి దూరంగా ఉండటం మంచిదన్నారు. ఐఎంఏ కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ అరవింద్, డాక్టర్, కృపా లు మాట్లాడుతూ వ్యక్తి ఆరోగ్యంగా ఉండాలంటే మంచి ఆహారం, వ్యాయామం చేస్తూ కల్తీ వస్తువులు వాడకుండా మంచి అలవాట్లు ఉంటే రోగ నిరోధక శక్తితో పాటు మీకు మంచి ఆరోగ్యం లభిస్తుందన్నారు. తద్వారా మీరు మంచి రోగనిరోధక శక్తిని కలిగి ఉంటే మీరు క్యాన్సర్ బారిన పడకుండా ఉండవచ్చు అన్నారు. సీనియర్ డాక్టర్, ఐ ఎం ఎ సభ్యులు పుట్ట మల్లికార్జున్ మాట్లాడుతూ ఆరోగ్యం అంటే శారీరకంగానే కాదు మానసికంగా, సామాజికంగా, ఆధ్యాత్మికంగా ఉండటమే అన్నారు. డిగ్రీ కాలేజీలో పాత విద్యార్థి కావడంతో ఆయనకు పెద్ద ఎత్తున చప్పట్లు కొడుతూ అభినందనలు తెలిపారు. ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఇంటి ఆహారం యొక్క ప్రాముఖ్యత గురించి నొక్కిచెప్పారు. మద్యం బాటిళ్లపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అది ఆరోగ్యానికి ప్రమాదకరమని సూచిస్తున్నారని దాన్ని చూసి అందరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన కల్పించేందుకు అవకాశం కల్పించిన ప్రిన్సిపాల్ విజయ్, శ్రీవల్లి మహిళా సాధికారత సెల్ ఇంచార్జి శ్రీవల్లికి ధన్యవాదాలు తెలిపారు.

## పేద,మధ్యతరగతి.రైతుల సంక్షేమానికి

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో పెద్దపీట

### బీజేపీ మండల అధ్యక్షులు బండ నరసింహ రెడ్డి



కొడిమ్యాల ఫిబ్రవరి 04. (తెలంగాణ పత్రిక):కొడిమ్యాల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేక%శీ% చేశారు. అధ్యక్షుడుమాట్లాడుతూ దేశ స్థితిగతిని మార్చే బడ్జెట్.వికసిత్ భారత్ లక్ష్యంగా మోడీ ప్రభుత్వ అడుగులు.బడ్జెట్ లో రక్షణ ,విద్య ,వైద్యం వ్యవసాయం, స్కిల్ డెవలప్మెంట్ లకు ఎంతో ప్రాధాన్యం.12 లక్షల వరకు టాక్స్ మినహాయింపు కోట్లాదిమందికి గొప్ప శుభవార్త..50 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయింపులనుప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయి.కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ స్థితిగతినే మారుస్తుందని, బడ్జెట్ కేటాయింపులన్నీ వికసిత్ భారత్ లక్ష్యంగానే జరిగాయని ,అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ చారిత్రక బడ్జెట్ ను ప్రవేశపెట్టారని బిజెపి మండల అధ్యక్షులు బండ నర్సింహా రెడ్డిఅన్నారు. బడ్జెట్ కేటాయింపులపై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం రోజున బిజెపి కొడిమ్యాల మండల శాఖ ఆధ్వర్యంలో ప్రియాతమ మన దేశ ప్రధాన మంత్రి ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేక%శీ% కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రధానంగా రక్షణ, విద్య, వైద్యం, వ్యవసాయం , స్కిల్ డెవలప్మెంట్ లకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, అందుకు తగిన విధంగా బడ్జెట్లో భారీగానిధులుకేటాయించారన్నారు. ముఖ్యంగా క్యాన్సర్ తో పాటు 36 రకాల ప్రాణాంతక వ్యాధులకు సంబంధించిన మెడిసిన్ పై కస్టం డ్యూటీ నుంచిమినహాయించడంతో వాటికి సంబంధించిన మందులు ఇకపై చౌకగా లభిస్తాయన్నారు.ప్రభుత్వాసుపత్రుల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయడం,క్యాన్సర్ పేషెంట్లకు అవసరమైన మందులు చౌకగా లభించే విధంగా బడ్జెట్లోకేటాయింపులు జరపడం శుభపరిణామన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితి మూడు లక్షల నుండి 5 లక్షల వరకు పెంపు, పప్పుధాన్యాల ఉత్పత్తికి సమృద్ధి పథకం, పండ్లు కూరగాయల ఉత్పత్తికి కొత్త పథకం ప్రారంభం చేయడం,పీఎం ధన్ ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టడం లాంటివి రైతాంగానికి ఎంతో తోడ్పాటునిస్తాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సంపదను సృష్టించడం కోసం.గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత మెరుగుపరచడానికి బడ్జెట్లో భారీ కేటాయింపులు జరిగాయన్నారు. 50 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయింపులు చారిత్రకమైందని, బడ్జెట్ కేటాయింపులన్నీ అన్ని వర్గాలకు, ముఖ్యంగా పేద మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉందన్నారు. ఉచితాల పేరుతో ప్రజలను మాయ చేసే వాళ్లకు కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు మింగుడు పడడం లేదన్నారు. బడ్జెట్ కేటాయింపులు ప్రతిపక్షాలకు , కొన్ని వర్గాలకు భయం కలిగించిందని, అమెరికా డీప్ స్టేట్, చైనా,పాకిస్తాన్ సోనియా, రాహుల్, కమ్యూనిస్టులు,మావోయిస్టులు ,అర్బన్ నక్సల్స్, నేరగాళ్లు, మాఫీయాలకు దేశం అంటే ద్వేషం నింపుకున్న ప్రతి ఒక్కరిని ఈబడ్జెట్ భయపెట్టిందన్నారు. 12 లక్షల వరకూ ఇన్కమ్ టాక్స్ లేదని తెలిసిన కోట్లాదిమంది ప్రజలు ఆనందంలో ఉంటే , ప్రతిపక్షాలు మాత్రం ఈ విషయాన్ని జీర్ణించుకోలేక దుఃఖంలో ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో. నాంపల్లి అంజయ్య.భోగ రాకేష్ కొలకాని సాయి బాబా ,కంచర్ల అఖిల్ , మచ్చ రాజు ,మంచాల భూమేష్ ,భైరి కార్తీక్ బొక్కెన అరుణ్,చిరంజీవి. రాహుల్.అనిల్ బండి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల ఆలోచన విధానమే కేసీఆర్! కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ... బంధీగా మారింది!



## - ఇచ్చిన్న హామీల నెరవేర్చమంటే..అక్రమ అరెస్టులతో రేవంత్ రెడ్డి బెదిరింపులు!

చిన్నకోడూరు/సిద్దిపేట, ఫిబ్రవరి 04 (తెలంగాణ పత్రిక): తెలంగాణ ప్రజల ఆలోచన విధానం వారి యొక్క ఆకాంక్షనే కెసిఆర్ అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, మండల సమన్వయకర్త పాల సాయిరాములు అన్నారు. మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే హరీష్ రావు ఆదేశాల మేరకు చిన్నకోడూరు మండలంలో అనంతసాగర్, చెర్లఅంకిరెడ్డిపల్లి గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు కాముని శ్రీనివాస్ అధ్యక్షతన జండా పండుగ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పూ రాధాకృష్ణశర్మ, పాల సాయిరాంలు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం ఆంధ్ర వలసవాదుల చేతిలో తెలంగాణ ప్రజలు నలిగిపోతున్న తరుణంలో కేసీఆర్ ఉద్యమం చేపట్టి 15 సంవత్సరాలుగా పోరాటం చేసి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి తెలంగాణ సాధించడమే కాకుండా రాష్ట్ర ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా తాగు సాగు నీరు అందించడానికి కాలేశ్వరం ప్రాజెక్టు ప్రారంభించి అనాదికాలంలోనే ప్రాజెక్టును పూర్తి చేసి అటు రైతులకు సాగునీరు ఇటు ప్రజలకు తాగునీరు అందించడమే కాకుండా రైతులకు రైతు బందు రైతులకు ఇన్సూరెన్స్ లక్ష రూపాయల రుణమాఫీ వృద్ధులకు రెండువేల పింఛను గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారం డెలివరీ స్త్రీలకు కేసీఆర్ కిట్టు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక పథకాలు చేపట్టి ప్రజలను ఆదుకున్న మహా నాయకుడు కేసీఆర్ అని అన్నారు. కల్లబొల్లి మాటలతో ఇవాళ రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలను మైమార్పించి సాధ్యం కానీ హామీలతో నమ్మపలికి అధికారం చేపట్టి ఇవాళ ఏ ఒక్క హామీ నెరవేర్చకపోవడంతో ప్రజల పక్షాన హామీలు నెరవేర్చమని అడిగితే వీధి రౌడీ లాగా బూతు మాటలు మాట్లాడుతూ ఏ ముఖ్యమంత్రి మాట్లాడని విధంగా పేగులు మెడకేసుకుంటానని మాట్లాడడం రేవంత్ రెడ్డి అవివేకానికి నిదర్శనమని.. అతని గుండాయిజానికి నిదర్శనమని వారు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఇయ్యాల కట్టి ఉండకుంటే ప్రజలకు రైతులకు నీళ్లు అందేవా... దీనికి సమాధానం రేవంత్ రెడ్డి చెప్పాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ములకల కనకరాజు, బోడిగే సదానందం, మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య, మేడికాయల వెంకటేశం, కొండం రవీందర్ రెడ్డి, జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, భూంపల్లి బాపురెడ్డి, ఇన్చార్యులు బాలయ్య, నరసింహారెడ్డి, రంగయ్య, శ్రీనివాసు మాజీ సర్పంచ్ లు శ్రీనివాస్, కాముని ఉమేష్, గాలిపెల్లి లక్ష్మణ్, భూంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# సర్వైకల్ క్యాన్సర్ ను నివారించాలి కలెక్టర్ సత్యప్రసాద్

ఫిబ్రవరి 4 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంసర్వైకల్ క్యాన్సర్ పై అవగాహన పెంపొందించేందుకు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ 2.5 కిలోమీటర్ల పరుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వైకల్ క్యాన్సర్ ను నివారించేందుకు హెల్త్ చెకప్ లు టీకాలు ఆరోగ్యకరమైన జీవనశైలి ఎంతో ముఖ్యమని అందరూ ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ వైద్య శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ టిబి నిర్ధారణ పరిక్షలు చేయించుకోవాలి

## -45 వ వార్డు మాజి కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్

సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 04 ప్రతి ఒక్కరూ టిబి నిర్ధారణ పరిక్షలు చేయించుకుని తమ ఆరోగ్యం పరిరక్షించుకోవాలని సూర్యాపేట 45 వ వార్డు మాజి కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ అన్నారు. మంగళవారం నాడు విద్యానగర్ లోని గండూరి రామస్వామి వాటర్ ప్లాంట్ వద్ద వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టిబి నిర్ధారణ, బిపి, షుగర్ పరీక్షలను గండూరి పావని క్రపాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ 2016 లో అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రములో టిబి వ్యాధిని అరికట్టాలనే ఉద్దేశ్యంతో టిబి వ్యాధి పరిక్షలు, నివారణకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేశారని, దాని ఫలితంగా టిబి వ్యాధిని 75% వరకు అరికట్టడం జరిగిందని అన్నారు. నేడు కేంద్ర ఆరోగ్య మిషన్ ఆధ్వర్యంలో టిబి నిర్ధారణ పరీక్షలతో పాటు బిపి, సుగర్ పరిక్షలను ఉచితంగా చేసి, టిబి పాజిటివ్ వచ్చిన వారికి మూడు నెలల పాటు మందులు ఇస్తారని అన్నారు. టిబి వ్యాధిని ప్రాధమిక



దశలోనే గుర్తించాలని లేకపోతే శరీరంలో వ్యాపించి జీర్ణవ్యవస్థ ను దెబ్బతీస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి క్రపాకర్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మర్రి లక్ష్మారెడ్డి, దేవిరెడ్డి రవీందర్ రెడ్డి, గుడిపూడి వెంకటేశ్వర రావు, బెజగంఫణి, మిట్టపల్లి రమేష్, బజ్జూరి శ్రీనివాస్, డాక్టర్ శివప్రసాద్, సూపర్వైజర్ ఏకస్వామి, సుష్మ ల్యాబ్ టెక్నిషియన్, ఎస్ పిఎల్ఇ వెంకట్, ఆశా కార్యకర్తలు విజయ, మణెమ్మ, శ్రీలత, కుక్కడపు భిక్షం, సందీప్, కళ్యాణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ పొందిన సత్యనారాయణ కు సన్మానం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 04భువనగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి డిగ్రీ కళాశాల అధ్యాపకులు ఎన్ సత్యనారాయణ డాక్టరేట్ పొందిన సందర్భంగా మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ..ఎంతో కష్టపడి రీసెర్చ్ చేసి పి హెచ్ డి పూర్తి చేసి డాక్టరేట్ పొందిన సత్యనారాయణ అభినందనీయుడని ఆయన అన్నారు. ఈరోజుల్లో ఫిజిక్స్ లో డాక్టరేట్ పొందడం కత్తి మీద సాము వంటిదని ఆయన అన్నారు. అనతి కాలంలోనే పి ఎచ్ డి పూర్తిచేసి కళాశాలకి భువనగిరికి మంచి పేరు తీసుకు వచ్చినందుకు శుభాకాంక్షలు తెలిపారు. డాక్టరేట్ పట్టా పొందిన సత్యనారాయణ మాట్లాడుతూ జాతీయ అంతర్జాతీయ జనరల్ స్టడీస్ లో తన పరిశోధన పత్రాలను కరోనాకాలంలో కూడా వదిలిపెట్టకుండా పరిశోధన పూర్తి చేశానని, అందుకు సహకరించిన కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు



తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి రమేష్,అధ్యాపకులు కిష్టయ్య,పి.బాల్ రెడ్డి,ఎన్.సుధా,కనక బాలరాజు,ఆర్.సిద్ది రాములు,ఆర్ రామకృష్ణ,ఎస్ రామకృష్ణ ,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# యువత సృజనాత్మకతను పెంపొందించుకోవాలి

## -ప్రన్సిపాల్ డాక్టర్ నిఖత్ అంజుమ్

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 04, (తెలంగాణ పత్రిక): యువత సృజనాత్మకతను పెంపొందించుకోవాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల గజ్వేల్ (అటోనామస్) ప్రిన్సిపాల్ డాక్టర్ నిఖత్ అంజుమ్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం, కళాశాల విద్యాశాఖ ఆదేశానుసారం కళాశాలలో మంగళవారం 'కళాశాల యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ విభాగం' ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు తమ యొక్క నూతన ఆలోచనలను సమాజానికి ఉపయోగపడే విధంగా, పారిశ్రామికవేత్తలుగా రూపుదిద్దుకునే అవకాశం కల్పించబడుతుందని తెలిపారు. యువతను సన్మార్గంలో ప్రోత్సహించే విధంగా వారి ఆలోచనలను వారి భవిష్యత్తుకి, ఉపాధికి ఉపయోగపడే విధంగా ఈ కార్యక్రమం రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం కోఆర్డినేటర్ లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ



విద్యార్థుల యొక్క సృజనాత్మకతను ప్రోత్సహించడానికి ఈ పథకం ఉద్దేశించబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ డి వెంకటేష్, కార్యక్రమ సమన్వయకర్త జే లక్ష్మీ నర్సయ్య, మెంటార్స్ కెప్టెన్ డాక్టర్ భవాని, డాక్టర్ కవిత, మార్కండేయ, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గుంజేడు ముసలమ్మ దేవాలయం పై కన్నేసిన ఫారెస్ట్ అధికారులు.?

## -గుంజేడు అటవీప్రాంతంలో 5న సిసిఎస్ పర్యటన..?
## -రోడ్డుకి ఇరువైపులా ఉన్న దుకాణాలు తొలగించాలి. అటవీ శాఖ అధికారుల ఆదేశాలు ..?

ఇప్పటికే టోల్ టాక్స్ వసూలు చేస్తున్న శాఖ అధికారులు పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 4. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం గుంజేడు గ్రామంలోని స్వయంభుగా వెలిసిన, గుంజేడు ముసలమ్మ తల్లి.., ఆ తల్లికి ఆదివాసులు, గిరిజనులు దేవాలయాన్ని చాలా సంవత్సరాలుగా ఏర్పాటు చేసి, పూజలు అందిస్తున్నారు. ఈ తల్లిని దర్శించుకునేందుకు చుట్టుపక్కల గ్రామాలే కాకుండా, ఇతర జిల్లాల నుండి కూడా అనేకమంది భక్తులు వచ్చి, తమ మొక్కులను చెల్లించుకుంటారు. ఇంతింతై వటుడింతై గా ఎదిగి... దిన దిన అభివృద్ధి చెంది, ఎండోమెంట్ లోకి దేవాలయం... దీంతో ఆ ప్రాంత గిరిజనులు, గిరిజ నేతరులు ఆదివాసీలు దుకాణ సముదాయాలు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. దేవాలయానికి వచ్చే భక్తులు రద్దీ పెరుగుతుండడంతో ఆదాయం కూడా పెరుగుతుంది. వచ్చిన ఆదాయం ఎండోమెంట్ ఖాతాలో వెళ్తుండగా... ఫారెస్ట్ అధికారులు దేవాలయంపై కన్నేశారు. అడవి శాఖ ఆధీనంలో ఉన్న



భూములలో ముసలమ్మ తల్లి దేవాలయం ఉండడం, దాని ఆదాయం అంతా ఎండోమెంట్ శాఖకు వెళ్తుందని... ఇక్కడ ఏది జరిగిన అడవి శాఖ ఆధీనంలో జరగాలని ఆలోచనతో, ప్రస్తుతం ఉన్న దుకాణాలను కాల్ చేసి ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తుంది. ఈ ప్రాంతం అడవి శాఖ ఆదినం చేసుకొని, దుకాణ సముదాయాలు ఏర్పాటు చేసి, కిరాయిలకిచ్చి ఆదాయం పొందాలని ఆలోచిస్తుందని!. ఈ ప్రాంత నిరుపేదల జీవనోపాధి లేకుండా చేసే ప్రయత్నాన్ని విరమించుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. రేపు గుంజేడు ముసలమ్మ దేవాలయాన్ని, అడవి శాఖ సి సి ఎఫ్ రానునందునా!, ఆదివాసి గిరిజనులు తమ గోడు వినిపించి తమకు న్యాయం చేయాలని కోరనున్నట్లు తెలుస్తుంది.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో పేద, మధ్యతరగతి రైతుల సంక్షేమానికి పెద్దపీట...

## -దేశ అభివృద్ధిని పరుగులు పెట్టించే చారిత్రాత్మక బడ్జెట్.
## - బడ్జెట్లో అన్ని వర్గాల కు ప్రాధాన్యత.
## - మోడీ చిత్రపటానికి పాలాభిషేకం.
## - బీజేపీ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు

హుజురాబాద్ ఫిబ్రవరి 04 (తెలంగాణ పత్రిక)కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ స్థితిగతినే మారుస్తుందని, బడ్జెట్ కేటాయింపులన్నీ వికసిత్ భారత్ లక్ష్యంగానే జరిగాయని , అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ చారిత్రక బడ్జెట్ ను ప్రవేశపెట్టారని బిజెపినాయకులు అన్నారు. బడ్జెట్ కేటాయింపులపై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం రోజున బిజెపి హుజురాబాద్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా లో ప్రధాని మోడీ, చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు మాట్లాడుతూ బడ్జెట్లో అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా కేటాయింపులు జరిగాయన్నారు. ప్రధానంగా రక్షణ, విద్య, వైద్యం, వ్యవసాయం , స్కిల్ డెవలప్మెంట్ లకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, అందుకు తగిన విధంగా బడ్జెట్లో భారీగా నిధులు కేటాయించారన్నారు. ముఖ్యంగా క్యాన్సర్ తో పాటు 36 రకాల ప్రాణాంతక వ్యాధులకు సంబంధించిన మెడిసిన్ పై కస్టం డ్యూటీ నుంచిమినహాయించడంతో వాటికి సంబంధించిన మందులు ఇకపై చౌకగా లభిస్తాయన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయడం, క్యాన్సర్ పేషెంట్లకు అవసరమైన మందులు చౌకగా లభించే విధంగా బడ్జెట్లోకేటాయింపులు జరపడం శుభపరిణామన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితి మూడు లక్షల నుండి 5 లక్షల వరకు పెంపు, పప్పుధాన్యాల ఉత్పత్తికి సమృద్ధి



పథకం, పండ్లు కూరగాయల ఉత్పత్తికి కొత్త పథకం ప్రారంభం చేయడం, పీఎం ధన్ ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టడం లాంటివి రైతాంగానికి ఎంతో తోడ్పాటునిస్తాయన్నారు. 50 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయింపులు చారిత్రకమైందని, బడ్జెట్ కేటాయింపులన్నీ అన్ని వర్గాలకు, ముఖ్యంగా పేద మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉందన్నారు. 12 లక్షల వరకూ ఇన్కమ్ టాక్స్ లేదని తెలిసిన కోట్లాదిమంది ప్రజలు ఆనందంలో ఉంటే , ప్రతిపక్షాలు మాత్రం ఈ విషయాన్ని జీర్ణించుకోలేక దుఃఖంలో ఉన్నాయన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, బిజెపి పట్టణ మాజీ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, గంగిశెట్టి ప్రభాకర్, నల్ల సుమన్, కొలిపాక శ్రీనివాస్, నరాల రాజశేఖర్, తిప్ప బతిని రాజు, సబ్బని రమేష్, యాళ్ల సంజీవరెడ్డి, పోతుల సంజీవ్, బోరగాల సారయ్య, మోలుగురి నగేష్, చింతల కిరణ్, బూత్ అధ్యక్షులు ఆవుల సదయ్య, రాజేష్ ఖన్నా, మోలుగురి రాజు, కొండల్ రెడ్డి, తాళ్లపల్లి దేవేంద్ర, సబ్బని మాధవి, మాడిశెట్టి చందర్, కుసుమ సమ్మయ్య, హృతిక్, తాళ్లపల్లి హరీష్, గంధం అనిల్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

గజ్వేల్ రూరల్, ఫిబ్రవరి 04, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ మండలంలోని కోమటి బండ గ్రామనికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త ఉబ్బని స్వామి (40) అనారోగ్యంతో మృతి చెందడంతో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ మంగళవారం పరామర్శించారు. ఇటీవల పలు అనారోగ్య సమస్యలు సంభవించి మృత్యువాత పడటం పట్ల సానుభూతిని వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఇంటికి పెద్ద దిక్కు కోల్పోవడంతో వారికి ధైర్యము చెప్పారు. పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. నిరుపేద కుటుంబం కావడంతో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, గ్రామ



అధ్యక్షుడు భాస్కర్ కార్యకర్తలు ప్రభాకర్, నర్సింలు తదితరులు ఉన్నారు.

# అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నేతలు

కొండపాక, ఫిబ్రవరి 04, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలోని శ్రీమహంకాళి అమ్మవారి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాడిపల్లి రఘువర్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్ తో కల్సి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు రెండు వేల మంది భక్తులకు అన్నప్రసాదం పెట్టించిన రఘువర్ధన్ రెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గాడి పల్లి రఘువర్ధన్ రెడ్డి, కొమ్ము విజయ్ కుమార్ లు మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకొని తెలంగాణ ప్రాంత అన్ని వర్గాల ప్రజలు అష్ట ఐశ్వర్య ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో వర్ధిల్లే విధంగా ఆశీర్వదించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు.





# పిహెచ్సిలో వసతులు కల్పించాలి...

వామపక్ష నాయకులు.(తెలంగాణ పత్రిక)ఇనుగుర్తి ఫిబ్రవరి 4: మండల కేంద్రంలోని పీహెచ్సీ లో వసతులు కల్పించి,బలోపేతం చేయాలని వామపక్ష పార్టీల నాయకులు మంగళవారం ఆశ డే లో పాల్గొనడానికి వచ్చిన డీఎం అండ్ హెచ్ ఓ డా.గుండాల మురళీధర్ ను కలిసి కోరారు.ఖాళీగా ఉన్న ల్యాబ్ టెక్నీషియన్,ఫార్మసిస్ట్, నర్సులనుభర్తీచేయాలన్నారు.గర్భిణీలకు మందులు,రోగులకు టెస్టులు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు.మరుగుదొడ్ల వసతి,ప్రహరీ గోడ నిర్మాణం చేయాలన్నారు.సౌకర్యాలు కల్పిస్తే ప్రైవేట్ దవాఖానాల దోపిడీ తగ్గుతుంది అన్నార.కార్యక్రమంలో సిపిఎం గ్రామ కార్యదర్శి ఆవుల వెంకన్న ప్రజాపందా డివిజన్ నాయకులు కందాల రంగన్న,భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు దుంపల రాజయ్య



అమీర్ ఎస్.కె పే శెట్టి ఉప్పలయ్య కందుల శ్రీశైలం మట్టపల్లి హరీష్ పాల్గొన్నారు.

# ఆర్మూర్‌లో వరల్డ్ క్యాన్సర్ డే...

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి04 పట్టణంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నవనాథపురం ఆధ్వర్యంలో మంగళవారం వరల్డ్ క్యాన్సర్? డే నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాన్సర్? బారినపడి కోలుకున్నవేల్పూర్ మండలం పడగల్ మాజీ ఎంపీటీసీ వెలమల గంగామణిని సన్మానించారు. క్యాన్సర్? బాధితులు ధైర్యం కోల్పోవద్దని ఆమె సూచించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పృథ్వీరాజ్, కోశాధికారి నారాయణ గౌడ్, చెన్న రవి, విజయానంద్, కార్యదర్శి సురేష్ కుమార్, దయశీల్, పుణ్యరాజ్, రామాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి అంజి రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించాలని

(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట ఫిబ్రవరి 04)సంగారెడ్డి జిల్లా సదాశివపేట్ పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న సి. అంజిరెడ్డి గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలోసంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, రాజేశ్వరరావు దేశ్పాండే జిల్లా జనరల్ సెక్రటరీలు ఓదేల మాణిక్ రావు రాజశేఖర్ రెడ్డి పట్టణ మండల అధ్యక్షురాలు ఓదెల రాజేశ్వరి కర్ణం ఆదిత్య జిల్లా కౌన్సిల్ సభ్యులు కే.శ్రీనివాస్ సుధాకర్ దర్జీ కోవూరు సంగమేశ్వ తోట చంద్రశేఖర్ రాజ్ వుశన్న గారి శ్రీశైలం గొర్లిల శివలింగం భవాని ప్రసాద్ యాదవ్ మోహన్ రెడ్డి హరీష్ శ్రీకాంత్ భరత్ కాశీనాథ్ ప్రసాద్ సుభాష్



మధు,శ్రీకాంత్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించిన ప్రణవ్





**- నిరుపయోగంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు.**
**- ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన బిఆర్ఎస్ పార్టీ.**
**- కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం.**

హుజురాబాద్ ఫిబ్రవరి 04 (తెలంగాణ పత్రిక)హుజురాబాద్ పట్టణంలోని 2వ వార్డు గణేష్ నగర్ లో గల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ పరిశీలించారు. హుజురాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా పూర్తైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను గుంట భూమి లేని అర్హులైన నిరుపేద లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని తెలిపారు.వందల కోట్లుఖర్చుచేసికట్టినఇళ్ళునిరుపయోగంగామిగిల్చారని,ప్రజాధనాన్ని బీఆర్ఎస్ దుర్వినియోగం చేసిందని మండిపడ్డారు.ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో కూడా కౌశిక్ రెడ్డి పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇళ్ల రిపేర్ల గురించి త్వరలోనే గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కు సమస్యను వివరించి నిధులు తేవడానికి కృషి చేస్తానని తెలిపారు.కంద్ర బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం.కేంద్ర ప్రభుత్వం,ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేశారనీ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ అన్నారు.కరీంనగర్ ఎంపీగా,కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ కరీంనగర్ ు అభివృద్ధికికేంద్రబడ్జెట్లోనిధులుతేవడంలోవిఫలమయ్యారని,రాష్ట్రం నుండి ఎనమిది మంది ఎంపిలు,ఇద్దరు కేంద్ర మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్రానికి రావాల్సిన నిధులు తేలేదని అన్నారు.హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని జమ్మికుంట రైల్వే స్టేషన్ అభివృద్ధికి పదేళ్లుగా సహకరించలేదని,కమలాపూర్ మండల పరిధిలోని ఉప్పల్ రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జికి ఈ బడ్జెట్ లో కూడా మొండి చెయ్యి చూపించారని, ప్రజల అవసరాలను తీర్చడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు.గతంలో 2009 లో ఎంపీగా పొన్నం ప్రభాకర్ చేసిన అభివృద్ధి పనులే ఇప్పటికీ సాక్ష్యాలుగా ఉన్నాయని అన్నారు.మరోవైపు గతంలో హుజురాబాద్ నుండి ప్రాతినిధ్యం వహించిన ఈటెల కూడా ఉప్పల్ రైల్వే పనులకు సహకరించకపోవడం అన్యాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ పై కేసు అక్రమం తీవ్రంగ దీన్ని కండిస్తున్నాం...

**-ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్**
**-మంచిర్యాల జిల్లా అధ్యక్షులు**
**- నక్క రాజన్న.**



భీమారం ఫిబ్రవరి 4(తెలంగాణ పత్రిక ):సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామపంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటస్వామి పై పెట్టిన అక్రమ కేసు వెనకకు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు విధులు బహిష్కరించి ధర్నాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఫీల్డ్ అసిస్టెంట్ ఐ ఎన్ టి యు సి యూనియన్జిల్లా అధ్యక్షులు నక్క రాజన్న ఈ సందర్భంగా నక్క రాజన్న మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా గోవర్ధనగిరి గ్రామంలో ఉపాధి హామీ పథకం పనుల్లో భాగంగా ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటస్వామి పని ప్రదేశం కు వెళ్లి కూలీల హాజరు నమోదు చేసుకొని కూలీలకు తగు జాగ్రత్తలు చెప్పి ఒక ఫీల్డ్ అసిస్టెంట్ కు రెండు గ్రామపంచాయతీలు ఉండడం వలన మరొక గ్రామ పంచాయతీకి హాజరు తీసుకోవడానికి వెళ్లడం జరిగింది. అదే క్రమంలో అక్కడ మట్టి పనులు చేస్తున్న కూలీలు త్రవ్వడానికి గట్టిగా వస్తుందని నీళ్లు పోసి పనిచేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు బండారాలు మీద పడి తల్లి కూతుర్లు మరణించడం జరిగింది.ఫీల్డ్ అసిస్టెంట్ అక్కడ ఉన్న కూలీలకు బండ రాళ్లు మీద పడుతాయి అక్కడ పనులు చేయకండి అని చెప్పిన గాని ఫీల్డ్ అసిస్టెంట్ ఉన్నంతసేపు అక్కడ చేయకుండా ఉండి ఫీల్డ్ అసిస్టెంట్ మరొక గ్రామ పంచాయతీకి వెళ్లిన తర్వాత అక్కడ పని చేయడం వలన ప్రమాదవశాత్తు తల్లి కూతుర్లు బండారాలు మీద పడి మరణించడం జరిగింది.దానికి ఫీల్డ్ అసిస్టెంట్ కారణమని కేసు నమోదు చేయడం అన్యాయమని గ్రామ పంచాయతీ తీర్మానం ఇచ్చిన కార్యదర్శిని వర్క్ ఎస్టిమేషన్ వేసిన అధికారులను సాంక్షన్ ఇచ్చిన అధికారులను ప్రక్కన పెట్టి ఫీల్డ్ అసిస్టెంట్ పై కేసు నమోదు చేయడం కరెక్ట్ కాదు ఫీల్డ్ అసిస్టెంట్ ఒక గ్రామ పంచాయతీకి ఒక్కరే ఉండాలి కానీ కొన్ని చోట్ల ఒక ఫీల్డ్ అసిస్టెంట్ మూడు నాలుగు గ్రామ పంచాయతీలకు వెళ్లాల్సిన అవసరం వస్తుందని మరి అలాంటి అప్పుడు ఫీల్డ్ అసిస్టెంట్ పై ఏ విధంగా కేసు పెడతారని ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ సంఘాలు అన్నారు.చనిపోయిన తల్లి కూతుర్ల కుటుంబానికి తక్షణమే గవర్నమెంట్ ఆదుకొని గవర్నమెంట్ నుండి వచ్చే ఇన్సూరెన్స్ కాకుండా మరికొంత హార్థిక సాయం చేసి ఆదుకోవాలి అదేవిధంగా ఫీల్డ్ అసిస్టెంట్

# రైతులు, పేదలు, మధ్యతరగతి, వేతన జీవులకు ఊరట కలిగించిన బడ్జెట్....

**- అసెంబ్లీ కన్వీనర్ వరగంతం సాయిబాబా,**
**బీజేపీ మండల అధ్యక్షులు బక్క వెంకటేష్ గౌడ్**
**- ప్రధాని మోడీ ఆర్థిక మంత్రి సీతారామన్ చిత్రపటాలకు పాలాభిషేకం**

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 04, (తెలంగాణ పత్రిక): కేంద్ర ప్రభుత్వం ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా ఉన్నదని, ఈ బడ్జెట్ రైతులకు, పేదలకు, మధ్యతరగతి వేతన జీవులకు ఊరట కలిగించిందని అసెంబ్లీ కన్వీనర్ వరగంతం సాయిబాబా బీజేపీ మనోహరాబాద్ మండల అధ్యక్షులు బక్క వెంకటేష్ గౌడ్ లు పేర్కొన్నారు. బడ్జెట్ జనరంజక బడ్జెట్ అని ప్రశంసించారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలసీతారామన్ల చిత్ర పటానికి మనోహరాబాద్ మండల కేంద్రంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా మధ్యతరగతి వేతన జీవులకు దేశ చరిత్రలో ఎన్నడు లేని విధంగా ఒకే సారి 7లక్షల నుంచి 12 లక్షల వరకు, ఇంటి అద్దెలపై వచ్చే ఆదాయం 2.40 లక్షల నుంచి 6లక్షల వరకు పన్ను మినహాయింపు



ఇచ్చి పెద్ద ఊరట ఇచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్ల పోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కుమ్మరి నరేంద్ర చారి, మాజీ సర్పంచ్ సందా ఐలయ్య, ఆంజనేయులు, నాయకులు కొల్తూరి నరేష్ గౌడ్, కొత్తూరు మల్లేష్, బాలకృష్ణ, రాజు, ఎర్రోళ్ల కృష్ణ, నాగేందర్, తలారి రమేష్, ఏమ నాగరాజు, రఘురాంరెడ్డి, కిరణ్ కుమార్, రాజేష్ గౌడ్, దుర్గేష్, రీతిష్, నారంరాజు, సత్యనారాయణ, ప్రవీణ్ యాదవ్, వెంకటేష్ చల్ల నరేందర్, కళ్లెం యాదగిరి, వెంకటేష్, పరుం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# శానిటేషన్ లో ఆశాల పాత్ర కీలకం





**- డిఎం%డ%హెచ్ఓ మురళీధర్.**
**-రోగుల బెడ్లు న వద్దకు వెళ్లి ఆరోగ్యం పై ఆరా..**

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి ఫిబ్రవరి 4: శానిటేషన్ నిర్వహణలో ఆశాల పాత్ర కీలకమైనదని డిఎం అండ్ హెచ్ఓ గుండాల మురళీధర్ కొనియాడారు. ఆశాడే పురస్కరించుకొని ఆయన స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం సందర్శించారు.ఈ సందర్భంగాఆయనఆశలకుశుభాభినందనలుతెలిపారు.అనంతరం ఆయన స్థానిక మెడికల్ ఆఫీసర్ డా.సురేష్ తో కలిసి అన్ని నేషనల్,స్టేట్హెల్త్ప్రోగ్రామ్స్మీదరివ్యూనిర్వహించారు.రోగులబెడ్లవద్ద కువెళ్లివారిఆరోగ్యపైఅడిగితెలుసుకున్నారు.రికార్డులను,రిపోర్టులనుప రిశీలించారు.సిబ్బందికి తగిన సూచనలిస్తూ ప్రభుత్వ హాస్పిటల్ లో సాధారణ కాన్పులు పెంచాలని,ప్రస్తుత సీజన్ వ్యాధులకు,వచ్చే వేసవికాలంలో కావలసిన మందులు, ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచుకోవాల్సిందిగా ఆదేశించారు కార్యక్రమంలో ఇంచార్జ్ డిపిహెచ్ఎన్ఓ కావేటి మంగమ్మ, హెచ్వి కృష్ణకుమారి,నర్సింగ్ ఆఫీసర్ హరిత,ఎఎన్ఎంలు ఆశా లు పాల్గొన్నారు.

# కాటమయ్య రక్షణ కీట్లతో గీతన్నలకు మేలు

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 4 దండేపల్లి దండేపల్లి కాటమయ్య రక్షణ కీట్లతో గీతన్నలకు ఎంతో మేలు జరుగుతుందని మంచిర్యాల అడిషనల్ కలెక్టర్ మోతీలాల్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం గీత కార్మికులకు అందిస్తున్న కాటమయ్య రక్షణ కీట్లపై దండేపల్లి మండలం నర్సాపూర్ గ్రామంలోనంబాల,నాగసముద్రం,నర్సాపూర్, కన్నేపెల్లి గీత కార్మికులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ హజరై మాట్లాడుతూ కాటమయ్య కీట్లతో గీతకార్మికులకు ఎలాంటి అపాయం జరగకుండా ఉండేందుకు ప్రభుత్వం మేదావులతో చర్చించి,పలు రాష్ట్రాలలోని కీట్లను పరిశీలించారని వివరించారు. గీతకార్మికులు అకాశనంటే తాటి చెట్లు నిత్యం ఎక్కుతుంటారని ప్రమాదాల భారీన పడితే వారి కుటుంబాలు రోడ్డున పడుతాయనే మంచి ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కీట్లను తీసుకురావడం జరిగిందని వీటిని గీత వృత్తిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



కాటమయ్య రక్షణ కీట్ల రాష్ట్ర కోఅర్డినేటర్ వెంకటేశం అధ్వర్యంలో కార్మికులకు శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ జిల్లా అధికారి అజ్మీర పురుషోత్తమం నాయక్,అబ్కారి సిఐ సమ్మయ్య,ఎస్సై మౌనిక,గౌడ సంఘం మండల అధ్యక్షుడు బండి రవి గౌడ్,వివిధ గ్రామాల గీత కార్మికులు పాల్గొన్నారు,

# రెండవ సారి డాక్టరెట్ అందుకున్న డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్





**-హర్యానా గవర్నర్ బండారు దత్తత్రేయ చేతుల మీదుగా**

భీమారం ఫిబ్రవరి 4(తెలంగాణ పత్రిక ): హైదరాబాద్ రాంనగర్ లో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర సలహాదారు ,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో హర్యానా గవర్నర్ బండార్ దత్తాత్రేయ చేతుల మీదుగా గ్లోబల్ అసోసియేషన్ జర్మనీ పీష్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ రెండవసారి డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ కు మెడల్స్ వేస్తూ సర్టిఫికెట్ అందించి గవర్నర్ దత్తాత్రేయ. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ సామాజిక సేవలో సౌత్ ఇండియా పాండిచ్చేరి పట్టణం షాన్బాగ్ హోటల్లో ఆగస్టు 24 న అందుకోవడం జరిగింది .అని గత కొన్ని సంవత్సరాలుగా సామాజిక సేవలో నిరుపేదలకు వృద్ధులకు అనాధలకు సేవలు చేస్తున్నటువంటి డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ కరోనా విపత్కర పరిస్థితిల్లో ఆదుకొని రెక్కాడితే డొక్కాడని నిరుపేదలకు దాదాపు 10 వేల మందికి పైగా నిత్యవసర సరుకులు మాస్టర్స్ హోమియో సాయి వైకుంఠ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రవికిరణ్ యాదవ్ ద్వారా ఉచిత 15వేల మందికి ఉచిత హోమియో మందులు పంపిణీ చేశారు .మరియు దాతల సహాయంతో వృద్ధులకు దుప్పట్ల పంపిణీ హై క్యాంపులు మెడికల్ క్యాంపులు అనాథ పిల్లలకు అన్నదాన కార్యక్రమాలు లాంటి ఎన్నో సేవలు చేసిన డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ గొప్ప వ్యక్తి అని అన్నారు. ఇంకా మరెన్నో సేవలు చేసి సామాజిక సేవలో ముందుకు పోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జాతీయ బిసి కౌన్సిల్ నెంబర్ సంజన వేణి మహేంద్ర ,ఫోరం సంఘం వ్యవస్థాపకులు సౌధాని భూమాన్న యాదవ్, బిసి సంక్షేమ సంఘం యూత్ అధ్యక్షులు అందేలా కుమార్ యాదవ్ ,బెల్లంపల్లి నియోజకవర్గ తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం అధ్యక్షులు బోయిన తిరుపతి యాదవ్ ,మంచిర్యాల జిల్లా నాయకులు పాయవేణి మల్లేష్ యాదవ్ , మరియు యాదవసంఘం నాయకులు పాల్గొన్నారు.

# నేడు గజ్వేల్ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 04, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)లో రసాయన శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో బుధవారం జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నికత్ అంజుమ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో సదాశివపేట కి చెందిన ఎవరెస్టు ఆర్గానిక్స్ లిమిటెడ్ సంస్థ వారు పాల్గొననున్నట్లు ఆమె పేర్కొన్నారు. వారి సంస్థలో



ట్రైనీ తదితర ఉద్యోగాలకు ఖాళీలు ఉన్నాయని, ఇంటర్ డిగ్రీ ఉత్తీర్ణులైన ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ సర్టిఫికెట్స్, రెజ్యూమ్ (బయోడేటా) లతో కళాశాలలో జరిగే జాబ్ మేళాలో పాల్గొనాలని నికత్ అంజుమ్ కోరారు. పూర్తి వివరాల కోసం 93815 57831 సెల్ నెంబర్లో సంప్రదించాలని ఆమె తెలియజేశారు.

# కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు నోటీసులు

**- కాంగ్రెస్ లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలు**
**- వివరణ ఇవ్వాలంటూ నోటీసులు జారీ చేసిన అసెంబ్లీ కార్యదర్శి**

కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు శాసనసభ కార్యదర్శి నరసింహాచార్యులు నోటీసులు జారీ చేశారు. లిఖితపూర్వకంగా వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ నోటీసులు పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు అందాయి. అయితే, వివరణ ఇచ్చేందుకు తమకు సమయం కావాలని ఎమ్మెల్యేలు కోరారు. మొత్తం 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిలో కడియం శ్రీహరి, దానం నాగేందర్, కాలే యాదయ్య, ప్రకాశ్ గౌడ్, గూడెం మహిపాల్ రెడ్డి, పోచారం శ్రీనివాసరెడ్డి, తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అరికెపూడి గాంధీ, సంజయ్ కుమార్ ఉన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అసెంబ్లీ స్పీకర్ కు బీఆర్ఎస్ ఫిర్యాదు చేసింది. అయితే స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో హైకోర్టు, సుప్రీంకోర్టును బీఆర్ఎస్ నేతలు ఆశ్రయించారు.

# డిగ్రీ కాలేజ్ కోసం విద్యార్థుల బాధలు

## మృతురాలి కుటుంబానికి డిఎన్ఆర్ ఆర్థిక చేయూత



ఊరుకొండ ఫిబ్రవరి 04 (తెలంగాణ పత్రిక)నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండల కేంద్రానికి చెందిన పోలె సుగుణమ్మ అనారోగ్యంతో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి (డిఎన్ఆర్) మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ద్వారా రూ.5000/-ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఊర్కొండ పట్టణ అధ్యక్షుడు అరిఫ్, సేవదళ్ మండల అధ్యక్షుడు పోలె గణేష్ నాయకులు రాములు, రమేష్, ఖాజా, లక్ష్మయ్య, జంగయ్య, ఆశీర్వాదం,మరియు ముక్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### -ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోసం విద్యార్థుల నిరీక్షణ
### - చదువు'కొనే' స్థోమత లేక ఇంటర్ తో ఆపేయడమేనా

ముస్తాబాద్, ఫిబ్రవరి 04 తెలంగాణ పత్రిక) ముస్తాబాద్ మండలంలో డిగ్రీ కళాశాల లేకపోవడంతో అనేకమంది పేద విద్యార్థులు ఇంటర్తోనే చదువును ఆపేస్తున్నారు.ఉన్నత విద్యకు దూరం అవుతున్నారు. పట్టణ ప్రాంతాలకు దూరంగా ఉన్న మండలాల్లో డిగ్రీ కళాశాలలను నెలకొల్పమని ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులకు పోస్ట్ కార్డులతో, కరపత్రాలతో ,బ్యానర్లతో నిరసనలు తెలిపినప్పటికీ అధికారులు స్పందించకపోవడంతో అనేకమంది విద్యారులు డిగ్రీ చదువు'కొన'లేక ఇంటర్తోనే ముగించేస్తున్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన తల్లి దండ్రులు కష్టపడి ఇంటర్ వరకు చదివించినా అందుబాటులో డిగ్రీ కళాశాల లేకపోవడంతో అక్కడి వరకే చదువును ఆపివేయిస్తున్నారు. ఇంటర్ తర్వాత చదువుకోవాలని ఉన్నా అందుబాటులో కళాశాల లేకపోవడంతో పట్టణ ప్రాంతాలకు వెళ్లలేక ఇంటికే పరిమితమవుతున్నారు. కాస్త ఆర్థికంగా ఉన్న విద్యార్థులు పట్టణ ప్రాంతాలైన సిద్దిపేట, సిరిసిల్ల, కామారెడ్డి, దుబ్బాక ,హైదరాబాద్ ప్రాంతాలకు వెళ్లి చదువుతున్నారు. ముస్తాబాద్ మండల




కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అనేక సంఖ్యలో విద్యార్థులు పరీక్షలు రాసి ఇంటర్లో ఉత్తీర్ణుల య్యారు. వీరంతా డిగ్రీలో చేరేందుకు ఆసక్తి ఉందంటూ తమ అభి ప్రాయాలను వ్యక్తపరుస్తున్నారు. మండలంలో 16 గ్రామపంచా యతీల్లోని గ్రామాల వారు మండల కేంద్రానికి చేరుకోవాలంటే సరైన సదుపాయాలు లేవు. ఇక పట్టణాలకు వెళ్లి చదువుకోవాలంటే ఇబ్బంది అవుతుందంటూ విద్యార్థులు వాపోతున్నారు. ఇటువంటి చోట డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే పేద,గిరిజన విద్యార్థులకు ఎంతగానో మేలు చేకూరే అవకాశం ఉంటుంది. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కొందరు విద్యార్థులు వివిధ ప్రాంతాల్లో చదువును కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా బాలికలు మాత్రం చదువును ఇంటర్తోనే ఆపేస్తున్నారు. ఆర్థిక స్థోమత లేని తల్లిదండ్రులు పట్టణప్రాంతాల్లో బాలికలను చదివించలేక ఇంటి వద్దనే ఉంచుతున్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో బాలికలు ఉన్నత విద్యకు దూరం అవుతున్నారు. చదువుకోవాలన్న ఆసక్తి ఉన్నప్పటికీ ఆర్థిక పరిస్థితుల కారణంగా చదువుకు దూరం అవుతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోకపోవడంతోనే గ్రామాల్లో బాలికలు చదువుకు దూరం అవుతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సాధన కమిటీ చైర్మన్ చింతోజు బాలయ్య డిమాండ్ చేస్తున్నారు. పల్లె సత్యం మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో ఉన్నత విద్యను ప్రోత్సహిస్తే గ్రామీణ ప్రాంతాల్లో విద్యాకుసుమాలు వికసించే అవకాశాలు ఉన్నాయి. అయితే పాలకులు పలుసార్లు విన్నవించుకున్న ఉన్నత విద్య పట్ల ఆచరణలో అమలు చేయడం లేదని అన్నారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతూనే ఉన్నారు. మారుమూల మండలమైన ముస్తాబాదులో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసినట్లయితే మండలాలతో పాటు పలు గ్రామాల వారికి సౌకర్యంగా ఉంటుందన్న అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, పాలకులు స్పందించి డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషిచేసి పేద విద్యార్థులకు ఉన్నత చదువులు అందించాలంటూ కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ పిల్లలు, పల్లె సత్యం , చింతాజ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు లిస్ట్ పై మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో సమావేశం



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి,04)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తేదీ: 04.02.2025 మంగళవారం రోజున ఉదయం 11. 00 గంటలకు స్థానిక మండల ప్రజా పరిషత్ బోయినిపల్లి కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల మండల స్థాయి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శులతో ఓటర్ లిస్టు ప్రచురణాలపైన మండల పరిషత్ అభివృద్ధి అధికారి మం. ప్ర. ప. బోయినిపల్లి అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేసి పలు సూచనలు చేయడం జరిగింది .ఇట్టి కార్యక్రమములో ఏ శ్రీధర్, మండల పంచాయితీ అధికారి,పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ...

### -గీత కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

పాలకుర్తి ఫిబ్రవరి4(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలోని గౌడ సంఘం ఆఫీసులో ఈ రోజు చింత కింది గౌడ సంఘం అధ్యక్షులు కమ్మగాని పరుశరాములు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘము జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య పాల్గొనికల్లుగీతకార్మికసంఘం2025నూతనక్యాలెండర్ఆవిష్కరించార ు.అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్లో ఉన్న ఎక్స్ గ్రేషియాలకు నిధులు కేటాయించి బాధ్యత కుటుంబాలకు అందించాలని, వృత్తిలో విపరీతమైన ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ బ్రతుకుతెరువు కోసం ధైర్యం చేసి వృత్తిని కొనసాగిస్తున్నాము. గత టిఆర్ఎస్ ప్రభుత్వం కంటే మెరుగైన విధానాలు కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తుందేమో అని సంక్షేమ పథకాల ద్వారా సహకరిస్తుందేమో అని ఆశగా ఎదురు చూశాం. ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన వాటిని అమలు చేస్తారని అనుకున్నాం. 2024 అక్టోబర్ 18న రాష్ట్రస్థాయి సదస్సు హైదరాబాదులో జరిపి కాంగ్రెస్ ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ 22 డిమాండ్స్ ను రూపొందించి ప్రభుత్వానికి అందజేశాము.కానీ ఏ ఒక్కటి పరిష్కారం కాలేదు.వృత్తిలో ప్రమాదాలను నివారించడానికి కాటమయ్య రక్షణ కవచం పేరుతో సేఫ్టీ కిట్టును ప్రభుత్వం ఇస్తుంది అందుకు ధన్యవాదాలు కానీ ఇవి చాలా పరిమితంగా ఇస్తున్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే సభ్యత్వం కలిగిన వాళ్లు రాష్ట్రంలో 2 లక్షల 50 వేల మంది ఉంటే 10 వేల మందికి మాత్రమే పంపిణీ చేశారు. జనగామ జిల్లాలో 10,500 మంది సభ్యత్వం వాళ్లు ఉంటే కేవలం 600 మందికి మాత్రమే ఇచ్చారు. కొన్ని గ్రామాల వారికి ఇంకా రాలేదు. వచ్చిన గ్రామాలలో రెండు మూడు మాత్రమే ఇచ్చారు. మిగతా వాళ్లంతా ఎప్పుడు ఇస్తారా అని ఎదురుచూస్తున్నారు.ఏడాది కాలంలో చనిపోయిన వారి కుటుంబాలకు, వికలాంగులైన వారికి ప్రభుత్వం ఇవ్వాల్సిన ఎక్స్గ్రేషియా 7 కోట్ల 90 లక్షల రూపాయలు ఇప్పటివరకు బాధితులకు అందలేదు. ఎన్నికల ప్రణాళికలో నెల రోజుల లోపు ఎక్స్గ్రేషియా చెల్లిస్తామని, 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచుతామన్నారు. అన్నమాట ప్రకారం అమలు చేయాలి.హైదరాబాదు నెక్లెస్ రోడ్ లోని నీరా కేఫ్ ని టూరిజం శాఖ నుండి తొలగించి టాడి కార్పొరేషన్ కు అప్పగించినట్లయితే దీని ద్వారా వచ్చే లాభాలను గీత కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయవచ్చు. 50 సంవత్సరాలు నిండిన గీత కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న రెండు వేల పెన్షన్ ను చేయూత పథకం ద్వారా నాలుగు వేల రూపాయలకు పెంచుతామని ఎన్నికల ప్రణాళికలో ప్రకటించారు. ఇంకా ఇది ఆచరణ రూపం దాల్చలేదు. వృత్తిలో ప్రమాదాలు జరిగిన వారికి టాడి కార్పొరేషన్ నుండి ఇస్తున్న తక్షణ



సహాయం దహన సంస్కారాల కొరకు 25,000లు, దెబ్బలు తగిలిన వారికి 15,000 బడ్జెట్ లేదనే పేరుతో నిలిపివేశారు. దీనిని కొనసాగించాలి. గత ప్రభుత్వం గీత కార్మికులకు ద్విచక్ర వాహనాలు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని తమ ప్రభుత్వం అందరికీ ఇస్తుందని చెప్పారు. ఇవి ఏవి కూడా అమలు కాలేదు.ప్రభుత్వం వెంటనే స్పందించి ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని, జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు నామకరణ చేయాలనికోరుతున్నాం.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కమ్మగాని నాగన్న, కమ్మగాని రమేష్, జనగాం జిల్లా కేజీ కేస్ సభ్యులు కమ్మగాని శ్రీకాంత్, కమ్మగాని సారయ్య, బండి మదర్, కమ్మగాని వెంకటేష్, దేవేంద్రం, కమ్మగాని రోడ్డు మీది కొమురయ్య, కమ్మగాని రామ్మూర్తి, వడ్లకొండ యాదగిరి, తదితరులు పాల్గొన్నారు..

## గురుకుల ప్రవేశానికి ఈ నెల 6 చివరి తేది

### -సైనిక్ స్కూల్ డైరెక్టర్ కల్నల్ కె సి రావు, ప్రిన్సిపాల్ జి కాళహస్తి

చొప్పదండి, తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 04. సంక్షేమ గురుకులాలు విద్యా వికాసానికి కల్పతరువులు. పేదింటి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నాయి. నాణ్యమైన విద్య, సన్న బియ్యంతో భోజనం, ఉచిత యూనిఫామ్స్, బెడ్ షీట్స్, పుస్తకాలు,నోట్ బుక్స్ తో పాటు క్రీడా సాంస్కృతిక రంగాల్లో శిక్షణ, ఆరవ తరగతి నుండే విద్యార్థులకు క్రమశిక్షణ తో పాటు దేశభక్తిని నేర్పుతూ చదువునందించే పాఠశాల.... కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ పాఠశాల




రుక్మాపూర్ లో 2025-26 విద్యా సంవత్సరానికి అన్ని కులాల నుండి ఐదవ తరగతి (ఈ విద్యా సంవత్సరం) చదువుతున్న విద్యార్థులు ఆరో తరగతి ప్రవేశ పరీక్ష వ్రాయడానికి దరఖాస్తు చేసుకొనవచ్చును.ప్రవేశ పరీక్షలో ఎన్నికైన విద్యార్థులకు మెడికల్ టెస్ట్ మరియు ఫిసికల్ టెస్ట్ లలో అర్హత సాధించిన వారికి అడ్మిషన్ లభించును.దరఖాస్తు చేసుకునే విద్యార్థులకు ఈ నెల 6వ తేదీ వరకు గడువు పొడిగించిన్నట్లు సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి శ్రీమతి అలగు వర్షిణి తెలిపారు. పొడిగించిన గడువును సద్వినియోగం చేసుకోగలరని పాఠశాల డైరెక్టర్ కల్నల్ కె. సి. రావు, ప్రిన్సిపాల్ జి. కాళహస్తి తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఎస్ఐ శ్వేత,బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ నరేష్ ఇద్దరు మృతి

జగిత్యాల ఫిబ్రవరి 4(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):గొల్లపల్లి మండలం చిల్వకోడూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో, డీసీఆర్బీ ఎస్ఐ శ్వేత మరియు ద్విచక్రవాహనంపై ఉన్న మల్యాల మండల కొండగట్టు చెందిన నరేష్ ప్రాణాలు కోల్పోయారు. మృతుడు మంచిర్యాల జిల్లా ఎక్కడ లక్షెట్టిపేట్ పట్టణంలోని డి బి.ఎస్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ధర్మారం మండలం అరుణకొండ నుండి జగిత్యాలకు వస్తున్న ఎస్ఐ శ్వేత, ముందుగా వస్తున్న ద్విచక్రవాహనాన్ని అతి వేగంతో ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ఇద్దరూ మరణించారు. ప్రమాదం జరిగిన తర్వాత, కారు రోడ్డుకు కిందికి దూసుకెళ్లింది.తన విధులకు అత్యంత నిబద్ధతతో పనిచేసిన ఎస్ఐ శ్వేత, గతంలో కోరుట్ల, వెల్గటూరు, కథలాపూర్, పెగడపల్లి ప్రాంతాలలో ఎస్ఐగా పనిచేశారు. ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్ఐ శ్వేత మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించగా ఆమె కుటుంబ సభ్యులను ఎస్పీ అశోక్ కుమార్ పరామర్శించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ఎస్ఐ శ్వేత మృతి



చాలా బాధాకరమని తెలిపారు.ఎస్ఐ మృతి పట్ల పోలీస్ అధికారులు సంతాపం తెలియజేశారు.

## కేంద్ర బడ్జెట్ అంకెల గారడి లాగా ఉంది

### -గజ్వేల్ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బాలయ్యగారి రాజుగౌడ్

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 04, (తెలంగాణ పత్రిక):కంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడీ లాగా ఉందని గజ్వేల్ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బాలయ్య గారి రాజుగౌడ్ విమర్శించారు. కేంద్ర బడ్జెట్ రైలుకు అనేక ఇంజన్లు ఉన్నాయని, దీంతో అది కాస్త పట్టాలు తప్పిందని రాజుగౌడ్ అన్నారు. దేశంలో ద్రవ్యోల్బణం, పేదరికం, నిరుద్యోగం వంటి తీవ్రమైన సమస్యలు ఉండటంతో పాటు రోడ్లు, నీరు వంటి ప్రాథమిక సౌకర్యాలు లేక ఎంతోమంది ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. నిరుద్యోగులు, మహిళలు ఇలా అన్ని రంగాల వారికి మరోసారి కేంద్ర బీజేపీ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. కేవలం బీహార్ రాష్ట్రంలో ఎన్నికలు ఉన్నందున ఆ రాష్ట్రానికి బడ్జెట్లో పెద్దపీట వేయడం కచ్చితంగా రాజకీయ ప్రయోజనాల కోసమేనని ఆరోపించారు. సిద్దిపేట జిల్లాలో రైలు రోడ్ల నిర్మాణానికి ఉపాధి రంగాల ఏర్పాటు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా ప్రజలను మోసం చేసిందని అన్నారు.



దేశంలో అధిక జనాభా కలిగి ప్రజలు చాలా ఇబ్బందుల్లో ఉన్నారని కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెడితే తమ జీవితాల్లో వెలుగులు నింపుతాయనుకుంటే బీజేపీ ప్రభుత్వం ప్రజలను మళ్లీ చీకట్లోకి నెట్టేలా బడ్జెట్ ఉందని అన్నారు. ఎన్నడూ లేనిది వ్యవసాయ రంగాలపై రైతులపై కేంద్ర ప్రభుత్వం మొసలి కన్నీరు కారుస్తున్నదని అన్నారు. ఈ బడ్జెట్ పేదలను విస్మరించి, సంపన్నులకు కొమ్ముకాసేలా ఉందని అన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

మందమర్రి టౌన్ ఫిబ్రవరి 0 4 (తెలంగాణ పత్రిక)మందమర్రి పట్టణం యాపల్ ఏరియాలో గల జాతీయ రహదారిపై తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా, మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్, మరియు స్థానిక ఎస్సై జాతీయ రహదారి అధికారులతో కలిసి సమీక్ష జరిపి, రోడ్డు ప్రమాదాలు జరగడానికి గల కారణాలు గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలో భాగంగా జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న రైలింగ్స్ పూర్తిగా మూసివేయడం జరిగింది. గతం సంవత్సరంలో ఈ రైలింగ్స్ సందుల గుండా ప్రజలు రోడ్డు దాటడం వలన,ఇతర కారణాల వలన ప్రమాదాలు జరిగి నలుగురు మరణించినారు, అదేవిధంగా ఇద్దరు తీవ్రంగా



గాయపడ్డారు.

## పోగొట్టుకున్న ఫోన్ల అప్పగింత....

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04నగరంలోని ఆరో టౌన్? పోలీస్? స్టేషన్? పరిధిలో పలువురు పోగొట్టుకున్న ఫోన్లన రికవరీ చేసినట్లు పోలీసులు తెలిపారు. సీఈఐఆర్? పోర్టల్? ద్వారా ఫోన్లను రికవరీ చేసి మంగళవారం బాధితులకు అందజేశారు. ఫోన్లు పట్టుకోవడంలో ప్రత్యేకంగా కృషి చేసిన కానిస్టేబుల్? యాస్మిన్?ను ఉన్నతాధికారులు అభినందించారు.



## వైభవంగా రథసప్తమి వేడుకలు



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04 రథసప్తమి వేడుకలను మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలోని నీలకంఠేశ్వరాలయం కిటకిటలాడింది. ఉదయం నుంచి ఆలయం వద్ద భక్తులు బారులు తీరారు. పండితులు స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే సాయంత్రం నిర్వహించనున్న రథయాత్ర కోసం అలంకరణ చేశారు.

## అన్నదానం మహాదానం



**-యువజన కాంగ్రెస్ నాయకులు ఉప్పల ప్రవీణ్**

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 04, (తెలంగాణ పత్రిక): అన్నదానం మహాదానమని యువజన కాంగ్రెస్ నాయకులు ఉప్పల ప్రవీణ్ అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద కొండపోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్, ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ పట్టణ ఉపాధ్యక్షులు అయిత సత్యనారాయణ సౌజన్యంతో పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన యువజన కాంగ్రెస్ నాయకులు ఉప్పల ప్రవీణ్ మాట్లాడుతూ అన్నదానం మహాదానమని గత మూడు సంవత్సరాలుగా ప్రతి మంగళవారం పులిహోర పంపిణీ కార్యక్రమం చేపట్టిన హనుమాన్ భక్తబృందం నోముల మహేందర్ ను అభినందించారు. అయిత సత్యనారాయణ సౌజన్యంతో పులిహోర పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్కరూ దైవభక్తి, సేవా భావం కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు మల్యాల భద్రయ్య, నోముల మహేందర్, కైలాస ప్రశాంత్, సంతోష్, దుబాకుంట లక్ష్మణ్, మల్యాల వెంకటేశం, శ్రీహరి, విజయ్, రాములు, ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రంప్ కు అదిరిపోయే కౌంటర్ ఇచ్చిన చైనా



**- రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ట్రంప్**
**- వివిధ దేశాలపై వాణిజ్య టారిఫ్ ల సవరణ**
**- చైనా నుంచి వచ్చే అన్ని ఉత్పత్తులపై 10 శాతం సుంకం పెంపు**
**- అమెరికా ఉత్పత్తులపై 15 శాతం సుంకం పెంచిన చైనా**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చీ రావడంతోనే వివిధ దేశాలపై వాణిజ్య టారిఫ్ ల సవరణకు పూనుకున్నారు. పలు దేశాలు అమెరికాకు ఎగుమతి చేసే వస్తువులపై భారీగా సుంకాలు విధిస్తూ కార్యనిర్వాహక ఆదేశాలు జారీ చేశారు. ట్రంప్ ముఖ్యంగా చైనాపైనా ఫోకస్ చేశారు. చైనా నుంచి అమెరికాకు వచ్చే అన్ని రకాల ఉత్పత్తులపై 10 శాతం సుంకం విధించారు. తద్వారా డ్రాగన్ కంట్రీతో వాణిజ్య యుద్ధానికి మరోసారి తెరలేపారు. దీనిపై చైనా కూడా దీటుగా స్పందించింది. అమెరికా నుంచి తమ దేశానికి వచ్చే బొగ్గు, ద్రవరూప సహజ వాయువులపై 15 శాతం సుంకం విధిస్తున్నట్టు తాజాగా ప్రకటించింది. అంతేకాకుండా, అమెరికా టెక్ దిగ్గజం గూగుల్ పైనా చైనా విచారణకు ఆదేశించింది. దీనిపై చైనా ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పందించింది. టారిఫ్ లు పెంచుతూ అమెరికా తీసుకుంటున్న ఏక పక్ష నిర్ణయాలు వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ నియమావళిని ఉల్లంఘించడమేనని పేర్కొంది. ఇలాంటి నిర్ణయాలు అమెరికా సమస్యలను పరిష్కరించలేవని... ఇటువంటి వైఖరి చైనా-అమెరికా మధ్య సాధారణ ఆర్థిక, వాణిజ్య సహకారాన్ని బలహీనపరుస్తుందని వివరించింది.

# మున్సిపాలిటీ పరిధిలో ప్రాపర్టీ టాక్స్,వాటర్ టాక్స్ వసూళ్లు చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 04 మంగళవారం మున్సిపాలిటీ కార్యాలయంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి వార్డ్ అధికారులు, బిల్ కలెక్టర్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్ లో ఉన్న ప్రాపర్టీ టాక్స్ వసూలు వేగవంతం చేయాలన్నారు. పన్నులు కట్టని వారికి తక్షణం నోటీసులు ఇవ్వాలని, అంతేకాకుండా పోస్టు ద్వారా నోటీసులు పంపాలని ఆదేశించారు. వాటితో పాటు నీటి కులాయి పన్ను వసూలు కూడా వేగవంతం చేయాలన్నారు. నోటీసులతోపాటు వాట్సాప్ ల ద్వారా మెసేజ్లు కూడా పంపించాలని, సూచించారు. మొండి బకాయిలు ఏవైతే ఉన్నాయో వాటిని ముందుగా వసూలు చేయాలని సూచించారు. నోటీసులు ఇచ్చిన వినని వారి ప్రాపర్టీపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాపర్టీస్ కొత్తగా అస్సెస్మెంట్ చేయాల్సినవి ఏవైనా ఉంటే కమీషనర్ దృష్టికి తీసుకు రావాలన్నారు. టాక్స్ వసూళు ,, అసెస్మెంట్ జనరేట్ చేయడంపై కొత్త వార్డ్ అధికారులకు ట్రైనింగ్ ఇవ్వాలని సూచించారు. ప్రతి రోజు వార్డ్ అధికారులు డోర్ టూ డోర్ వెళ్లి ప్రాపర్టీ, వాటర్ టాక్స్ వసూళ్లు చేయాలన్నారు. వసూళ్లకు ప్రతి రోజు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలన్నారు. ఇంటింటికి వెళ్ళినపుడు రెవిజన్ పిటిషన్స్ కి కూడా అవకాశం ఉందని యజమానులకు తెలియజేయాలనీ సూచించారు. ఈ రెండు నెలల్లో నిర్దేశించిన లక్ష్యం మేరకు ట్యాక్స్ వసూలు చేయాలన్నారు. ప్రాపర్టీ టాక్స్, నీటి కులాయి టాక్స్ వసూలు గురించి మున్సిపాలిటీ వాహనాల ద్వారా మైక్ లో అనౌన్స్మెంట్ కూడా చేయాలన్నారు. వేగంగా నోటీసులు పంపడం పూర్తి చేయాలన్నారు. టాక్స్ వసూళ్ల కోసం బ్లాక్ ల వారీగా ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేయాలన్నారు. కమర్షియల్ వాటిపైన ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. పురపాలక సంఘానికి సంబంధించి అద్దెకిచ్చిన దుకాణాలు ఏమైనా ఉంటే వాటి అద్దెలు కూడా వసూలు చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ కలెక్షన్స్ కూడా పెంచాలని సూచించారు. ఈ విషయంలో సీరియస్ గా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో మునిసిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, మునిసిపల్ అధికారులు, వార్డ్ అధికారులు, బిల్ కలెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నవజాత శిశువుల మరణాలు అరికట్టేందుకు పటిష్ట చర్యలు

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 04 )నవజాత శిశువుల మరణాలను అరికట్టేందుకు తీసుకోవలసిన చర్యలపై కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి మంగళవారం వైద్యశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అదేవిధంగా, 2024 లో జిల్లాలో నవజాత శిశు మరణాలు సంభవించిన నాలుగు కేసులపై సంబంధిత పీహెచ్సీ వైద్యులు, బాధితులతో వెబ్ ఎక్స్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మరణాల గల కారణాలను వైద్యులు తెలపగా, బాధితులతో కూడా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. నాలుగు కేసుల్లోనూ ప్రధానంగా శ్వాస సంబంధిత, నెలలు నిండకముందే జన్మించడం వంటి సమస్యలు ఉన్నట్లు వైద్యులు తెలుపగా, దానికి పరిష్కారానికి కావాల్సిన వెంటిలేటర్స్ సహా ఇతర సామాగ్రిని సమకూర్చేందుకు చర్యలు ప్రారంభించాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ నవజాత శిశువుల మరణాలు సంభవించకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆస్పత్రుల్లో డెలివరీలు చేయడంతోపాటు ఆ తర్వాత శిశువు పరిస్థితులపై కొద్దిరోజులు ఫాలోఅప్ కూడా చేయాలన్నారు. శిశువులకు వైద్య పరీక్షలు చేయడంతో పాటు, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని తల్లిదండ్రులకు సూచించారు. ముఖ్యముగా చిన్నపిల్లలలో పుట్టగానే శ్వాస ఆడక పోవడం,శరీరం ఉష్ణోగ్రతల సక్రమంగా ఉండకపోవడము, పోషకాహారం లోపం వంటి విషయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇటీవల మరణించిన నవజాత శిశువులకు సంబంధించిన నాలుగు కేసుల బాధితులతో మాట్లాడుతూ శిశువు అత్యవసర స్థితిలో ఆసుపత్రికి వెళ్ళినప్పుడు వారికి సరైన విధంగా ఆస్పత్రి సిబ్బంది స్పందించారా లేదా అని అడిగారు. శిశువుకు అతి అవసర పరిస్థితి ఏర్పడి ఆసుపత్రికి వెళ్ళిన సమయంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారా? ఉంటే సరిగానే స్పందించారా? అనే విషయాలను బాధితులతో మాట్లాడి తెలుసుకున్నారు. బాల్యవివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు చర్యలు చేపట్టాలి. జిల్లాలో బాల్యవివాహాలు చోటు చేసుకోకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బాల్యవివాహాలు సంఘటనలు దృష్టికి వస్తే వెంటనే బాధ్యులపై( తల్లితండ్రులు, వివాహాన్ని జరిపించిన వారు) వెంటనే కేసులు నమోదు చేయాలని జిల్లా సంక్షేమ శాఖ పరిధిలోని బాలల సంరక్షణ విభాగానికి ఆదేశించారు. ఈ విషయంలో ఏమాత్రం వెనకాడ వద్దని, తప్పనిసరిగా కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. గత ఏడాది కాలంలో బాల్యవివాహాలకు సంబంధించిన సంఘటనల జాబితా తీసుకుని చర్యలను ప్రారంభించాలన్నారు. సమావేశంలో జిల్లా వైద్యరోగ్య శాఖాధికారి శ్రీనివాసులు, జిటిఏ సుపరిండెంట్ రంగారావు, గైనకాలజీ విభాగ నిపుణులు కిరణ్మయి, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, డి సి పి ఓ రాంబాబు, వైద్యధికారులు సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రామింగ్ అధికారులు, మెడికల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న ఇతర కులాలను దూషించడం సరికాదు

**- తీన్మార్ మల్లన్నకు బీ ఫారం ఇచ్చి గెలిపించుకున్నామన్న మంత్రి**
**- జిల్లాకు మంత్రిగా ఉన్న నేను... పార్టీ అభ్యర్థి ఓడిపోవాలని కోరుకుంటానా? అని ప్రశ్న**
**- వ్యక్తిగతంగా విమర్శిస్తే పట్టించుకోనని, ఒక కులాన్ని దూషించడం సరికాదన్న మంత్రి**



తీన్మార్ మల్లన్న బీసీ సభను ఏర్పాటు చేసి ఇతర కులాలను దూషించడం సరికాదని తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. బీసీ సభలో తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలపై సొంత పార్టీలోని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వేను తప్పుబట్టారు. ఒక సామాజిక వర్గం బీసీలను రాజకీయంగా ఎదగనీయకుండా చేస్తోందని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. గెలుపోటములను నిర్ణయించేది వ్యక్తులు కాదని, ప్రజలని గుర్తించాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో తీన్మార్ మల్లన్న గెలుపు కోసం పని చేశామన్నారు. భారీ ర్యాలీ నిర్వహించి, అన్ని వర్గాలను మెప్పించి అతనిని గెలిపించుకున్నామని మంత్రి తెలిపారు. తాను జిల్లాకు మంత్రిగా ఉండి పార్టీ నుండి పోటీకి దింపి, అతను ఓడిపోవాలని కోరుకుంటానా? అని ప్రశ్నించారు. బీసీల అభివృద్ధి కోసం కాంగ్రెస్ మంచి నిర్ణయం తీసుకుందన్నారు. కాంగ్రెస్ బీ ఫారంపై పోటీ చేసి గెలిచిన తీన్మార్ మల్లన్న ఇప్పుడు అదే ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేయడం సరికాదన్నారు. వ్యక్తిగతంగా తనను విమర్శిస్తే పట్టించుకోనని, కానీ ఒక కులాన్ని దూషిస్తే ఏమాత్రం సహించేది లేదని అన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులకు ఉన్న ఆస్తులు ఎన్నో చెప్పాలంటే ఓ పుస్తకమే రాయాలని ఎద్దేవా చేశారు. కుల గణన సర్వేలో కవిత మినహా కేసీఆర్ కుటుంబం పాల్గొనలేదన్నారు. ఎస్సీ వర్గీకరణ, కుల గణనపై అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. కేంద్రం అంగీకరిస్తే ఫర్వాలేదని, లేకుంటే తమ పార్టీ మాత్రం రిజర్వేషన్లను అమలు చేస్తుందని తెలిపారు.

# మీరు ఇంకెప్పుడు సిద్ధమవుతారు?: సభ వాయిదా వేయడంపై హరీశ్ రావు ఆగ్రహం

**- రెండు నిమిషాలకే వాయిదా వేయడమేమిటని నిలదీత**
**- మొన్న ప్రతిపక్షంలో ఉన్నా.. పాలక పక్షంలో ఉన్నా ప్రిపేర్ కాలేదని విమర్శ**
**- సభను వాయిదా వేసి నిబంధనలు తుంగలో తొక్కారన్న తలసాని శ్రీనివాస్ యాదవ్**



కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సిద్ధంగా లేదని, ఇప్పుడు అధికారంలోకి వచ్చినా ఇంకా సిద్ధం కాలేకపోతోందని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. ఈరోజు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ప్రారంభమైన కొద్దిసేపటికే వాయిదా పడింది. మంత్రి మండలి సమావేశం కొనసాగుతుండటంతో సభను వాయిదా వేయాలని మంత్రి శ్రీధర్ బాబు సభాపతిని కోరారు. మినిట్స్ తయారీకి సమయం పడుతుందని ఆయన తెలిపారు. దీంతో స్పీకర్ ప్రసాద్ కుమార్ సభను మధ్యాహ్నం రెండు గంటలకు వాయిదా వేశారు. సభను వాయిదా వేయడంపై హరీశ్ రావు 'ఎక్స్' వేదికగా స్పందించారు. "అసెంబ్లీ ప్రారంభమైన రెండు నిమిషాలకే వాయిదా వేయడమేమిటి? కేబినెట్ సమావేశం ఇంకా కొనసాగుతోందని, సబ్జెక్ట్ నోట్స్ సిద్ధం చేయలేదని సభను వాయిదా వేయాలని మంత్రి శ్రీధర్ బాబు కోరడం హాస్యాస్పదం" అని ఆయన పేర్కొన్నారు."నాడు ప్రతిపక్షంలో ఉన్నా ప్రిపేర్ కాలేదు, నేడు పాలక పక్షంలో ఉన్నా ప్రిపేర్ కాలేదు, ఇంకెప్పుడు ప్రిపేర్ అవుతారు?" అని కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి ఆయన ప్రశ్నించారు. ఒక్క నిమిషంలోనే వాయిదా వేయడమేమిటి?: తలసానిసభను ఒకే నిమిషంలో వాయిదా వేయడం ప్రభుత్వం యొక్క బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సభను వాయిదా వేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, సమావేశాన్ని వాయిదా వేసి శాసన సభ నిబంధనలను తుంగలో తొక్కారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ యథాతథంగా అమలు చేయడం కోసం తెలంగాణ సమాజం ఎదురు చూస్తోందన్నారు. మంత్రి శ్రీధర్ బాబు అడిగిన వెంటనే స్పీకర్ సభను వాయిదా వేయడాన్ని ఖండిస్తున్నామని ఆయన అన్నారు. ప్రాధాన్యత గల అంశాలపై నాలుగు రోజుల పాటు చర్చ పెట్టకుండా ఒక్కరోజులోనే ముగించాలనుకోవడం సరికాదన్నారు. ఇలాంటి బాధ్యతారాహిత్య, కుట్రపూరిత ప్రభుత్వాన్ని తాను గతంలో చూడలేదన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి మొండి చేయి..



## -సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్

నంగునూరు, ఫిబ్రవరి 4 (తెలంగాణ పత్రిక):కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి మోడీ ప్రభుత్వం మొండి చేయి చూపించిందని సిద్దిపేట్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ విమర్శించారు. నంగునూర్ మండల కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సాదుల పవన్ మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్ లో విద్యారంగానికి తగిన ప్రాధాన్యం ఇవ్వకపోవడం ద్వారా కేంద్రం విద్యా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఆరోపించారు. విద్యను ప్రయోజనవంతంగా అభివృద్ధి చేస్తున్నామనే ప్రచారం ఉన్నప్పటికీ, వాస్తవాలు కేంద్ర విధానాలు విరుద్ధంగా ఉన్నాయని చెప్పారు. జీడీపీలో విద్య రంగానికి కేటాయింపు 6 శాతం ఉండాలి కానీ, బడ్జెట్‌లో కేవలం 2.8 శాతం మాత్రమే కేటాయించారని విమర్శించారు. శతశాతం నాణ్యమైన పాఠశాల విద్య, సమ్మిళిత వృద్ధి అనే వాగ్దానం అమలు చేయడంలో కేంద్రం విఫలమైందని విమర్శించారు. అలాగే కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు పక్షపాతం చూపించింది. 8 మంది ఎంపీలు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఉన్నప్పటికీ రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై నోరు మెదప లేదన్నారు. బీహార్, ఆంధ్రప్రదేశ్ లాంటి రాష్ట్రాలకు వరాలు కురిపిస్తూ, తెలంగాణకు బడ్జెట్ కేటాయింపులు మొండి చెయ్యి చూపించడం తీరని అన్యాయమని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బడే.అశోక్, నవీన్, బొజ్జ గోపి, శ్రీధర్, రాజు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న దిష్టిబొమ్మ దహనం చేసిన రెడ్డి సంఘాలు నాయకులు



సిద్ధిపేట, ఫిబ్రవరి 4 (తెలంగాణ పత్రిక):సిద్ధిపేట పట్టణం ముస్తాబాద్ చౌరస్తా వద్ద తీన్మార్ మల్లన్న దిష్టి బొమ్మను రెడ్డి సంఘం నాయకులు మంగళవారం దహనం చేశారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడిన మాటలకు నిరసనగా సిద్ధిపేట జిల్లాకు చెందిన రెడ్డి సంఘాల నాయకులు ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధ పదవిలో ఉన్న తీన్మార్ మల్లన్న ఒక కులంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని, రెడ్డి కులం పై వ్యాఖ్యలు చేస్తే సహించబోమని తెలిపారు. అతని వ్యాఖ్యలపై గవర్నర్ కు, ముఖ్యమంత్రికి, శాసనమండలి చైర్మన్ కు, మంత్రులకు ఫిర్యాదులు చేస్తామని రెడ్డి సంఘాల నాయకులు తెలిపారు. న్యాయపరంగా కూడా పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి జాగృతి జిల్లా అధ్యక్షులు బత్తుల మమతారెడ్డి, జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడు వట్టిపెల్లి రాజిరెడ్డి, యశ్వంత్ రెడ్డి, రాజలింగారెడ్డి, ఆనంద్ రెడ్డి, నరేందర్ రెడ్డి, బాల్ రెడ్డి, రామచంద్రా రెడ్డి, హనుమంత రెడ్డి, సత్యంరెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు తడగొండ వాసి ఎంపిక..

## - ఎండి బఫత్ ఖాజా..




బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి, 04)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం నుండి అదిలాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తడగొండ గ్రామానికి చెందిన ఎండి బఫాత్ ఖాజా ఎంపికయ్యారు.ఈ నెల 4వ తేదీ నుండి 7వ తేదీ వరకు జరిగే 71 వ రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడల్లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎండి బఫత్ కాజా ఎంపిక కావడంతో జిల్లా కబడ్డీ అసోసియేషన్, మాజీ సర్పంచ్ రమేష్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ వరలక్ష్మి కనకయ్య, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, కబడ్డీ అసోసియేషన్ అభినందించారు.

# విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు లేనట్టేనా..!?

- బట్టి నిర్వాహకులపై మాత్రమే చర్యలా..!?
- ఆపరేషన్ స్మైల్ లో నిర్లక్ష్యం వహించిన వారిపై శాఖాపరమైన చర్యలు ఉండవా..!?
- భవిష్యత్తులో ఆపరేషన్ స్మైల్ పరిస్థితి ఏమిటీ..!?
- చర్యల విషయంలో అధికారులు చేతులు దులుపుకున్నట్లేనా..!?
- అధికారులను అధికారులు కాపాడుకున్నారా..!?

కుకునూరుపల్లి, ఫిబ్రవరి 04,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండల కేంద్రంలో గతంలో పలు ఇటుక బట్టిలపై దాడులు జరిపి ఆపరేషన్ స్మైల్ టీం సిబ్బంది బాల కార్మికులను గుర్తించడం జరిగింది. ఆ విషయంలో నిర్ణీత సమయంలో ఎఫ్ఐఆర్ చేయనటువంటి విషయాన్ని తెలంగాణ పత్రికలో ప్రచురితమైన ఆపరేషన్ స్మైలా..!? కరప్షన్ స్మైలా..!? అన్న శీర్షికన ప్రచురించిన కథనానికి స్పందించిన సిద్దిపేట జిల్లా ఆపరేషన్ స్మైల్ నోడల్ అధికారి ఏసిపి యాదగిరి విచారణ జరిపి ఎఫ్ఐఆర్ చేసిన మాట వాస్తవం. అంతా బాగానే ఉన్నా ఆపరేషన్ స్మైల్ లో నిర్ణీత సమయంలో ఎఫ్ఐఆర్ లు చేయాల్సిన అధికారులు ఎఫ్ఐఆర్ లు చేయకపోవడం విధుల్లో నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లుగా కనిపించింది. తెలంగాణ పత్రికలో వచ్చిన ప్రత్యేక కథనానికి మాత్రమే స్పందించిన అధికారులు తర్వాత దిద్దుబాటు చర్యలకు దిగడం జరిగింది. నిర్ణీత సమయంలో బాలసదనంలో కౌన్సిలింగ్ ఇచ్చిన తర్వాత పోలీసులకు ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ అధికారి పోలీసులకు ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ ఇవ్వలేదు. ఈ క్రమంలో పోలీసులు ఎఫ్ఐఆర్ లు నమోదు చేయకపోవడం గమనార్హం. నిర్ణీత సమయంలో ఎఫ్ఐఆర్ చేయవలసిన అధికారులు ఎఫ్ఐఆర్ చేయకపోవడం ఎవరి నిర్లక్ష్యం




అన్న ప్రశ్న ఉత్పన్నమవుతుంది. పత్రికలో వచ్చిన కథనాలను చూస్తే కాని స్పందించని అధికారులు, భవిష్యత్తులో ఆపరేషన్ స్మైల్, ముసా?న్ ఆపరేషన్లు ఏ విధంగా ముందు తీసుకువెళ్తారు అన్న చర్చ మేధావి వర్గంలో జోరుగా జరుగుతుంది. బట్టి నిర్వాహకులపై మాత్రమే కేసులు నమోదుచేసి చేతులు దులుపుకున్న పోలీసు ఉన్నతాధికారులు. ఆపరేషన్ స్మైల్ టీంలో నిర్లక్ష్యం వహించిన,




గతంలో విమర్శలు వచ్చిన లేబర్ ఆఫీసర్, ఆ పోలీస్ కానిస్టేబుల్ పాత్రపై ఎలాంటి విచారణ చేయకపోవడం పట్ల పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. చట్టాలపై అవగాహన లేని యజమానులు బాల కార్మికులతో పనిచేయించినప్పుడు చర్యలు తీసుకున్న అధికారులు మరి చట్టాలపై అవగాహన ఉన్నటువంటి అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే ఇదంతా ఉత్తదేనా అన్న వాదన వినిపిస్తుంది. భవిష్యత్తులో బాల కార్మికులను పని, వెట్టి చాకిరీ నుండి విముక్తి కల్పించే విషయంలో ప్రభుత్వాలు చేపట్టే కార్యక్రమాలను ఏ రకంగా పోలీసు, విద్య, లేబర్ ఇతర శాఖల అధికారులు ఏ రకంగా వ్యవహరిస్తారో చూడాలి మరి. విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై జిల్లా సీపీ ఎలాంటి చర్యలు తీస్కుంటారో కాలమే నిర్ణయం చేయాలి.

# ప్రెస్ క్లబ్ శాశ్వత భవనానికి నిధులు కెటాయించాలి

- పాలకుర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గూడూరు లెనిన్
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి వినతి పత్రం అందజేత

పాలకుర్తి,ఫిబ్రవరి 04(తెలంగాణ పత్రిక):ప్రభుత్వానికి ప్రజలకు వారది గా ఉంటూ ప్రజా సమస్యలను వెలికితీస్తూ పరిష్కార మార్గాలను సూచిస్తూ మును ముందుకు సాగుతున్న పాలకుర్తి ప్రెస్ క్లబ్ (రి.నెం259/2024)కు శాశ్వత భవన నిర్మాణం కొరకు ఖాళీ స్థలం, భవన నిర్మాణానికి అవసరమైన మేరకు నిధులు మంజూరు



చేయాలని పాలకుర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గూడూరు లెనిన్ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. సోమవారం నియోజకవర్గ కేంద్రంలోని వారి క్యాంపు కార్యాలయంలో వారిని కలిసిపాలకుర్తిలో ప్రెస్ క్లబ్ భవన ఆవశ్యకత ను ఎమ్మెల్యే కు వివరిస్తూ వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అందుకు సానుకూలంగా స్పందించి పాలకుర్తి ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి త్వరలో అధికారిక ప్రకటన చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ప్రెస్ క్లబ్ కార్యదర్శి చెరిపెల్లి అశోక్ మహర్షి, తోడేటి ఆంజనేయులు, వాసు,కోతి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రభుత్వంలో బీసీలకు పెద్దపీట వేస్తుంది

## - ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 04బీఅరెస్ ఎమ్మెల్యే లు చేసిన ఆరోపణలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తిప్పికొట్టారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన కులగణన భారతదేశనికి రోల్ మోడల్ గా ఉంటుందన్నారు.యాభై రోజులు,సుమారు నూట పది మంది అధికారులతో కులగణన చేపట్టి విజయవంతం చేసుకున్నమన్నారు.బీసీ కులగణన పై ప్రత్యేకంగా అసెంబ్లీ ఏర్పాటు చేసి ప్రత్యేక చర్చల కోసం సమావేశం పెడితే చర్చల్లో పాల్గొనే దమ్ము ధైర్యం లేక సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని మండిపడ్డారు.గత పది సంవత్సరాల్లో బీసీలకు మీ నాయకుడు మీ పార్టీ మోసం చేసింది కాబట్టి బిసి నాయకుడైన గంగుల కమలాకర్ కు మీడియా ముందు బీసీల గురించి మాట్లాడే అర్హత నైతిక విలువ లేదన్నారు.గతంలో మీరు చేసిన సమగ్ర కుల సర్వే చేసి ఫాం హౌస్ లో పెట్టారని.రాహుల్ గాంధీ గత జరిగిన ఎలక్షన్స్ లలో కులగణన చేయలని మ్యానిఫెస్టోలో పెట్టారని,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలన ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో యాభై రోజులలో కులగణన చేసామన్నారు.ఈ కులగణన వల్ల బీసీలకు పెద్దపీట వేయడం జరిగింది.అదేవిధంగా మేమెంతో మాకంతా అనే వాట దక్కే విధంగా ఈ ప్రభుత్వం చేస్తుందన్నారు.అసెంబ్లీని మేము మీలాగా ఏకపక్షంగా నిర్వహించాలనుకోలేదన్నార ప్రజాస్వామ్య స్ఫూర్తితో అందరినీ చర్చలో భాగస్వామ్యం చేయాలన్నదే మా అభిమతం అన్నారు.ఒక ఇద్దరితో సభలో మాట్లాడించి సభను వాయిదా వేసుకొని పోయో సంస్కృతి మాది కాదు.ఎజెండాపైన సభలో సమగ్ర చర్చ జరగాలన్నదే మా ఆలోచన,బీసి కులగణన,ఎస్సీ వర్గీకరణ అంశాలపై మంత్రివర్గంలో సమగ్ర చర్చ జరిగిందని.అందుకే సభను వాయిదా వేయాల్సి వచ్చిందన్నారు.హరీష్ రావు, బిఆర్ఎస్ సభ్యులు అందోళన



చెందాల్సిన అవసరం లేదని,ఎజెండాలోని అంశాలపైన వారు మాట్లేందుకు సభాపతి అవకాశం ఇస్తారు,ఇవ్వాలని మేము కూడా కోరుతామన్నారు.ప్రతి విషయాన్ని భూతద్దంలో పెట్టి చూడటం ఆపాలన్నారు.అసెంబ్లీ లో చర్చలో పాల్గొనండి బీసీ లకు పెద్దపీట వేయడం కోసం మా ప్రభుత్వం పని చేస్తోందన్నారు.

# ఆరు గ్యారెంటీల అమలుకై 20న ఛలో హైదరాబాద్

- సిద్దిపేట జిల్లా కేంద్రంలో కరపత్రాల ఆవిష్కరణ..!!
- సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జేవి.చలపతి రావు

సిద్ధిపేట, ఫిబ్రవరి 04 (తెలంగాణ పత్రిక): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జేవి.చలపతి రావు డిమాండ్ చేశారు. మంగళవారం సిద్ధిపేటలో విక్టరీ టాకీస్ వద్ద ఈనెల 20న ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి సంబంధించిన కర పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం.. ఇంటింటా సౌభాగ్యం అంటూ తెలంగాణ ప్రజానీకానికి ఆరు గ్యారెంటీలను హామీలు, వాగ్దానాలు ఇచ్చి వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి 14 నెలలు గడుస్తున్నా కూడా ఏ ఒక్క హామీ నెరవేరలేదని మండిపడ్డారు. మహిళలకు ఉచిత బస్సు మినహా మిగిలిన ఐదు గ్యారెంటీల్లో కొన్ని ఇంకా ప్రారంభమే కాలేదన్నారు. ప్రజాస్వామిక పాలన అందిస్తామని గొప్పగా ప్రకటించి గత ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మాటలకే పరిమితం అయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పన్నెండు వేలుగా ఉన్న రైతు బంధును పదిహేను వేలు చేసి చెల్లిస్తామని, రైతు భరోసా పథకం వర్తింపజేస్తామని ప్రకటించి... రైతులకిచ్చే ఈ సహాయాన్ని



కేసీఆర్ కాలంలో లాగానే ఐదు వేలు చెల్లించి రెండు పంటల పైసలకు ఎగనామం పెట్టిందని, ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన పేద ప్రజలకు నిష్పక్షపాతంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా నిరుద్యోగులకు, విద్యార్థులకు హామీ ఇచ్చిన విధంగా నిరుద్యోగులకు నెలకు నాలుగు వేలు నిరుద్యోగ భృతిని మరియు విద్యార్థులకు ఐదు లక్షల రూపాయల విద్యా భరోసా కార్డు ఇవ్వాలని కోరారు. రేవంత్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు, వాగ్దానాల అమలు కోసం ఫిబ్రవరి 20న ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చింతా భూమేశ్వర్, పీ.డీ.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వి.శ్రీకాంత్ మరియు సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ నేతలు ఆకుల రాములు, గంగాధర్, రాణా ప్రతాప్, నిరంజన్, అనిల్, విజయ్ కుమార్, ప్రశాంత్,ఉదయ్, గ్యార గణేష్, ఉదయ్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# హీరోయిన్లు చూపులు మాత్రం బాలీవుడ్‌పై



తెలుగు చిత్ర పరిశ్రమలో నచ్చుకున్నంత క్రేజ్ ఉంది. ఇక్కడ నిర్మాతలు హీరోయిన్లను నెత్తిన పెట్టుకుని చూసుకుంటారు, దర్శకులు ప్రత్యేక పాత్రలు రాసి పిలుస్తారు. కానీ, మన హీరోయిన్ల చూపులు మాత్రం బాలీవుడ్‌పైనే నిలుస్తున్నాయి. నార్త్ ఇండియా మన సినిమాలను కొనియాడుతుంటే, మన హీరోయిన్లు మాత్రం హిందీ సినిమా వైపే ఎందుకు ఆకర్షితులవుతున్నారు? ఒకప్పుడు బాలీవుడ్ అంటే ఆచరణం అనేవారు. కానీ ఇప్పటి పరిస్థితుల్లో అక్కడ సినిమాలకు పెద్దగా మార్కెట్ లేదు. మన సినిమాలే అక్కడ ప్రేక్షకులను మెప్పిస్తున్నాయి. అయినా మన హీరోయిన్లు బాలీవుడ్ బాట పడటానికి కారణం ఒకటే- రెమ్యునరేషన్ ఇక్కడ హీరోయిన్లకు ఇస్తున్న పారితోషికంతో పోలిస్తే, బాలీవుడ్‌లో రెమ్యునరేషన్ రెట్టింపు. ఉదాహరణకు రష్మిక మందన్నను తీసుకుంటే, తెలుగులో ఎంత పెద్ద సినిమా చేసినా 2 కోట్లకంటే ఎక్కువ రావడం అరుదు. అదే బాలీవుడ్‌లో ఒక ప్రాజెక్ట్‌కే 5-7 కోట్ల వరకు రెమ్యునరేషన్ అందిస్తారట. అంతేకాకుండా, జాతీయస్థాయిలో పాపులారిటీ కూడా ఫ్రీగా వస్తుంది. కీర్తి సురేష్ కూడా బాలీవుడ్‌లో "బేబీ జాన్" సినిమాలో పెద్ద మొత్తంలో రెమ్యునరేషన్ తీసుకున్నారని ప్రచారం ఉంది. తెలుగులో ఆమెకి సాధారణంగా 2 కోట్లు మాత్రమే ఇస్తే, బాలీవుడ్‌లో ఆమె రెమ్యునరేషన్ డబుల్ అయిందట.

అలాగే, సమంత వెబ్ సిరీస్‌ల ద్వారా నార్త్ ఇండియాలో మంచి ఆదరణ పొందుతున్నారు. ఇటీవల సిటాడెల్ సిరీస్ కోసం సమంత భారీ మొత్తంలో రెమ్యునరేషన్ తీసుకున్నారు. ఆ సిరీస్ బ్లాక్‌బస్టర్ కావడంతో, ఆమెకు మరింత పాపులారిటీ వచ్చింది. మధ్య స్థాయిలో ఉన్న హీరోయిన్లు కూడా బాలీవుడ్‌లో మంచి అవకాశాలు అందుకుంటున్నారు. రెజీనా కసాండ్రా సన్నీ డియోల్ జాట్ సినిమాలో నటిస్తుండగా, రాశీ ఖన్నా వరుస సినిమాలతో అక్కడ బిజీగా ఉన్నారు. వీరిద్దరూ మంచి రెమ్యునరేషన్‌తో బాలీవుడ్‌లో నిలదొక్కుకుంటున్నారు. తెలుగు పరిశ్రమ ఎంతో పెద్దదైనా, బాలీ వుడ్‌లోరెమ్యునరేషన్, జాతీయ స్థాయి గుర్తింపు మన హీరోయిన్లను ఆ కిందికి ఆకర్షిస్తోంది. ఇది తెలుగు ప్రేక్షకులకు నిరాశ కలిగించినా, హీరోయిన్ల భవిష్యత్తు దృష్ట్యా వారి నిర్ణయం సమర్థనీయం.



## ప్రముఖ గాయని శివశ్రీని పెళ్లాడనున్న ఎంపీ తేజస్వి సూర్య

దేశంలోనే అత్యంత పిన్న వయస్సు ఎంపీలలో ఒకరిగా గుర్తింపు పొందిన తేజస్వి సూర్య ఓ ఇంటివారు కాబోతున్నారు. బెంగళూరు సౌత్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి బీజేపీ తరపున వరుసగా రెండోసారి గెలిచిన తేజస్వి సూర్య.. చెన్నైకి చెందిన ప్రముఖ గాయని, శాస్త్రీయ సంగీతం, భరతనాట్య కళాకారిణి అయిన శివశ్రీ స్కంద ప్రసాద్‌ను పెళ్లి చేసుకోబోతున్నారు. ఈ విషయాన్ని ఎంపీ తేజస్వి సూర్యనే బెంగళూరులో నిన్న ప్రకటిం చారు. మార్చి 24వ తేదీనబెంగళూరులోనే ఆయన వివాహం జరగనుంది. శివశ్రీ శాస్త్ర యూనివర్సిటీ నుంచి బయో ఇంజినీరింగ్ పూర్తి చేశారు. మద్రాస్ యూనివర్సిటీ నుంచి భరతనాట్యంలో ఎంఏ, మద్రాస్ సంస్కృత కాలేజీలో సంస్కృతంలో ఎంఏ పట్టా పుచ్చుకున్నారు. పొన్నియిన్ సెల్వన్ పార్ట్ -2లో కన్నడ వర్షన్‌లో శివశ్రీఓ పాట ఆలపించారు. ఆమె యూట్యూబ్ చానెల్‌కు 2లక్షల మంది సబ్‌స్క్రైబర్స్ ఉన్నారు. తేజస్వి సూర్య వృత్తి రీత్యా లాయర్. కానీ ప్రస్తుతం ఆయన బెంగళూరు సౌత్ నియోజకవర్గం నుంచి పార్లమెంట్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2024 ఎంపీ ఎన్నికల్లో నూ ఆయన గెలుపొందారు. 2019 ఎన్నికల్లో 3.31 లక్షల ఓట్ల మెజార్టీతో ఆయన గెలుపొందారు. తేజస్వి చేతిలో కాంగ్రెస్ నేత బీకే హరిప్రసాద్ ఓడిపోయారు. 2020 నుంచి భారతీయ జనతా యువ మోర్చా జాతీయ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.

# డిస్క్‌లు జారిపోవద్దు.. జాగ్రత్త...!

షాక్ అబ్జార్బర్స్ వాహనాలను కుదుపులు లేకుండా ప్రయాణించేలా సహకరిస్తాయి. మనిషిలో వెన్నెముకలో ఉండే డిస్క్ కూడా అంతే. మనిషి నడవడం, కూర్చోవడం, పరిగెత్తడంలో ఇబ్బందులు పడకుం డా దోహదం చేస్తాయి. ఏవైనా కారణాల వల్ల డిస్క్‌లో సమస్య ఏర్పడితే మనిషికి శారీరకంగా ఎన్నో సమస్యలు తలెత్తుతాయి. దీంతో కూర్చోవడం కష్టమైపోతుంది. సరిగ్గా నిలబడటం కలగా మారుతుంది. నడవడం నరకంగా ఉంటుంది. కాబట్టి, మన ఉనికికి కీలకమైన డిస్క్ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. ఈమధ్య కాలంలో వయసుతో సంబంధం లేకుండా చాలామంది నడుమునొప్పి, మెడనొప్పి, వెన్నునొప్పి వంటి సమస్యలతో బాధపడుతున్నారు. ఉరుకులు పరుగుల జీవనం, గంటల కొద్దీ కంప్యూటర్ల ముందు కూర్చునే ఉద్యోగాలు, సరైన పర్యవేక్షణ లేని కసరత్తులు, గుంతలు ఉన్న రోడ్లపై ప్రయాణం మొదలైన కారణాల వల్ల ఇలాంటి రుగ్మతలు దాపురిస్తున్నాయి. చాలామందికి వీటికి గల కారణాలు తెలియవు.

దీంతో పెయిన్ కిల్లర్స్‌తో కాలం గడిపేస్తారు. సమస్య ముదిరిపోయాక గానీ డాక్టర్లను సంప్రదించడం లేదు. డిస్క్, స్పాండిలోసిస్ రోగుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో అసలు ఈ డిస్క్, స్పాండిలోసిస్ అంటే ఏంటి? నడుమునొప్పి, మెడనొప్పికి వీటికి గల సంబంధం, వీటి లక్షణాలు, నిర్ధారణ పద్ధతులు, చికిత్స గురించి తెలుసుకుందాం.

**డిస్క్ అంటే ఏంటి?:** వెన్నెముకలో రెండు ఎముకల మధ్య ఉండే గుజ్జు వంటి పదార్థాన్ని డిస్క్ అంటారు. వాహనాలకు షాక్ అబ్జార్బర్స్ ఎలానో మనిషికి డిస్క్ అలా పనిచేస్తుంది. ఎక్కువసేపు ఒకేచోట కూర్చోవడం వల్ల నడుము భాగంలో కండరాలు బలహీనపడతాయి. దీంతో డిస్క్‌కు సంబంధించిన ఇబ్బందులు త్వరగా తలెత్తే అవకాశం ఉంటుంది. ఎక్కువసేపు కూర్చుని ప్రయాణాలు చేయడం వల్ల, రోడ్ల మీద గుంతలతో శరీరం కుదుపునకు గురవడం వంటి కారణా లతో కూడా డిస్క్ సమస్యలు వస్తాయి. మితిమీరిన బరువులు ఎత్తడం, సరైన పర్యవేక్షణ లేకుండా ఇష్టానుసారంగా వ్యాయామం చేయడం కూడా డిస్క్ ఆరోగ్యానికి మంచిది కాదు. సాధారణంగా వెన్నెముక ఎముకల మధ్యలో ఉండే గుజ్జు బయటికి వచ్చి, మెడభాగంలోని నరాలపై ఒత్తిడి చేయడం వల్ల నొప్పితోపాటు కాళ్లు, చేతులు బలహీనంగా మారే ముప్పు పొంచి ఉంటుంది. ఇంకా నడుము భాగంలో గుజ్జు బయటికి వచ్చి నరాలపై ఒత్తిడి చేసినప్పుడు కాళ్లలో విపరీతమైన నొప్పి వస్తుంది. దీన్ని సయాటికా అని పిలుస్తారు. వైద్య పరిభాషలో అయితే 'రాడిక్యులోపతి' అని కూడా అంటారు.

**స్పాండిలోసిస్:** వయసు కారణంగా వెన్నుపూస, డిస్క్‌లో వచ్చే మార్పులను స్పాండిలోసిస్ అంటారు. సాధారణంగా వయసు పెరుగుతున్న కొద్దీ డిస్క్‌లో నీటి శాతం తగ్గుతుంది. దీనివల్ల డిస్క్‌లో ఎలాస్టిసిటీ (సులువుగా కదిలే తత్వం) తగ్గుతుంది. ఫలితంగా ఎముకలు రాపిడికి గురై అరిగిపోతాయి. దీంతో నడుము లేదా మెడభాగంలో తీవ్రమైన నొప్పి, బిగుసుకుపోవడం (స్టిఫ్‌నెస్) వంటి ఇబ్బందులు తలెత్తుతాయి. మామూలుగా అయితే 40 ఏండ్ల తర్వాత ఈ సమస్య మొదలవుతుంది. అలా కాకుండా ఏవైనా ప్రమాదాలు, గాయాలకు గురైన వారిలో చిన్న వయసులోనే స్పాండిలోసిస్ తలెత్తే అవకాశం లేకపోలేదు. ఇది సర్వైకల్ స్పాండిలోసిస్, లంబార్ స్పాండిలోసిస్ అని రెండు రకాలుగా ఉంటుంది.

**సర్వైకల్ స్పాండిలోసిస్ :**మెడ భాగంలో స్పాండిలోసిస్ ఏర్పడితే దానిని సర్వైకల్ స్పాండిలోసిస్ అంటారు.

**లక్షణాలు:** మెడనొప్పి. స్టిఫ్‌నెస్ వల్ల మెడ తిప్పడానికి ఇబ్బందికరంగా ఉంటుంది. కండ్లు తిరిగినట్టుగా అనిపిస్తుంది. చేతులు, భుజాల్లో నొప్పి. చేతులు, కండరాల్లో నొప్పి. కాళ్లు, చేతుల్లో తిమ్మిర్లు రావడం, మంటగా ఉండటం. కొంతమందిలో తీవ్రమైన ఎముకల బలహీనత ఏర్పడి నడవలేని పరిస్థితి తలెత్తుతుంది. లంబార్ స్పాండిలోసిస్. నడుము భాగంలో స్పాండిలోసిస్ ఏర్పడితే అది లంబార్ స్పాండిలోసిస్.

**లక్షణాలు:** నడుము నొప్పి, కాళ్లలో నొప్పి, నడవలేక పోవడం. కాళ్లలో తిమ్మిర్లు రావడం, మంటగా ఉండటం.

**స్పాండిలోలిస్‌థెసిస్:** వెన్నుపూసలో రెండు ఎముకలు ఒకదానిపై మరొకటి సమాంతరంగా ఉంటాయి. అయితే, వయసు పైబడటం లేదా ప్రమాదాలు జరగడం వల్ల ఎముకలు ముందూ వెనక్కి జరిగిపోతాయి. దీన్నే స్పాండిలోలిస్‌థెసిస్ అంటారు.

**లక్షణాలు:** నడుముతోపాటు కాళ్లలో తీవ్రమైన నొప్పి. దీనివల్ల రోగికి నడవటం కష్టమైపోతుంది. ఆస్టియోపొరోటిక్ ఫ్రాక్చర్. ఇది 70 ఏండ్లు దాటిన వారిలో వస్తుంది. వెన్నుపూస ఎముకలు పూర్తిగా బలహీనపడి, చిన్నపాటి గాయమైనా విరిగిపోతాయి. దీన్ని ఆస్టియోపొరోటిక్ ఫ్రాక్చర్ అని వ్యవహరిస్తారు.

**నిర్ధారణ పద్ధతులు:** స్పాండిలోసిస్, డిస్క్ సమస్యలకు సంబంధించిన నిర్ధారణ పద్ధతులు ఒకే విధంగా ఉంటాయి. అయితే, రోగి లక్షణాల



ఆధారంగా అది స్పాండిలోసిసా లేక డిస్క్ సమస్యనా అనేది గుర్తిస్తారు. ఎక్స్-రే, ఎలక్ట్రోమయోగ్రఫీ (ఈఎంజీ)/ నర్వ్ కండక్షన్ వెలాసిటి (ఎన్‌సీవీ), ఎంఆర్ఐ, సీటీ-స్కాన్ వంటి పరీక్షల ద్వారా సమస్యను కచ్చితంగా గుర్తిస్తారు. **రెండు రకాల చికిత్సలు:** మెడికల్ మేనేజ్‌మెంట్, సర్జికల్ మేనేజ్‌మెంట్ అని చికిత్సలో రెండు రకాల పద్ధతులు ఉంటాయి.

**మెడికల్ మేనేజ్‌మెంట్:**

లక్షణాల ఆధారంగా చికిత్సను ప్రారంభిస్తారు. అదే సమయంలో ఫిజియోథెరపీ కూడా చేస్తారు. కొన్ని సందర్భాల్లో మందులు పనిచేయనప్పుడు మెడ, నడుము భాగంలో ఇంజక్షన్ ఇవ్వాల్సి ఉంటుంది.

**సర్జికల్ మేనేజ్‌మెంట్:** సమస్య తీవ్రంగా ఉండి, మందులతో తగ్గలేని స్థితిలో ఉంటే సర్జరీ చేయాలి. దీని ద్వారా బయటికి వచ్చిన గుజ్జు భాగాన్నితొలగించి, నరాలపై పడే ఒత్తిడిని దూరం చేస్తారు. దీంతోపాటు నరానికి సరిపోయే స్థలాన్ని ఏర్పాటుచేస్తారు. ఈ సర్జరీని మైక్రోస్కోప్ లేదా ఎండోస్కోప్ పద్ధతులను ఉపయోగించి చేయవచ్చు. సర్జరీ తర్వాత రోగిని వెంటనే నడిపించడంతోపాటు మర్నాడే డిశ్చార్జ్ చేస్తారు.

## రోగ నిర్ధారణకు కొత్తగా రక్త పరీక్షలు

**స్కానింగ్‌లు, చర్మాన్ని కత్తిరించి చేసే ఇన్వేసివ్ పరీక్షలు వంటివి లేకుం డానే సులువుగా రోగ నిర్ధారణ జరిగే రోజులు మరెంతో దూరంలో లేవు. పేగులకు సంబంధించిన కొలరెక్టల్ క్యాన్సర్ నిర్ధారణకు చేసే రక్తపరీక్షకు అమెరికాకు చెందిన ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌డీఏ) ఆమోదం తెలిపింది. ఈ పరీక్షతో 83 శాతం కచ్చితత్వంతో రోగ నిర్ధారణ జరిగిందని న్యూ ఇంగ్లాండ్ జర్నల్ ఆఫ్ మెడిసిన్ వెల్లడించిం ది. అయితే ఇప్పటికీ పేగు క్యాన్సర్ నిర్ధారణకు కొలనోస్కోపీయే ఉత్తమమైన పరీక్ష. అయినప్పటికీ కొత్తగా అభివృద్ధి చేసిన రక్త పరీక్ష కూడా ఉపయోగకరమైనదే అంటున్నారు పరిశోధకులు. ఇక వృద్ధాప్యానికి సంబంధించిన అల్జీమర్స్ వ్యాధి నిర్ధారణకు 'ప్రెసివిటీ ఏడీ2' అనే రక్త పరీక్షను స్వీడన్‌కు చెందిన పరిశోధకులు అభివృద్ధి చేశారు. అల్జీమర్స్ నిర్ధారణలో ఇది దాదాపు 90 శాతం కచ్చితత్వంతో ఉంటుందట. దీనిద్వారా అల్జీమర్స్‌కు వీలైనంత త్వరగా చికిత్స మొదలుపెట్టొచ్చని అధ్యయనం తెలిపింది.**

## డెమెన్షియా తోకముడిచేలా..


గుండెకు మేలుచేసే ఆహార పదార్థాలు డెమెన్షియాను ఢీ కొడతాయని తేలింది. హార్వర్డ్ యూనివర్సిటీ, చైనాలోని మరికొన్ని యూనివర్సిటీలకు చెందిన పరిశోధకులు 55 ఏండ్లు, ఆపై వయసు కలిగిన 10,000 మంది నుంచి ఐదేండ్లపాటు సేకరించిన సమాచారం పరిశీలించారు. ప్రతిరోజూ మూడు లేదా అంతకంటే ఎక్కువసార్లు కూరగా యలు, రెండు కంటే ఎక్కువసార్లు పండ్లు తిన్నవారిలో కాలక్రమంలో మెదడు పనితీరు బాగా ఉన్నట్టు గ్రహించా రు. బ్రసెల్స్ స్ప్రౌట్స్, కాలిఫ్లవర్, కేల్, పాలకూర వంటి ఆ కుకూరలు, బీట్‌రూట్, స్క్వాష్ వంటి ఎరుపు, పసుపు కూర గాయలు మరింత మంచివి అని పరిశోధకులు పేర్కొన్నా రు. మరోఅధ్యయనంలో ఆలివ్ నూనె తీసుకున్న అమెరికన్ల లో డెమెన్షియా సంబంధిత మరణం ముప్పు తక్కువని కనుక్కొన్నారు.

## మార్చి నుంచి మానవ ప్రయోగాలు

### అల్ట్రాసౌండ్‌తో మెదడు నియంత్రణ

### మాసిక సమస్యల చికిత్సకు వినియోగం

లండన్: పుర్రె లోపల ఒక చిప్‌ను అమర్చి అల్ట్రాసౌండ్ ద్వారా మెదడును నియంత్రించే అధునాతన ప్రయోగానికి శాస్త్రవేత్తలు సిద్ధమవుతున్నారు. బ్రెయిన్-కంప్యూటర్-ఇంటర్ఫేస్(బీసీఐ)గా పిలిచే ఈ సాంకేతికతతో అమెరికాకు చెందిన ఫారెస్ట్ న్యూరోటెక్ అనే సంస్థ ఒక బ్రెయిన్ చిప్(ఇంప్లాంట్)ను తయారుచేసింది. ఇప్పటి వరకు ఉన్న బీసీఐ ఇంప్లాంట్లను వినియోగించేందుకు ఎలక్ట్రోడ్‌లను నేరుగా మెదడులోకి పంపించాల్సి ఉంటుంది. ఈ కొత్త చిప్‌ను మాత్రం పుర్రె కింద, మెదడు బయట అమరుస్తారు. దీని ద్వారా మెదడు పనితీరును సమగ్ర 3డీ మ్యాప్‌లుగా రూపొందించవచ్చు. ఆ తర్వాత అల్ట్రాసౌండ్ తరంగాల ద్వారా మెదడులోని నిర్దిష్ట న్యూరా న్ల సమూహాన్ని శాస్త్రవేత్తలు బయటినుంచి యాంత్రికంగా ఉత్తేజపరుస్తారు. తద్వారా ఆందోళన, నిరాశ, మూర్ఛ వంటి సమస్య లను దూరం చేయవచ్చని, మూడ్‌ను మార్చేయవచ్చని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. ఈ చిప్‌పై ఇంగ్లండ్‌కు చెందిన నేషనల్ హెల్త్ సర్వీస్ (ఎన్‌హెచ్‌ఎస్) మార్చి నుంచి మనుషులపై ప్రయోగాలు జరపనుంది. ఇప్పటికే వివిధ మెదడు సర్జరీలు చేయించుకున్న వారిపై ప్రయోగాలు జరగనున్నాయి. వీరికి సర్జరీ కోసంఇప్పటికే కొంతభాగం పుర్రె తొలగించి ఉంటుంది కాబట్టివీరిపై ప్రయోగాలుచేయనున్నట్టు శాస్త్రవేత్తలు తెలిపారు. మూడేండ్ల పాటు ప్రయోగాలు జరగనున్నాయి.



## ఆరోగ్యానికి వాకింగ్ చేయాలా.. జాగింగ్ చేయాలా..!?

# ఏది మంచిది..?



మనం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ వ్యాయామం చేయాలన్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ క్రమంలోనే ఎవరికి నచ్చిన వ్యాయామాన్ని వారు చేస్తుంటారు. పోషకాహార నిపుణులు, వైద్యులు సైతం రోజూ వ్యాయామం కచ్చితంగా చేయాలని చెబుతుంటారు. రోజూ ఎంతో కొంత శారీరక శ్రమ ఉంటేనే మనం అన్ని రకాలుగా ఆరోగ్యంగా ఉంటాం. వ్యాయామం కేవలం శారీరక ఆరోగ్యాన్నే కాక మానసిక ఆరో గ్యాన్ని కూడా అందిస్తుంది. వారంలో కనీసం 5రోజులు రోజుకు 30 నిమిషాల పాటు వ్యాయామం చేయాలని డైటిషియన్లు చెబుతుంటారు. అయితే ఎక్కువ శాతం మంది చేసే వ్యాయామాల్లో వాకింగ్ కూడా ఒకటి. ఇందుకు పెద్దగా ఖర్చు చేయాల్సిన పనిలేదు. అన్ని వయస్సుల వారు చేయదగిన చాలా సులభతరమైన వ్యాయామం వాకింగ్.

**క్యాలరీలు..:** అయితే ఆరోగ్యంగా ఉండాలంటే వాకింగ్ చేయాలా.. జాగింగ్ చేయాలా.. అని చాలా మంది సందేహిస్తుంటారు. జాగింగ్ అంటే కాస్త వేగంగా వాకింగ్ చేయడం. రన్నింగ్ కన్నా కాస్త తక్కువ స్పీడ్‌తో పరుగెత్తడం అన్నమాట. అయితే వాకింగ్, జాగింగ్.. రెండింట్లో ఏది మంచిది.. అనేవిషయానికి వస్తే.. రెండూ మంచి వ్యాయా మాలే అని చెప్పవచ్చు. కానీ వాకింగ్ కన్నా జాగింగ్ చేస్తేనే ఎక్కువ క్యాలరీలు ఖర్చు అవుతాయి. దీంతో బరువు త్వరగా తగ్గుతారు. గుండెకు చక్కని వ్యాయామం అవుతుంది. కనుక ఓపిక ఉన్నవారు జాగింగ్ చేస్తేనే మంచిదని వైద్యులు చెబుతున్నారు. సాధారణంగా వాకింగ్ చేస్తే 30 నిమిషాలకు 100కు పైగా క్యాలరీలు ఖర్చు అవుతాయి. కానీ జాగింగ్ చేస్తే 30 నిమిషాలకు 200 కు పైగా క్యాలరీలను ఖర్చు చేయవచ్చు. అయితే మీరు 100 క్యాలరీలను కరిగించే ప్రణాళికలో ఉంటే 30 నిమిషాల వాకింగ్‌కు బదులుగా 15 నిమిషాల జాగింగ్ చేస్తే చాలు అన్నమాట.

**15 నిమిషాలు జాగింగ్..:** సాధారణంగా టైమ్ లేదని భావించేవారు రోజుకు కనీసం 15 నిమిషాల పాటు అయినా సరే జాగింగ్ చేస్తే చాలన్నమాట. దీంతో100 క్యాలరీలను కరిగించవచ్చు. ఇలా కూడా ఆరోగ్యంగా ఉండవచ్చు. కనుక సమయం లేదని భావించేవారు, ఫిట్‌గా ఉండాలనుకునేవారు 15 నిమిషాల పాటు జాగింగ్ చేస్తే చాలు. కీళ్ల నొప్పులు, మోకాళ్ల నొప్పులు ఉన్నవారు, శ్వాసకోశ సమస్యలు ఉన్నవారు, గుండె జబ్బులు ఉన్నవారు జాగింగ్ చేయకపో వడమే మంచిది. వీరు 30 నిమిషాల పాటు తేలికపాటి వాకింగ్ చేయాలి. ఇక మిగిలిన ఎవరు అయినా సరే జాగింగ్ చేస్తేనే ఎక్కువ ఫలితాన్ని పొందవచ్చు. దీని వల్ల బరువు త్వరగా తగ్గుతారు. అలాగే గుండెకు చక్కని వ్యాయామం జరిగి గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ వంటివి రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**అనేక లాభాలు..:** అయితే వాకింగ్ లేదా జాగింగ్ ఏది చేసినా ఎవరి సౌకర్యానికి తగినట్లు వారు చేయవచ్చు. ఓపిక ఉందనుకుంటే జాగింగ్ చేయాలి. లేదనుకుంటే కనీసం వాకింగ్ అయినా చేయాలి. ఇలా రెండింట్లో ఏది చేసినా మనకు ఆరోగ్య ప్రయోజనాలే కలుగుతాయి. రెండింటి వల్ల చక్కని శారీరక శ్రమ చేయవచ్చు. దీంతో అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంటారు. ఈ రెండింటి వల్ల షుగర్, కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గడమే కాదు, అధిక బరువును తగ్గించుకోవచ్చు. బరువు నియంత్రణలో ఉంటుంది..

హైబీపీ తగ్గుతుంది. శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. కండరాలు నిర్మాణమవుతాయి. కీళ్లు, కండరాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఇంకా ఎన్నో విధాలుగా మనకు ఈ రెండూ ఆరోగ్య ప్రయోజ నాలను అందిస్తాయి. కనుక ఎవరి సౌకర్యానికి తగినట్లు వారు ఏదో ఒకటి చేస్తుంటే ఆరోగ్యంగా ఉండవచ్చు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

## గ్రామీణ మహిళలు జాతీయస్థాయి

# వ్యాపారవేత్తలుగా ఎదగాలి

### -మార్కెటింగ్ కోసం అవసరమైన మద్దతు -మినీ సరస్ ఫెయిర్ 2025 ప్రారంభించిన జిల్లా కలెక్టర్ శ్రీమతి ఇలా త్రిపాఠి -ఈనెల 8 వరకు సరస్సు ప్రదర్శన



తెలంగాణ పత్రిక,నలగొండ ఫిబ్రవరి 4:గ్రామీణ స్వయం సహాయ సంఘాల మహిళలు జాతీయ స్థాయి వ్యాపార వెత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పేర్కొన్నారు. మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల నుంచి అవసరమైన మద్దతు కల్పిస్తామని ఆమె హామీ ఇచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామీణ స్వయం సహాయ మహిళా సంఘాలు తయారు చేసిన చేనేత, హస్త కళల, ఆహార ఉత్పత్తుల ప్రదర్శన 'మిని సరస్ ఫెయిర్ 2025' ఆమె ప్రారంభించారు. అనంతరం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో తొలిసారి నల్గొండ లో ఉమ్మడి నల్గొండ జిల్లా మహిళా సంఘాల కోసం సరస్ ఏర్పాటు చేయడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు.మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తుల్ని సోషల్ మీడియా, అమెజాన్ లాంటి ఆన్ లైన్ మార్కెట్ లో కూడా మార్కెటింగ్ చేయాలని సూచించారు.చిన్న స్థాయిలో ప్రారంభమైన అనేక సంస్థలు ఆ తర్వాత నాణ్యత, మార్కెటింగ్ తో పెద్ద కార్పొరేట్ కంపెనీలుగా ఎదిగాయని జిల్లా కలెక్టర్ ఉదాహరణలతో తెలియజేశారు. అందుకోసం అవసరమైన అన్ని రకాల మద్దతు జిల్లా యంత్రాంగం నుంచి ఉంటుందని హామీ ఇచ్చారు. సాధారణ ప్రజలతోపాటు ప్రభుత్వ సిబ్బంది, అధికారులు కూడా మినీ సరస్ సందర్శించి ఉత్పత్తులు కొనుగోలు చేసి మహిళా సంఘాల ఉత్పత్తులకు మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రదర్శనలో ఉన్న స్టాళ్లను సందర్శించి వివారాలు అడగడంతో పాటు ఉత్పత్తులు కొనుగోలు చేసి మహిళా సంఘాల ప్రతినిధులను ఉత్సాహ పరిచారు. కార్యక్రమంలో పేదరిక నిర్మూలన సంస్థ డైరెక్టర్ పి. డబ్ల్యూ జాన్సన్ మాట్లాడుతూ తెలంగాణలో నల్గొండ జిల్లా గ్రామీణ మహిళా సంఘాలు అభివృద్ధిలో ముందు ఉన్నాయని కొనియాడారు. రాష్ట్ర స్థాయిలో మాత్రమే నిర్వహించే సరస్ ప్రదర్శనను తొలిసారి నల్గొండ లో ఏర్పాటు చేయడం పట్ల ఆయన జిల్లా అధికారులను అభినందించారు. కార్యక్రమంలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ సహాయ సంచాలకులు జి. కోటేశ్వర రావు, జిల్లా అటవీ అధికారి రాజశేఖర్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణ వేణి, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి ఎన్.పద్మ , పరిశ్రమల శాఖ జీఎం వి.కోటేశ్వర రావు, జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధులు, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు పాల్గొన్నారు.గ్రామీణ మహిళా సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన ఈ నెల 8 వ తేదీ(శనివారం) వరకు నల్గొండ పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో కొనసాగుతుందని జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి తెలిపారు. ప్రతి రోజూ ఉదయం 9.30 నుంచి రాత్రి 9.30 వరకు ప్రదర్శన ఉంటుందని వెల్లడించారు. వందకు పైగా స్టాళ్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రతి రోజూ సాయంత్రం సందర్శకుల కోసం కళా ప్రదర్శనలు ఉంటాయని వెల్లడించారు.

# బాలల రక్షణకే బాల రక్షా భవన్

### -జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



కొత్తగూడెంటౌన్ ఫిబ్రవరి 4 ( తెలంగాణ పత్రిక) బాలల రక్షణకే బాల రక్షా భవన్‌ను ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాల రక్ష భవన్ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాల రక్షా భవన్ లోని అన్ని గదులను పరిశీలించారు. బాలల రక్షణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. బాల రక్షా భవన్ లో కావలసిన వస్తువులు, కార్యాలయం కు అవసరమైన కంప్యూటర్లు, ఇతర సామాగ్రి ఏర్పాటుకు నివేదికలు అందజేయాలని మహిళా,శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ అధికారి స్వర్ణలత లేని నాను ఆదేశించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బాల రక్షాభవన్ లో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, బాలల సంక్షేమ సమితి, బాలల న్యాయమండలి, ప్రత్యేక బాలల పోలీసు విభాగం, జాతీయ బాల కార్మిక నిర్మూలనా పథకం, జిల్లా ప్రొబేషన్ ఆఫీసర్ మరియు చైల్డ్ లైన్ అన్నీ కలిపి ఒకే చోట అందుబాటులో ఉంటాయన్నారు. బాలల రక్షణకు సంబంధించిన అన్ని అంశాలు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని పేర్కొన్నారు. బాలల సంరక్షణ అందరి బాధ్యత అని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ భారతీయ రాణి, డి సి డి వో హరికుమారి, సిడబ్ల్యుసి సభ్యులు సుమిత్రాదేవి, షాదిక్ పాషా, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సందీప్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో

# క్షేత్ర పాలకునికి ప్రత్యేక పూజలు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 04 :రాజపేట మండలం రఘునాథపురం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కొలువై ఉన్న యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రం శ్రీ స్వామి వారి పాదాల చెంత నుండి అతి చెరువులోనున్న రఘునాథపురం గ్రామం లో వేంచేసి యున్న కలియుగ ప్రత్యక్ష దైవం,కోరిన కోరికలు తీర్చే అతి మహిమాన్వితమైన,శ్రీదేవి,భూదేవి,సమేత శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో మాఘమాసం అశ్విని నక్షత్రం రథసప్తమి మంగళవారం పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ క్షేత్ర పాలకుడైన శ్రీ అభయాంజనే య స్వామి వారికి మంగళవారం విశేషమైన రోజు సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ సౌమిత్రి రఘునాథచార్యులు శ్రీఅభయాంజనేయ స్వామి వారికి పంచామృతాలతో సుగంధ ద్రవ్యాలతో పంచ సూక్తాలు,మన్య సూక్త పఠనాలతో,శాస్త్రోక్తంగా వేదమంత్రాలతో ప్రత్యేక అభిషేకాలు తిరుమంజన సేవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు అనంతరం శ్రీ స్వామివారికి నూతన వస్త్రాలతో శోభాయమానంగా అలంకరించి సింధూరం లేపనం నిర్వహించి తమలపాకులతో నాగవల్లి దళార్చన వివిధ రకాల పుష్పాలతో హనుమాన్ చాలీసా పారాయణం సహస్ర నామార్చనలు,అష్టోత్తర శతనామార్చనలు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు అనంతరం శ్రీస్వామివారికి నైవేద్యం నివేదనలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఐ భాస్కర్ రెడ్డిని సన్మానించిన

# కాలనీ సంక్షేమ సంఘం నాయకులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 4 ( తెలంగాణ పత్రిక )కుషాయి గూడ పోలీస్ స్టేషన్ కు నూతనంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ సి ఐ గా భాధ్యతలు చేపట్టిన యల్ . భాస్కర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సత్కరించి స్వాగతం తెలిపిన కుషాయిగూడ సంక్షేమ సంఘం సభ్యులు. కుషాయిగూడ సంక్షేమ సంఘం సభ్యులతో సి ఐ భాస్కర్ రెడ్డి కుషాయి గూడలోని శాంతి భద్రతల విషయం గురుంచి పలు విషయాలు చర్చించడం తో పాటు అసోసియేషన్ సభ్యులకు పలు సూచనలు కూడా ఇవ్వడం జరిగింది.కుషాయిగూడ ప్రాంతంలో శాంతిభద్రతల గురుంచి సీసీ కెమెరాలు వాటి ఉపయోగాల గురుంచి కూడా పలు అవేర్ నెస్ ప్రోగ్రామ్ లు కూడా చేపడుతామని సి ఐ భాస్కర్ రెడ్డి అసోసియేషన్ సభ్యులకు తెలుపడం జరిగింది.కుషాయిగూడ సంక్షేమ సంఘం ప్రధానకార్యదర్శి పనగట్ల చక్రపాణి గౌడ్, వాసుదేవ ముదిరాజ్, కొడకండ్ల యాదయ్య, చిదం బాలనర్సింహా వంశరాజ్, పండాల గణేష్ గౌడ్, పిట్ల రాజు ముదిరాజ్, దూసరి శంకర్ గౌడ్, క్యాత దినేష్, లావణం శ్రీనివాస్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# నులిపురుగుల నివారణ మాత్రను ప్రతీ ఒక్కరికీ అందించాలి

### -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 4.మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాలలు, కళాశాలలోని విద్యార్థులు, అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలు, బడిబయట ఉన్న పిల్లలందరికీ నులిపురుగుల నివారణ మాత్రను ఫిబ్రవరి 10 న ఆయా పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో అందించాలని తెలిపారు. జిల్లాలో 15 వ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించాలని, గత జూన్ 2024 మాసంలో 1-19 వయస్సు గల 2,58,599 మంది పిల్లలకు అల్బెండజోల్ మాత్రను అందించడం జరిగి 102.40 శాతం మందికి అందించామని తెలిపారు. ప్రతీ పాఠశాల, కళాశాలల్లో ఒక నోడల్ అధికారిని నియమించాలనీ తెలిపారు. భోజనం తిన్న తరువాత ఈ మాత్రను పిల్లలకు వేయాలని తెలిపారు. పిల్లలను రక్త హీనత, బరువు తగ్గుదల, తదితర వ్యాధుల నుండి కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమం పై గ్రామాలు, పట్టణాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. స్వయం సహాయక బృందాలను సమీకరించాలని అన్నారు. సంబంధిత శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఇప్పటివరకు 14 రౌండ్ల కార్యక్రమాలు నిర్వహించామని, ఈ నెల 10 న 15 వ రౌండ్ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని, అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. ఈ నెల 17 మిగిలి పోయిన చిన్నారులకు వేయడం జరుగుతుందని తెలిపారు. మాత్ర వేసుకున్న తదుపరి వాంతులు జరిగినచో వెంటనే వారికి వైద్య సేవలు అందించడానికి డాక్టర్ల బృందం, 102, 108, ఆర్బిఎస్కే వాహనాలను సిద్ధం చేయడం జరిగిందని వివరించారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విద్య మాట్లాడుతూ, ఈ మాత్ర వేసుకోవడం ద్వారా ఎనీమియా, ఇతర ఆరోగ్య సమస్యలు రాకుండా ఉంటాయని తెలిపారు. ఇప్పటికే శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, నోడల్ అధికారులను గుర్తించామని తెలిపారు. అవసరమైన ఆల్బెండజోల్ మాత్రలను సిద్ధంగా సమకూర్చడం జరిగిందని తెలిపారు. మండల స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాలు నిర్వహించామని తెలిపారు. మాత్ర పంపిణీ రోజున ప్రతీ విద్యార్థి పాఠశాలకు వచ్చే విధంగా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. గ్రామ స్థాయిల్లో టాం టాం నిర్వహించుటకు పంచాయతీ అధికారులను కోరడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల, రెడ్ క్రాస్ చైర్మన్ రాజన్న, మెప్మ పిడి శ్రీధర్ రెడ్డి, గ్రామీణాభివృద్ధి డిపిఎం రమేష్, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## శ్రీశైలం ముదిరాజ్ ను

# పట్టభద్రుల ఎన్నికల్లో గెలిపించాలి

### సర్దార్ సర్వాయి పాపన్న సినిమా హీరో జైహింద్ గౌడ్



సిద్దిపేట, ఫిబ్రవరి 04 (తెలంగాణ పత్రిక): తెలంగాణ ఉద్యమంలో జై తెలంగాణ అని నినాదం చేసి లాఠీ దెబ్బలు తిని కానిస్టేబుల్ ఉద్యోగానికి రాజీనామా చేసి తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారుడు గుమ్మడి శ్రీశైలం ముదిరాజ్ అని సర్దార్ సర్వాయి పాపన్న సినిమా హీరో జైహింద్ గౌడ్ తెలిపారు. ఉచిత విద్యా, వైద్యం, న్యాయం, ఉపాధి కల్పనయే లక్ష్యంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి శ్రీశైలం పోటీ చేస్తున్నారన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో కరీంనగర్ పట్టభద్రుల స్థానంలో పోటీ చేస్తున్న శ్రీశైలం ముదిరాజ్ కు అంబేద్కర్ ఐడియాలజీ మిషన్, బి సి ఎఫ్ సంఘాలు మద్దతు ప్రకటించారు. ప్రచార వాల్ పోస్టర్ ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కోసం తన ఉద్యోగాన్ని వదులుకున్న శ్రీశైలం కు ఒక నోటు, ఒక ఓటు ఇవ్వాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ఒక పేద బిడ్డకు 90000 92669 నంబర్‌కు ఫోన్ పే గూగుల్ పే ద్వారా ఆర్థిక సహాయం చేయాలని, అలాగే పట్టభద్రుల ఓటర్లందరూ శ్రీశైలం కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల ప్రతినిధులు చిన్న రాములు, లింగస్వామి, లింగమూర్తి గౌడ్ పలువురు పాల్గొన్నారు.

## మై హోమ్ సిమెంట్స్ వారి ఆధ్వర్యంలో

# ఉచిత మహా పశు వైద్య శిబిరం

### - శిబిరాన్నిప్రారంభించిన పశు వైద్యాధికారి శ్రీనివాసరావు
### - మై హోమ్ వైస్ ప్రెసిడెంట్ ఆపరేషన్స్ ఉత్తమ్ సింగ్



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి ఫిబ్రవరి 4 స్థానిక మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేళ్ళచెరువు మరియు సూర్యాపేట జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మఠం పల్లి మండలం చౌటపల్లి గ్రామంలో మంగళవారం ఉచిత మహా పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు ఇట్టి పశు వైద్య శిబిరాన్ని జిల్లా పశు వైద్య అధికారి శ్రీనివాసరావు , మై హోమ్ ఇండస్ట్రీస్ వైస్ ప్రెసిడెంట్ ఆపరేషన్స్ ఉత్తమ్ సింగ్ ప్రారంభించి రైతులకు ఉచితంగా మందులు అందజేశారు. ఇట్టి ఉచిత క్యాంప్ నందు డాక్టర్ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ శైలజ, డాక్టర్ శ్రావణి, డాక్టర్ రమేష్ నాయక్ పాల్గొని ఆవులు 25, ఎద్దులు 80, మేకలు, గొర్రెలు 2530, కోళ్ళు 260, పెంపుడు కుక్కలు 10 మొ.లగు వాటికి ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ పరిసరాల పరిశ్రమల సహకారంతో ఉచిత క్యాంపులు నిర్వహిస్తున్నామని, రైతులందరూ సద్వినిగం చేసుకొని గ్రామంలో పశుసంపదని కాపాడుకోవాలని ఆయన అన్నారు, గ్రామాలలో పశు సంపద రోజు రోజు తగ్గిపోవటం బాధాకరం అని, పశువుల కి పచ్చనీ గడ్డే మంచి ఆహారం అని ,రైతులు ఈ విషయం గమనం లోకి తీసుకోవాలి. అని గ్రామ రైతులను కోరారు. మేము అడగగానే ప్రతి సంవత్సరము ఉచితంగా క్యాంప్ నిర్వహిస్తున్న మై హోమ్ యాజమాన్యం వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజా ప్రతినిధులు క్యాంపు ఏర్పాటు పై హర్శం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చౌటపల్లి గ్రామ ప్రజా ప్రతినిధులు వెంకట నారాయణ, కృష్ణ వేణి నరేష్, సింగారాపు సైదులు,రాంరెడ్డి, లింగయ్య, గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు పరిశ్రమ మైన్స్ జి.యం.శ్రీనివాసరావు, ఏ.జి.యం శ్రీనివాస్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కామారెడ్డి రక్తదాతల సమూహానికి

# ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు

### -దేశంలోనే అత్యధిక యూనిట్లను తలసేమియా చిన్నారులకు అందజేసిన సంస్థగా గుర్తింపు-2306 యూనిట్ల రక్తాన్ని సేకరించి తెలంగాణకే గర్వకారణం



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 4: కామారెడ్డి రక్తదాతల సమూహం మరియు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) లకు భారతదేశంలోని ప్రతిష్టాత్మకమైన ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో చోటు దక్కించుకోవడం జరిగింది. సంవత్సర కాలంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం 22 మెగా రక్తదాన శిబిరాలను నిర్వహించి 2306 యూనిట్ల రక్తాన్ని సేకరించినందుకుగాను ఈ ఘనతను సాధించడం జరిగింది.ఈ సందర్భంగా కామారెడ్డి సమూహ వ్యవస్థాపకులు, అధ్యక్షులు డాక్టర్ బాలు,డాక్టర్ వేద ప్రకాష్ లు మాట్లాడుతూ తల సేమియా చిన్నారుల ప్రాణాలను కాపాడాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని దేశంలోనే సంవత్సరకాలంలో 2306 యూనిట్ల రక్తాన్ని అత్యధిక యూనిట్లను తలసేమియా చిన్నారుల కోసం ఒక సంవత్సర కాలంలో అందజేసిన ఘనతను సాధించిన మొట్టమొదటి సంస్థగా కామారెడ్డి రక్తదాతల సమూహం మరియు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ కు దక్కిందని, ఇప్పటివరకు 4 యూనిట్లకు పైగా రక్తాన్ని చిన్నారుల కోసం అందజేయడం జరిగిందని భవిష్యత్తులో మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహించి చిన్నారుల ప్రాణాలను కాపాడుతామన్నారు. ఈ విజయానికి సహకరించిన రక్తదాతలకు,కళాశాలల యాజమాన్యాలకు, స్వచ్ఛంద సంస్థలకు,మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవార్డును డాక్టర్ బాలు,డాక్టర్ వేదప్రకాష్,జమీల్ హైమద్,గంప ప్రసాద్,పుట్ల అనిల్ కుమార్,ఎర్రం చంద్రశేఖర్,వెంకటరమణ లు అందుకోవడం జరిగింది.

## బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వేంకటేశ్వర్ గౌడ్ కు ఘన సన్మానం



చెన్నూర్/ఫిబ్రవరి 4 (తెలంగాణ పత్రిక):జిల్లా భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ను బీజేపీ మండల శాఖ, పట్టణ కమిటీ ల ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. మంగళవారం చెన్నూరు పట్టణంలోనీ ఆయన స్వగృహంలో బీజేపీ సీనియర్ నాయకులు డివి దీక్షితులు , దేవరనేని సంజీవరావు లతో కలిసి మండల బిజెపి అధ్యక్షులు గిర్నేనీ జనార్ధన్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగాసన్మానించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అభివృద్ధి కోసం తన శక్తి వంచన లేకుండా పనిచేస్తానని, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి గ్రామగ్రా మాన పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. పార్టీ బలోపేతంతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల విజయానికి నా వంతుగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు...

## రేణుక ఎల్లమ్మ కళ్యాణానికి హాజరైన మందముల పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 4 ( తెలంగాణ పత్రిక)ఉప్పల్ న్యూ భరత్ నగర్‌లో చంద్రశేఖర్ రెడ్డి అద్వర్యం లో నిర్వహించిన రేణుకఎల్లమ్మ కల్యాణానికి మందుముల పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. మంగళవారం రేణుక ఎల్లమ్మ కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి కాలనీ వాసులతో కలిసి కల్యాణంలో పా ల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమం లో సల్ల ప్రభాకర్ రెడ్డి ,ప్రశాంత్ రెడ్డి ,కాలనీ సభ్యులు పాల్గొన్నారు

## లక్ష డప్పులు వెయ్యి గొంతులుగా తరలి రావాలి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 04:మాదిగ రిజర్వేషన్ ఏబీసీడీ వర్గీకరణ అమలుకై జరిగే పోరాటంలో భాగంగా లక్ష డప్పులు వెయ్యి గొంతుల మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శనను విజయవంతం కోరుతూ రాజపేటలో మంగళవారం పోస్టర్ ఆవిష్కరణ చేశారు. రాజాపేట మండలాధ్యక్షుడు మోత్కుపల్లి నవీన్ కుమార్ అధ్యక్షతన నర్సాపురం గ్రామాంలో భారత రాజ్యాంగ నిర్మాత అంబెడ్కర్ విగ్రహం వద్ద గోడ పత్రిక ఆవిష్కరించారు. ఈ కార్యమానికి లక్షలాదిగా మాదిగలు మాదిగ ఉపకులాల ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి బీసీ సంఘరాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుకంటి ప్రవీణ్ వర్గీకరణ అమలుకు సంపూర్ణ మద్దతు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎం. ఆర్. పి. ఎస్. జిల్లా నాయకులు ఎర్రగుంట ప్రభాకర్ మాదిగ,ఎం. ఈ. ఎఫ్. జిల్లా అధ్యక్షులు ఇంజ మహేష్ మాదిగ,దుబ్బాసి శ్రీను మాదిగ,ప్రకాష్ మాదిగ,గోల్లూరి ప్రభాకర్ మాదిగ,ముక్క రవిప్రకాష్ మాదిగ,రాంగళ్ళ శీను మాదిగ,దగ్గుల విష్ణు మాదిగ,రాంగళ్ళ అమరేందర్ మాదిగ,దుబ్బాషి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ ఉజ్వల భవిష్యత్ కు దిక్సూచి కేంద్ర బడ్జెట్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 4( తెలంగాణ పత్రిక ) ఫిబ్రవరి నెల 1 వ తేదీన ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ పై హర్షాన్ని వ్యక్తం చేస్తూ ఘాట్కేసర్ లో మండల మున్సిపల్ అధ్యక్షులు బస్వరాజు గౌడ్,మహిపాల్ రెడ్డిల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బిజెపి శ్రేణులతో కలిసి మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకవైపు సంస్కరణలు మరొకవైపు సంక్షేమ పథకాలకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం ఇంకొకవైపు వేతన జీవుల టాక్స్ వెతలను దూరం చేసే విధంగా 12.75 లక్షల వరకు పన్ను రాయితీలను కల్పించడం ద్వారా దేశ ప్రగతి,భవిష్యత్ ను కొత్త పుంతలు తొక్కించే బడ్జెట్ గా దీన్ని ఆయన అభివర్ణించారు.. కానీ రాష్ట్రంలో కళ్ళుండి చూడలేని,అవినీతి కూపల్లో కూరుకుపోయిన రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ పై సన్నాయి నొక్కడం వారి అల్పబుద్ధికి నిదర్శనం కేంద్ర ప్రభుత్వ నిధులు సహకారంతోనే రాష్ట్రంలో జరిగే అభివృద్ధి సంక్షేమం నడుస్తున్న విషయం ప్రజలందరూ గమనిస్తున్నారు అని ఆయన పేర్కొన్నారు.



## బహుజన రాజ్యాధికారం ద్వారా మాత్రమే

# దోపిడీ అసమానతలు పోతాయి

### వర్గ, సామాజిక సిద్ధాంత ఆచరణకై మార్క్స్ - అంబేద్కర్ మార్గమే శరణ్యం-యంసిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపు

నర్సంపేట ఫిబ్రవరి 04 (తెలంగాణ పత్రిక): నర్సంపేట మండలం మాదన్న పేట గ్రామంలో యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సమావేశం కామ్రేడ్ వస్కుల మట్టయ్య అధ్యక్షతన జరిగింది. తొలుత సమావేశం యంసిపిఐ(యు) ప్రజా ఉద్యమాల్లో మరణించిన కామ్రేడ్ కే బి శర్మ, గాదగోని బాబుకు సమావేశం 2 నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించ నైనది ఈ సమావేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ ఈ మధ్యన తెలంగాణ రాష్ట్ర సిపిఎం పార్టీ మహాసభల్లో రాష్ట్ర కార్యదర్శి గా జాన్ వెస్లీ ఎన్నిక తెలంగాణ వామపక్ష ఉద్యమాల్లో చాలా కాలం తరువాత సిపిఎం తీసుకున్న నిర్ణయం ను యంసిపిఐ(యు) స్వాగతం పలుకుతుంది అని అయితే బహుజన లెఫ్ట్ ఫ్రంట్ లాగా అవకాశ వాద నిర్ణయంగా ఈ నిర్ణయం ఉండ కూడదు అని యంసిపిఐ(యు) , సిపిఎం పార్టీకి సూచన చేస్తున్నది.యస్ సి, వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పూనుకోవాలి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద ప్రజల వ్యతిరేకంగా ఉందని కార్పోరేట్ సంపన్న వర్గాల బడ్జెట్ అని ఈ బడ్జెట్ ను తక్షణమే సవరన చేసి ఆమోదించాలని ఫిబ్రవరి 8 వ తేదీన ఎక్కడికక్కడ నిరసన ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దేశం నక్సలైట్ రహిత దేశంగా తయారు చేస్తాం అని ఆదివాసీ ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ బలగాలను



మోహరించి ఎన్కౌంటర్ లు చేయడం దేశానికి ఏం మాత్రం ప్రయోజనం జరుగదు అని అన్నారు. వచ్చే కాలం అంతా ప్రజా పోరాటాల కాలం అని, ప్రజా పోరాటాలకు ప్రజలను సన్నద్ధం చేయాలి అని సంపద సృష్టించె శ్రామిక వర్గం బహుజన వర్గమే అని ఆ బహుజన వర్గ రాజ్యాధికారం కోసం యంసిపిఐ(యు) నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి, వనం సుధాకర్, గోనె కుమారస్వామి, కుంభం సుకన్య, వరికుప్పల వెంకన్న, పెద్దారపు రమేష్, యన్ రెడ్డి హంసా రెడ్డి, యస్ కే నజీర్, వి, తుకారాం నాయక్, మంద రవి పాల్గొన్నారు. కృతజ్ఞతలతో పెద్దారపు రమేష్ జిల్లా కార్యదర్శి – వరంగల్ యంసిపిఐ (యు)

## రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు

# బీఆర్ఎస్ పార్టీకే పట్టాభిషేకం

### - కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బిఆర్ఎస్ పార్టీ మీద బురద చల్లటం మానుకోవాలి-మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాయం నరసింహారావు

(తెలంగాణ పత్రిక):ఫిబ్రవరి 4:ఆళ్లపల్లి మండలం:మండలంలోని మర్కోడు గ్రామంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు పిలుపుమేరకు రానున్న రోజుల్లో మండలంలో జరగబోయే గ్రామపంచాయతీల ఎన్నికల్లో 12 స్థానాలను కైవసం చేసుకోవాలని బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాయం నరసింహారావు,మాజీ జెడ్పిటిసి కొమరం హనుమంతరావు,మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి,మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ నాయకులు ప్రజల దగ్గరకు వచ్చి మీకు ఈ పథకం ఆ పథకం ఇస్తామని మోసం చేసి ఓట్లు వేయించుకొని అధికారం లోకి వచ్చి సంవత్సరం అవుతుంది ఇచ్చిన హామీలు ఇంతవరకు ఏ ఒక్కటి అమలు చేయలేదని తెలిపారు ఇలాంటి ప్రభుత్వానికి మళ్లీ స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజలను రైతులను నిరుద్యోగ యువతీ యువకులను ఓటు అడిగే నైతిక హక్కు అబద్దాల కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని ఘాటైన విమర్శలు చేశారు అసెంబ్లీ సమావేశాలు ఎప్పుడు జరిగినా కేటీఆర్ హరీష్ రావు వేసిన ప్రశ్నలకు అర్థం కాక కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రులుకు ఎమ్మెల్యేలుకు ఏమి చెప్పాలో తెలియట్లేదని తెలిపారు ఇచ్చిన ఆరు పథకాలను గంగలో కలిపారని తెలిపారురానున్న పంచాయతీ ఎన్నికల్లో ఆళ్లపల్లి మండలంలో 12 గ్రామపంచాయతీ స్థానాలను మొత్తం కైవసం చేసుకుంటామని తెలియజేశారు బీఆర్ఎస్ పార్టీ అంటే బ్రాండ్ అని



ప్రజల గుండెల్లో తెలంగాణ ఉద్యమకారుడు ముద్దుబిడ్డ కేసీఆర్ కు ఉన్న స్థానం ఎవరికి లేదని తెలియజేశారు ఇప్పుడైనా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బీఆర్ఎస్ పార్టీ మీద బురద చల్లడం విమర్శించడం మానుకోవాలని తెలిపారు కాంగ్రెస్ పార్టీకి ఓట్లతో బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు యాసారపు బాబు,తాళ్లపల్లి సాయన్న,డిసిసిబి చైర్మన్ గొగ్గల రామయ్య,మాజీ సర్పంచులు కొమరం శంకర్ బాబు,కొమరంనరసింహారావు,పాయం వెంకటనారాయణ,మాజీ సర్పంచ్ ప్రేమకళ,కంచర్ల రవి,ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి రాంబాబు, బాబు,కనకయ్య,ఆదామ్, ఖయ్యూం వెంకన్న,జగన్,వేమూరి. సత్యనారాయణ,సతీష్.రాంబాబు, బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేశ ఉజ్వల భవిష్యత్ కు దిక్సూచి కేంద్ర బడ్జెట్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ ఫిబ్రవరి 4( తెలంగాణ పత్రిక): ఫిబ్రవరి నెల 1 వ తేదీన ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ పై హర్షాన్ని వ్యక్తం చేస్తూ ఘాట్కేసర్ లో మండల మున్సిపల్ అధ్యక్షులు బస్వరాజు గౌడ్, మహిపాల్ రెడ్డిల ఆధ్వర్యంలో పెద్దఎత్తున బిజెపి శ్రేణులతో కలిసి మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఒకవైపు సంస్కరణలు మరొకవైపు సంక్షేమ పథకాలకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడంఇంకొకవైపు వేతన జీవుల టాక్స్ వెతలను దూరం చేసే విధంగా 12.75 లక్షల వరకు పన్ను రాయితీలను కల్పించడం ద్వారా దేశ ప్రగతి,భవిష్యత్ ను కొత్త పుంతలు తొక్కించే బడ్జెట్ గా దీన్ని ఆయన అభివర్ణించారు..కానీ రాష్ట్రంలో కళ్ళుండి చూడలేని,అవినీతి కూపల్లో కూరుకుపోయిన రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ పై సన్నాయి నొక్కడం వారి అల్పబుద్ధికి నిదర్శనంకేంద్ర ప్రభుత్వ నిధులు సహకారంతోనే రాష్ట్రంలో జరిగే అభివృద్ధి సంక్షేమం నడుస్తున్న విషయం ప్రజలందరూ గమనిస్తున్నారు అని ఆయన పేర్కొన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి పెద్ద ఎత్తున భక్తుల ప్రత్యేక పూజలు

### - సుధీర ప్రాంతాల నుండి తరలివస్తున్న భక్తులు

### ...ఆలయ నిర్మాణంలో భక్తులు భాగస్వామ్యం కావాలని పిలుపు...



చిగురుమామిడి,ఫిబ్రవరి 04(తెలంగాణ పత్రిక):కోరిన కోరికలు తీరుస్తూ కొంగు బంగారంగా వెలిగొందుతున్నటువంటి కరీంనగర్ జిల్లా చిగురుమామిడి గ్రామ శివారులోని శ్రీస్వయంభు పామ్ బండ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దివ్య క్షేత్రం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది.శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి వారికి,శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి శ్రీశ్రీశ్రీ గురూజీ ఉమేష్ స్వామి చేతులమీదుగా అత్యంత వైభవపీతంగా పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.పెద్ద ఎత్తున హాజరైన భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణంలో భక్తులు భాగస్వామ్యం కావాలని,భక్తులు తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు.

ఆలయ నిర్మాణం పనులు 80శాతం పూర్తయ్యాయని స్వామివారి భక్తులు సహకరిస్తే త్వరలోనే విగ్రహ ప్రతిష్ట జరుగుతుందని చెప్పారు.మరో కొండగట్టుగా దినదిన అభివృద్ధి చెందుతున్న పాంబండ శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణంలో భక్తులు భాగస్వామ్యం అయి జన్మధాన్యం చేసుకోవాలన్నారు.ఈ పూజ కార్యక్రమంలో కరీంనగర్,సిద్ధిపేట,హుస్నాబాద్, హైదరాబాద్, మానకొండూర్, వరంగల్,పెద్దపల్లి సుధీర ప్రాంతాల నుండి భక్తులు షష్టి పూజలో పాల్గొన్నారు.

## మోడీకి పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 4 ( తెలంగాణ పత్రిక):మంగళవారం కాప్రా డివిజన్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యం లో నే తాజీ నగర్ చౌరస్తా లో కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నేతృత్వంలో ఆర్థిక మంత్రి నిర్మలసీతారమన్ మధ్యతరగతి దిగువ తరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకొని ప్రవేశ పెట్టినటువంటి బడ్జెట్ 12 లక్షలు వరకు ఆదాయపు పన్ను మినహాయింపును అభినందిస్తూ మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సెల్ మెంబర్ ఏ .వినోద్ , డివిజన్ అధ్యక్షులు ఎం .శాంతికిరణ్ సీనియర్ నాయకులు సకీలం రాజు నాగరాజు గుప్త,ఎస్.మహేందర్ రెడ్డి దేశాయ్,దుర్గ, రవిసితరం, లింగారి హరీష్,నిత్యానంద్ ,వై .పి . శ్రీనివాస్, సోమేశ్వర, వంశారాజ్ రాజు, ఎస్. నవీన్,ధరమేష్ , నరేష్ , సుదేశ్ నాయకులు పాల్గొనారు.

## డాక్టర్ లక్ష్మణ్ ను కలిసిన ఐ హెచ్ ఆర్ ఓ పంజాల శ్రావణ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 4 ( తెలంగాణ పత్రిక) బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో రాజ్యసభ సభ్యులు బిజెపి జాతీయ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్ గారిని, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు మాజీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ గారిని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్. బాధ్యతలు తీసుకున్నాక మర్యాదగా కలిసి పెద్దల ఆశీస్సులు తీసుకున్నారు. పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి

## శబ్ద కాలుష్యం వాహనాల సీజ్



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 4:కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందిరా చౌక్ వద్ద, గత నెల రెండు నెలల నుండి పట్టణంలోని వివిధ ప్రాంతాలలో అధికంగా శబ్ద కాలుష్యాన్ని కలిగించే మోటార్ సైకిల్ యొక్క సైలెన్సర్లను తీసి, వాటి యజమానులపై మోటార్ వాహనాల చట్టానికి అనుగుణంగా కేసులు నమోదు చేసి, అట్టి వాహనాల నుంచి దాదాపుగా 65 సైలెన్సర్లను సీజ్ చేయగా, వాటిని ఎ.ఎస్.పి, చైతన్య రెడ్డి, ఐపీఎస్, డీఎస్పీ కామారెడ్డి ఆధ్వర్యంలో, రోడ్డు రోలర్ తో ధ్వంసం చేయడం జరిగింది. తదుపరి ఏఎస్పీ, మోటార్ వాహనదారులను ఉద్దేశించి మాట్లాడుతూ, అధిక శబ్దాన్ని ఇచ్చే సైలెన్సర్ లను వాడటం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయని, శబ్ద కాలుష్యం చేయకూడదని చెపుతూ,ఇక మీదట పట్టణములో గాని, ఇతర ప్రాంతాలలో గాని అధిక శబ్ద కాలుష్యాన్ని కలిగించే మాడిఫైడ్ సైలెన్సర్లను వాడిన యెడల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్హెచ్ఓ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్ఐ శ్రీరామ్, ట్రాఫిక్ ఎస్ఐ మహేష్ మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## దశదిన కర్మ కార్యక్రమానికి 50 కేజీల బియ్యం అందజేసినబిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట ఫిబ్రవరి 04 (తెలంగాణ పత్రిక) నర్సంపేట మండలం గురజాల గ్రామానికి చెందిన పసునూరి నర్సమ్మ ఇటీవల అకాల మరణం చెందిన విషయం తెలుసుకొని వారి దశదిన కర్మ కార్యక్రమానికి 50 కేజీల బియ్యం అందజేసిన బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఆముదాల సతీష్ , ఆముదాల సంపత్ , పుంజాల సురేష్ , ఆముదాల రమేష్ , ఆముదాల రాము , తాటికాయల మహేందర్ , మైసు నాగరాజు , పసునూటి శివశంకర్ , పుంజాల రమేష్ , చిన్న పెల్లి హరీష్ , ఆరేపల్లి మహేందర్ , పుంజాల సుమన్ , నర్సయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రథసప్తమి హోమం

చిగురుమామిడి,ఫిబ్రవరి04 (తెలంగాణ పత్రిక): చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలోని చారిత్రక శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం రథసప్తమి పర్వదినం సందర్భంగా ఆలయంలో వైభవంగా ఆదిత్య హృదయ హోమం నిర్వహించారు ఆలయ అర్చకులు శేషం నవీనాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ హోమంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.రథసప్తమి రోజున సూర్యభాగవానున్ని ధ్యానం చేయడం వల్ల సకల శుభాలు కలుగుతాయన్నది రథసప్తమి వ్రతము చే సూర్యభగవానుని అనుగ్రహముచే ఆయురారోగ్యాది సకల సంపదలు పొందుతారనిభక్తుల విశ్వాసం ఈ కార్యక్రమంలో ఆలయ రికార్డు అసిస్టెంట్ బూట్ల కవిత,ఆలయ ధర్మకర్త గట్టు మల్లయాదవ్,దాసరి శ్రీనివాస్ పద్మ,కంది శంకర్, తిరుపతి,బొల్లబత్తిని రవీందర్,సత్యనారాయణ దేవేందర్,రాజు,నిజానం శ్రీనివాస్, రంజిత్, రాజకుమార్ గ్రామస్తులు భక్తులు తదితరులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడలకు సనుగుల క్రీడాకారుడు ఎంపిక




చందుర్తి మండలం. తెలంగాణ పత్రిక.ఫిబ్రవరి 04.అదిలాబాద్ జిల్లా కేంద్రంలో జనవరి 4వ తేదీ నుండి 7వ తేదీ వరకు జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడా పోటీలకు చందుర్తి మండలం సనుగుల గ్రామానికి చెందిన ఎండి,ఆజీద్ మేరాజ్ ఎంపికయ్యాడు.ఈ సందర్భంగా సనుగుల గ్రామ తాజా మాజీ సర్పంచ్ లింగంపల్లి కరుణాకర్ మాట్లాడుతూ, ప్రతి యువకుడు చదువుతో పాటు, క్రీడాల పై కూడా శ్రద్ధ పెట్టాలని చెప్పుకొచ్చారు . 71 వ సీనియర్ కబడ్డీ క్రీడా పోటీలకు అజిద్ ఎంపిక పట్ల గ్రామస్తులు, పలువురు నాయకులు,హర్షం వ్యక్తం చేశారు.

## నూతన సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన నిమ్స్ హాస్పిటల్ బృందం





ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 04 (తెలంగాణ పత్రిక):-ఇబ్రహీంపట్నం మండలం నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన జగదీష్ ని నిమ్స్ హాస్పిటల్ బృందం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ జగదీష్ మాట్లాడుతూ,అన్నివర్గాలను కలుపుకుని ప్రజల అండదండలతో పట్టణంలో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా కఠినచర్యలు తీసుకుంటామని,ట్రాఫిక్ ను క్రమబద్ధీకరిస్తామ ని,సామాన్య ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని తెలియజేస్తూ, తనకు శుభాకాంక్షలు తెలియజేసిన నిమ్స్ హాస్పిటల్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.సీఐని కలిసిన వారిలో భాష,శశికాంత్,శివ, సాయి,శశి,రాకేష్ ఉన్నారు.

## కుక్కల దాడిలో ఇరువై ఐదు గొర్రెల మృతి....



పాలకుర్తి ఫిబ్రవరి 04(తెలంగాణ పత్రిక):కుక్కల దాడిలో ఇరువై ఐదు గొర్రెలు మృతి చెందిన సంఘటన పాలకుర్తి మండలం చెన్నూర్ గ్రామంలో చోటు చేసుకుంది.గ్రామానికి చెందిన జోగు అశోక్ రోజు మాదిరిగానే వారి గృహ వద్ద ఉన్న దొడ్డిలో గొర్రెలను ఉంచాడు. మంగళవారం తెల్లవారు జామున కుక్కలు మంద పై దాడిచేసి 25( ఇరువై ఐదు) గొర్రెలను చంపేశాయి. ఉదయం అశోక్ దొడ్డి వద్దకు వెళ్లగా కుక్కలు చేసిన విధ్వంసం చూసి తట్టుకోలేకపోయాడు.మృతిచెందిన గొర్రెల విలువ సుమారు మూడు లక్షల యాబై వేలు (3,50,000)ఉంటుందని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని అశోక్ కోరాడు.కుక్కల బెడదతో ప్రజలు, రైతులు తీవ్రభయాందోళనకు గురవుతున్నారు. కుక్కల బారినుంచి దూడలు, గొర్రెలు, మేకలను కాపాడాలని అధికారులను కోరుతున్నారు.

## రైలులో నుంచి పడి ఒకరి మృతి



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04రైలులో నుంచి జారి పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని సిర్నాపల్లి శివారులో మంగళవారం చోటు చేసుకుంది. నిజామాబాద్ నుంచి కామారెడ్డి వైపు వెళ్తున్న రైలులో నుంచి పడి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఈ మేరకు రైల్వే అధికారులకు సమాచారం అందించారు.

## గుడుంబా తయారీ స్థావరాలపై దాడులు.. పలువురిపై కేసు నమోదు

చింతలమానేపల్లి,: చింతలమానేపల్లి మండల కేంద్రంతో పాటు లంబడిహెట్టి, రణవెల్లి, దిందా, గూడెం గ్రామాల్లో మంగళవారం గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ సిఐ రవి తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. 20 లీటర్ల నాటుసారాయి బాటిళ్లు స్వాధీనం చేసుకొని ముగ్గురు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. గుడుంబా తయారీ, గంజాయి, మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పిం చారు.



# స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ అన్నిగ్రామ పంచాయతీలలో పోటీ చేస్తుంది

## ఎంపీటీసీ ప్రాదేశిక స్థానాలకు బీజేపీ బరిలో నిలుస్తుంది -బీజేపీ మండల అధ్యక్షులు వెంకట శివ

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి ఫిబ్రవరి 04 రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం అవుతున్నట్లు కనిపిస్తున్న తరుణంలో మండలంలో ఉన్న అన్ని గ్రామాల బీజేపీ కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికలలో తమ సత్తా చాటాలని మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు వెంకట శివ పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు క్యాడర్ ను సిద్ధం చేసేందుకు మండల పార్టీ త్వరలో సమావేశాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 29 గ్రామ పంచాయతీ లలో బీజేపీ అభ్యర్థులను పోటీలో నిలబెట్టేందుకు ఆలోచన చేస్తున్నట్లు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని బీజేపీ కార్యకర్తలతో గ్రామ స్థాయి మండల స్థాయి సమావేశాలు నిర్వహించి పోరుకు సిద్ధం కానున్నట్లు పేర్కొన్నారు ఎంపీటీసీ ఎన్నికలకు సైతం పోటీ స్థానిక పోరులో ఎంపీటీసీ స్థానాలలో పోటీకి నిలబడే ఆలోచన ఉందని, బలమైన ఎంపీటీసీ స్థానాన్ని ఎంచుకుని గెలుపు లక్ష్యంగా పనిచేయనున్నట్లు



పేర్కొన్నారు. పథకాల మాయలో ప్రజలు పడవద్దు స్థానిక ఎన్నికలలో గెలిసేందుకు పాలక పార్టీ మళ్ళీ పథకాల అమలు తో మరోసారి తెలంగాణా ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు.

# విఆర్ఏలను అరెస్టు చేయడం సరికాదు

## - గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం సిద్దిపేట జిల్లా మాజీ అధ్యక్షుడు మిద్దె కిష్టయ్య



కొండపాక, జనవరి 04, (తెలంగాణ పత్రిక): వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, మరణించిన వీఆర్ఏల స్థానంలో కారుణ్య నియామకాలు చేపట్టాలని తెలంగాణ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు మిద్దె కిష్టయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొండపాక మండల కేంద్రంలో మంగళవారం వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని మరణించిన వీఆర్ఏల స్థానంలో కారుణ్య నియామకాలు చేపట్టాలని వారు చలో హైదరాబాద్ పిలుపునిస్తే వివిధ ప్రభుత్వ శాఖలలో విధులు నిర్వహిస్తున్న వారిని అరెస్టులు చేయడం ప్రభుత్వానికి తగదని మిద్దెకిష్టయ్య అన్నారు. ఈ సందర్భంగా కిష్టయ్య మాట్లాడుతూ ముందస్తు అరెస్టుల చేయడం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వీఆర్ఏలను వివిధ శాఖలలోకి ప్రమోట్ చేస్తూ జీవో విడుదల చేశారని, అదే సందర్భంలో 61 సంవత్సరాలు నిండిన, మరణించిన వారి యొక్క వారసులకు ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటించారన్నారు. ఈ ప్రభుత్వం కూడా అధికారంలోకి వస్తే వెంటనే వారసులందరినీ వివిధ శాఖలోకి వెళ్లిన వారిని రెవెన్యూ వ్యవస్థలోనే కొనసాగిస్తామని అనేక సందర్భాలలో ప్రకటించారన్నారు. వారసులకు ఉద్యోగం ఇవ్వలేక రెవిన్యూ వ్యవస్థలో విలీనం చేయలేక వీఆర్ఏల అందర్నీ ఆందోళనకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడానికి శాంతియుత ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి అరెస్టులను నిలిపివేసి 60 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల వారసులందరికీ నియామకాలు చేపట్టి రెవెన్యూ వ్యవస్థను పటిష్ట పరచాలని కోరారు. వారు చేస్తున్న పోరాటానికి మా మద్దతు ఉంటుందని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో తూపాగ్రా సత్తయ్య, బొందయ్య, నరసింహులు తదితరులు ఉన్నారు.

# -విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధం ... రూ.5లక్షలు ఆస్తి నష్టం

నర్సాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి:04( తెలంగాణ దినపత్రిక )విద్యుదాఘాతం కారణంగా "అంస్సి భాయి ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లోఉన్న వస్తువులు, పత్రాలు కాలి పోవడంతో బాధితురాలు కన్నీరు మున్నీరుగా విలపించింది. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. ప్రమాదంలో సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన బాధితురాలిని ప్రభుత్వమే ఆదుకోవాలని "వినోద్ నాయక్ గిరిజన జన సమితి" తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు" విజ్ఞప్తి చేశారు,విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధం-రూ. 5లక్షలు ఆస్తి నష్టంమెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ , చిలిప్ చేడ్ మండల,రహీంగూడ తండా పంచాయతీ కేంద్రంలోని విద్యుదాఘాతంతో "దేవాషోత్ లంబాడి అంశీ భాయి"అనే చుట్టుపక్కల ఫైన రేకులు ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. సొంత పనిమీద బయటకు వెళ్లి వచ్చే సరికి ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో కేకలు వేసింది. చుట్టా ప్రక్క వాళ్లు వచ్చి మంటలను ఆర్పేటప్పటికే ఇల్లు పూర్తిగా కాలిపోయింది. దీంతో బాధితురాలు కన్నీరుమున్నీరుగా విలపించింది,ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో కరెంట్ షాక్ తో ఇల్లు కాలిపోవడంతో వస్తువులతో



పాటు, 2 తులాల బంగారం, పట్టా పాస్ పుస్తకాలు, ఎల్ఐసీ బాండ్ పేపర్లు,పిల్లల చదువుతున్న పుస్తకాలు ఇతర సామాన్లు కాలిపోయాయని "అంశీ భాయి బోరుమంది. సుమారు 5 లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగిందని, ప్రభుత్వమే ఆమెను ఆదుకోవాలని,"గిరిజన జన సమితి"తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు వినోద్ నాయక్" కోరారు

# డ్రైవర్ గారూ.!మీ సేవలు అపూర్వం.. ఘనంగా యాకాంతం పదవీ విరమణ వేడుక..




(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి ఫిబ్రవరి 4: డ్రైవర్ గారు మీ సేవలు అపూర్వమని ఆర్టీసీ ఉద్యోగులతో పాటు పలువురు పదవి విరమణ గ్రహీత యాకాంతం గౌడు సేవలను కొనియాడారు.మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ కొయ్యడి యాకాంతం గౌడ్ పదవీ విరమణ,పృధివి దివ్య దంపతుల కూతురు చిన్నారి యశోనిక బర్త్ డే వేడుక లు పర్వతగిరి మండలం అన్నారంలో మంగళవారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా యాకాంతం శోభ దంపతులను ఆర్టీసీ ఉద్యోగులు బంధుమిత్రులు గ్రామస్తులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు.చిన్నారికి ఆశీస్సులు ఆహూతులు మాట్లాడుతూ..సుమారు 28 సం.ల పాటు ఆర్టీసీ డ్రైవర్ గా రిమార్కులు లేకుండా ఉత్తమ సేవలు అందించిన యాకాంతం గౌడ్ తో పాటు కుటుంబం సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.యాకాంతం గౌడ్ మాట్లాడుతూ తనకు ఉద్యోగ జీవితం సంతృప్తినిచ్చిందని, అధికారులకు తోటి ఉద్యోగులకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు ఉద్యోగులు జర్నలిస్టులు వివిధ పార్టీల నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఇటీవల చేపట్టిన కులగణనలో అవకతవకలు

## ప్రభుత్వం వెంటనే సరి చేయాలి. వరిపల్లి అనిల్ కుమార్

(మహబూబాబాద్ జిల్లా, తెలంగాణ పత్రిక ప్రతినిధి):- ఫిబ్రవరి 4. మహ బూబాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో, సోషల్ జస్టిస్ పార్టీ స్టేట్ యూత్ ప్రెసిడెంట్ వరిపల్లి అనిల్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల చేపట్టిన కులగణన ప్రక్రియలో, తీవ్ర అవకతవకలు చోటు చేసుకున్నాయి. కులగణనలో బీసీల యొక్క అసలైన జనాభా గణాంకాల్లో తప్పులు ఉన్నాయని మేము గమనిస్తున్నాం. ఈ గణనను ప్రభుత్వం పారదర్శకంగా నిర్వహించాలని, అసలైన లెక్కలు బయట పెట్టాలనీ అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. బీసీల జనాభా తగ్గించబడితే, రిజర్వేషన్లు, ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి అవకాశాలు, ఇది బీసీ వర్గాల హక్కులకు తీవ్ర నష్టం కల్గుతుంది. కాబట్టి, ఈ గణనలో జరిగిన తప్పుడు లెక్కలను ప్రభుత్వం వెంటనే సరిచేసి, నిజమైన గణాంకాలను విడుదల చేయాలి.కులగణనలో జరిగిన తప్పిదాలను బహిర్గతం చేయాలి. నిపుణులతో కూడిన కమిటీ ఏర్పాటు చేసి, తిరిగి గణన చేయాలి. అసలైన బీసీ జనాభా ప్రకారం ప్రభుత్వ పథకాలను అమలు చేయాలి. ఈ డిమాం డ్లను నెరవేర్చకపోతే, బీసీ సామాజికవర్గాలతో కలిసి త్వరలోనే పెద్దఎత్తున ఆందోళన చేపట్టనున్నాం.



ఈ పోరాటం బీసీల హక్కుల కోసం, సమాజానికి న్యాయం కోసం చేపడుతాం. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించాలని, లేనిపక్షంలో బీసీల హక్కుల కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, సోషల్ జస్టిస్ పార్టీ స్టేట్ యూత్ ప్రెసిడెంట్ వరిపల్లి అనిల్ కుమార్ హెచ్చరించారు.

## పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ -2025 లో జిల్లాకు 26 పతకాలు




నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04పతకాలు సాధించిన పోలీసులను అభినందించిన ఇంచార్జ్ కమిషనర్ సింధు శర్మ. తెలంగాణ రాష్ట్ర 3వ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2025 కరీంనగర్ లో నిర్వహించారు. పోలీస్ మీట్ లో బాసర జోన్-2 తరపున నిజామాబాద్ క్రీడాకారులు సత్తా చాటారు. వివిధ రంగాలలో 61 మంది క్రీడాకారులు పాల్గొని 26పతకాలు సాధించారు. క్రీడాకారులను నిజామాబాద్ ఇన్చార్జ్ పోలీస్ కమిషనర్ సి.హెచ్. సింధు శర్మ అభినందిం చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) జి. బస్వా రెడ్డి అడిషనల్ డీసీపీ (ఏ ఆర్) కె. రామ్ చంద్రరావు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి శ్రీనివాసరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు హెచ్. సతీష్ (అడ్మిన్) యు. తిరుపతి (ఎంటిఓ) కే. శ్రీనివాస్ (వెల్ఫేర్), శేఖర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## పది పరీక్షలలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

### - ఎంఈఓ దోమకొండ అంజయ్య



దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి04(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట భూంపల్లి మండలం ఖాజీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం మండల విద్యాధికారి దోమకొండ అంజయ్య సందర్శించి పదవ తరగతి విద్యార్థులకు పాఠాలు బోధించారు.ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు ఎంతో కష్టపడి చదివి మార్చ్ లో జరిగే పది పరీక్షల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు.తల్లిదండ్రులకు, పుట్టిన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించి వారి అనుభవ పాఠాలు చెప్పారు.పదవ తరగతి జీవితాలకు మొదటి మెట్టు లాంటిదని ఇక్కడి నుండి ఎదురు తిరిగి చూడకుండా అంచలంచలుగా ఎదుగుతూ ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు జగన్మోహన్, రాజు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్



కొండపాక, జనవరి 04, (తెలంగాణ పత్రిక): జడ్పిహెచ్ఎస్ బాయ్స్ కొండపాక యందు మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు సముద్రాల శ్రీనివాస్, గర్ల్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విట్టల్ నాయక్ పాల్గొన్నారు. బహుమతి ప్రధానోత్సవంలో మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి విజేతలు బహుమతులు అందించారు. మొదటి బహుమతి ఎన్ సాత్విక జెడ్పి గర్ల్స్ హై స్కూల్, రెండవ బహుమతి వై హర్షిత కేజీబీవీ కొండపాక, మూడో బహుమతి ఎస్ భారతి కేజీబీవీ కొండపాక పొందారు. ఇట్టి కార్యక్రమంలో వివిధ పాఠశాల నుండి విచ్చేసిన ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కరెంటు సమస్యపై రైతన్న కన్నెర్ర.. సబ్ స్టేషన్ ఎదుట నిరసన

ముథోల్, : రాష్ట్రంలోని కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో ఆందోళనలు పెల్లుబికుతున్నాయి. అన్ని వర్గాల ప్రజలు రోడ్లమీదకు వచ్చి ఆందోళనలు చేపడుతున్నారు. తాజాగా నిర్మల్ జిల్లా ముథోల్ మండలంలోని విట్టోలి గ్రామంలో కరెంటు సమస్యను నిరసిస్తూ రైతులు సోమవారం ముథోల్‌లోని సబ్ స్టేషన్ వద్ద నిరసన తెలిపారు ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. విట్టోలి గ్రామానికి చెందిన ఫీడర్‌లో సమస్య ఉండడంతో మూడు, నాలుగు రోజుల నుంచి కరెంటు సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని తెలిపారు. కరెంటు పోయిన తర్వాత సమాచారం ఇచ్చినా కూడా లైన్‌మన్ శ్రీమన్నారాయణ దాదాపు 4 నుంచి 5 గంటల వరకు సరిచేయకపోవడంతో పంటలు ఎండుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మక్క చుంచు దశలో ఉన్న సమయంలో కరెంట సమస్య రావడంతో తీవ్రంగా నష్టపోతామని వాపోయారు. తక్షణమే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ఏఈ శ్రీకాంత్‌ను వివరణ కోరగా.. విట్టోలి ఫీడర్ సమస్యను సోమవారంతో పూర్తి చేసినట్లు తెలిపారు. రోడ్డు విస్తరణ పనులు జరుగుతుండడంతో వైర్లు కిందికి వచ్చి పోల్స్ విరగడంతోనే సమస్య ఏర్పడిందని దాని పరిష్కారానికి ఆర్అండ్‌బీ అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని వివరించారు.



# కుల గణన చారిత్రాత్మక నిర్ణయం

**- కులగణనలో పాల్గొనని కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు, దానిపై మాట్లాడే అర్హత లేదు- బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు**

కరీంనగర్ ఫిబ్రవరి 04 (తెలంగాణ పత్రిక) :కాంగ్రెస్ మాట ఇస్తే మడమ తిప్పదని, ఇచ్చిన మాట ప్రకారం కుల గణన, సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి, ఆ నివేదికను అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టడం చారిత్రాత్మకమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. ఈరోజు సువర్ణ అక్షరాలతో లెక్కించదగ్గ రోజు అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం మీడియాతో వెలిచాల రాజేందర్ రావ్ మాట్లాడుతూ అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో భాగంగా ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య, రాజకీయ, కుల సర్వే -2024 నివేదికను ఇవాళ శాసనసభలో సీఎం రేవంత్, మండలిలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టడం హర్షనీయమని పేర్కొన్నారు. 4 ఫిబ్రవరి, 2024 కులగణనకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. సర్వేలో 3.54 కోట్ల కుటుంబాలు పాల్గొన్నాయని, 75 అంశాల ప్రాతిపదికగా సర్వే జరిగిందని రాష్ట్రవ్యాప్తంగా 1,03,889 ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లతో సర్వే నిర్వహించడం రికార్డు అని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 6 నవంబర్, 2024న ప్రారంభమైన సర్వే 25 డిసెంబర్, 2024 వరకు 50 రోజుల పాటు కొనసాగడం కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు గొప్ప నిదర్శనమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు రాజేందర్ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సరిగ్గా ఏడాదిలోపు ఈ నిర్ణయం నివేదికగా మారి సభముందుకు వచ్చిందని, ఇది ఓ చరిత్రాత్మక సందర్భం అని పేర్కొన్నారు. సర్వే తయారీలో కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ సంఘాలు, మేధావుల అభిప్రాయాలతో పాటు కర్ణాటక, బిహార్ సహా వివిధ సర్వేలను క్షుణ్ణంగా అధ్యయనం చేసిందని, ఇది ఆషామాషీగా చేసిన సర్వే కాదని



పేర్కొన్నారు. ఈ సర్వే ద్వారా సేకరించిన డేటాను షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, రాష్ట్రంలోని ఇతర బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి విధానాల రూపకల్పన చేయడానికి ప్రభుత్వం ఉపయోగిస్తుందని తెలిపారు. కులగణన సమగ్ర సర్వేలో పాల్గొనని కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్ కులగణన పై మాట్లాడే అర్హత లేదని రాజేందర్ రావ్ మండిపడ్డారు. సమగ్ర సర్వే వల్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు మస్తుండడంతో వారు జీర్ణించుకో లేకపోతున్నారని విమర్శించారు. సమగ్ర సర్వే గురించి వారికి ప్రస్తావించే అర్హత కూడా లేదని సూచించారు. బీఆర్ఎస్ నేతలు ప్రజలను గందరగోళంలోకి నెట్టివేసేందుకు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పరంగా 42 శాతం టికెట్లు అందిస్తామని ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించడం హర్షనీయమని పేర్కొన్నారు. పేదల అభ్యున్నతి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని వెలిచాల రాజేందర్ రావు తెలిపారు.

# రాజకీయ పార్టీలు సహకరించాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 4(తెలంగాణ పత్రిక ) భద్రాచలం మరియు సారపాక గ్రామపంచాయతీల లో ఓటరు జాబితా వివిధ దశల తయారీ, ప్రచురణ మరియు అభ్యంతరాల స్వీకరణ పై జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన అధ్యక్షతన మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశం మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం జనవరి 30వ తేదీన విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం భద్రాచలం మరియు సారపాక గ్రామపంచాయతీలో ఓటరు జాబితా తయారు చేయడం, ప్రచురణ మరియు అభ్యంతరాల స్వీకరణ ఫిబ్రవరి 3 నుండి 7వ తేదీ వరకు పూర్తి చేయుటలో రాజకీయ పార్టీలు సహకరించాలని అన్నారు. భద్రాచలం గ్రామపంచాయతీలో 41 వేల ఎనిమిది మంది ఓటర్లు మరియు సారపాక లో 19044 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఓటర్ల జాబితాలో ఏదైనా తప్పులు లేదా మార్పులు ఉన్నట్లయితే లికిత పూర్వకంగా స్థానిక ఎంపీడీవోలకు ఆరవ తేదీ సాయంత్రంలోగా అందజేయాలని తెలిపారు. ఫిబ్రవరి 7వ తేదీన తుది జాబితా విడుదల చేస్తామని ఆమె అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, నేషనల్ కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, సిపిఐ మరియు సిపిఎం రాజకీయ పార్టీల అధ్యక్షులు, కార్యదర్శులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ పై కేసు వెనక్కి తీసుకోవాలి

**-మంచిర్యాల జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం గౌరవ అధ్యక్షులు ఈద లింగయ్య-**

చెన్నూర్/ఫిబ్రవరి 4 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామపంచాయతీ పరిదిలోనీ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనుల్లో బాగంగా ఇటీవల జరిగిన ప్రమాదంలో తల్లి కూతుర్లు మరణించిన ఘటనలో ఫీల్డ్ అసిస్టెంట్ పై పెట్టిన కేసును వెనక్కి తీసుకోవాలని మంచిర్యాల జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం గౌరవ అధ్యక్షులు ఈద లింగయ్య డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనుల్లో బాగంగా పనులు జరుగుతుండగా ప్రమాద వశాత్తూ తల్లి కూతుర్లు మరణించడంబాధాకరమన్నారు.పని ప్రదేశంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కూలీలకు ఫీల్డ్ అసిస్టెంట్లు పనుల సందర్భంగా చెప్పడం జరుగుతుందనీ స్పష్టం చేశారు. కూలీలు తమ పనుల్లో ఉం డగా ప్రమాద వశాత్తూ జరిగిన ఘటనలో ఫీల్డ్ అసిస్టెంట్ ను ముద్దాయిగా చేయడం సరికాదన్నారు. రాష్ట్ర ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం నాయకులు వెంటనే స్పందించి ఫీల్డ్ అసిస్టెంట్ మీద నమోదైన కేసును వెనక్కు తీసుకునేలా కృషి చేయాలని, ఇదే సందర్భంలో అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్ కు తగిన న్యాయం చేయాలని కోరారు.



# శాంతినికేతన్ హైస్కూల్ లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు




యాచారం ఫిబ్రవరి 04 (తెలంగాణ పత్రిక):-ప్రతి ఒక్కరు విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంపిక చేసుకొని,క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకొని,భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలవాలని శాంతినికేతన్ హైస్కూల్ కరస్పాండెంట్,ప్రిన్సిపాల్బోధాసు శ్రీనివాస్ అన్నారు.మంగళ వారం పాఠశాలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.ఒక్కరోజు పాలనలో విద్యార్థులు నాయకులుగా,ప్రజా ప్రతి నిధులుగా,అధికారులుగా,ఉపాధ్యాయులుగా తమ పాత్రలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకున్నారని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధన చేసిన విధానం పలువురిని ఆకట్టుకుంది.విద్యార్థులకు స్వయంగా అనుభవం కోసమే,ఉపాధ్యాయ వృత్తి పట్ల గౌరవం పెంచడం కోసమే స్వపరిపాలన దినోత్సవం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ స్వపరిపాలన దినోత్సవంలో సీఎంగా మని చైతన్య,హోం మినిస్టర్ గా చందు మణి,ఎడ్యుకేషన్ మినిస్టర్ గా అనురాధ,ఎంపీ గా ఇర్ఫాన్,ఎమ్మెల్యే గా పూజ,డీ ఈఓ గా మణి దీప్,ఎం ఈ ఓ గా అనుపల్లవి,ప్రధానోపాధ్యా యులు గా మహాలక్ష్మి వ్యవహరించారు.ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం,సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గా గుమాసు. ముత్తయ్య, ఏదులాపురం. గోపాలరావు ఎన్నిక.




పినపాక నియోజకవర్గ ప్రతినిధి,, జనవరి 04,,తెలంగాణ పత్రిక : ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) అనుబంధ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గా గుమాసు .ముత్తయ్య, ఏదులాపురం. గోపాలరావు లను పాల్వంచ కేటీపీఎస్ ప్రాంగణంలో జరిగిన గ్రామపంచాయతీ కార్మికుల జిల్లా మహాసభలో ఎన్నుకున్నట్లు టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సభలో జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని, జీవో నెంబర్ 60 ప్రకారం గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలని, గ్రామపంచాయతీ కార్మికులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ప్రతినెల జీతాలు చెల్లించాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ తదితర సౌకర్యాలు కల్పించాలని, గ్రామపంచాయతీ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్ అయిదు లక్షలు చెల్లించాలని, అర్హత కలిగిన పంచాయతీ గుమాస్తాలను సహాయ కార్యదర్శులుగానియమించాలని,గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర తీర్మానాలను చేసినట్లు తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వం చేసిన కులగణన రిపోర్ట్ బోగస్..!

**-స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42%శాతం రిజర్వేషన్ కేటాయించాలి-చట్టసభల్లో బీసీ రిజర్వేషన్ బిల్లు పెట్టాలి:తీన్మార్ మల్లన్న టీం జనగామ జిల్లా కో కన్వీనర్ కాసోజు బ్రహ్మచారి**

పాలకుర్తి, ఫిబ్రవరి 4(తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కలగణన రిపోర్ట్ అంత బోగస్ అని తీన్మార్ మల్లన్న టీం జనగామ జిల్లా కో కన్వీనర్ కాసోజు బ్రహ్మచారి ఒక ప్రకటనలో ఎద్దవా చేశారు. కులగణన సర్వే 50 శాతం కూడా పూర్తి కాలేదని. బీసీ డిక్లరేషన్ ను తక్షణమే అమలు చేయాలని అన్నారు. కులగణన ను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసే ప్రజల అదరాభిమనాలు పొందాలని కృషి చేస్తున్న రాహుల్ గాంధీ ఆశయాలను రాష్ట్రంలో ఉన్న అగ్రకులాల వారు బీసీ లెక్కలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు అత్యధికంగా ఓటర్లు ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లే అని బీసీల అగ్రవేశాలకు, ఆందోళనలకు గురికాక ముందే బీసీల లెక్కలను సృష్టంగా తెలంగాణ సమాజానికి తెలియపరచి, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రానున్న స్థానిక



ఎన్నికల్లో బీసీలకు42% శాతం రిజర్వేషన్లు కేటాయించాలని,లేనియెడల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ కులాలు సరైన బుద్ధి చెప్తారని హెచ్చరించారు .

# ఏజెన్సీలో చట్టాలు పటిష్టంగా అమలు చేయాలి



వాజేడు తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 4. వాజేడు మండల కేంద్రంలో లక్ష్మం పురం గ్రామంలో ఆదివాసి సంక్షేమ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయ డం జరిగింది డివిజన్ అధ్యక్షులు టింగ బుచ్చయ్య మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత ఆదివాసీల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ ఐదవ షెడ్యూల్ ఏజెన్సీ లో ప్రత్యేకంగా చట్టాలు, హక్కులు ఉన్నప్పటికీ వాటిని కాపాడే అమలు చేయటంలో కేంద్ర రాష్ట్రం ప్రభుత్వాలు విఫ్ల అవుతున్నాయని. ఆవేదన తెలియజేశారు. జిల్లా మార్మూరు ప్రాంత ఆదివాసి పేద విద్యార్థులకు మెరుగైన విద్య వైద్యం అందించటం కోసం తగిన సిబ్బందిని నియమించాలనికోరారు. అదేవిధంగా వేసవికాలం సమీపిస్తున్న తరుణంలో తాగునీటి వనరులను ఆదివాసి గ్రామాలకు సమకూర్చాలని కోరడం జరిగింది. ఏజెన్సీ చట్టాలు అయినా 1/70, పిసా ఎల్ ఆర్ టీ లను కాపాడుటకు సంబంధిత అధికారులు డిమాండ్ చేశారు, మండలంలో ఆదివాసి రైతులు సంవత్సరాలు సాగు చేస్తూ ఉ న్నప్పటికీ భూములు పట్టాలు కానీ ఉన్నవి అట్టి భూ మీ వాటిని సర్వే చేయించి ఆ భూములను గుర్తించి పట్టాలు చేయాలనికోరడమైనది. ఈ కార్యక్రమానికి. వాజేడు మండల అధ్యక్షులు నరసింహారావు, మండల కార్యదర్శి కుర్సంసుధాకర్,కోసే అధికారి లోడిగా నరసింహారావు, పగిడయ్యా సంతోష్,శ్రీకాంత్ నవీను మొదలైన వారు పాల్గొన్నారు

# ‘టిడ్కో’ లబ్ధిదారుల ఆశలన్నీ కూటమిపైనే..?



చిత్తూరు: టీడీపీ 2014-19 మధ్యలో అధికారంలో ఉన్నప్పుడు పట్టణ మౌలిక సదుపాయాల కల్పన అభివృద్ధి సంస్థ (టిడ్కో) ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు గృహ నిర్మాణాలను చేపట్టింది. 300, 365, 430 చదరపు అడుగుల విస్తీర్ణంలో మూడు రకాల గృహ నిర్మాణాలను ప్రారంభించారు. 300 చదరపు అడుగుల గృహానికి లబ్ధిదారుడి వాటా రూ.500 కాగా, 365 చ.అడుగులకు రూ.50 వేలు, అలాగే 430 చ.అడుగులకు రూ.లక్ష డిపాజిట్ చేయాలి. ఈ మొత్తాన్ని లబ్ధిదారుల నుంచి అధికారులు నిర్మాణానికి ముందే వసూలు చేశారు. ప్రతి యూనిట్కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రాయితీ రూ.1.50 లక్షల చొప్పున, మొత్తం రూ.3 లక్షలు ఉంటుంది. యూనిట్ను బట్టి బ్యాంకు రుణాలూ ఉంటాయి. టీడీపీ హయాంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని అన్ని నగర, పురపాలక సంఘాల్లో 17,395 టిడ్కో గృహాలను మంజూరు చేసింది. అప్పట్లోనే లబ్ధిదారుల నుంచి డబ్బులు కూడా వసూలు చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక పునాది దశలో ఉన్న గృహాలను 2020 జూన్లోనే రద్దు చేసేసింది. ఇలా ఉమ్మడి జిల్లాలో 6288 గృహాలు రద్దయ్యాయి. తిరుపతిలో 1200, చిత్తూరులో 672, మదనపల్లెలో 1056, శ్రీకాళహస్తిలో 1632, పుంగనూరులో 624, పుత్తూరులో 576, నగరిలో 528 గృహాలను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది. వైసీపీ ప్రభుత్వం 6,288 మంది గృహాలను రద్దు చేసినా, వారు చెల్లించిన డిపాజిట్లను మాత్రం వెనక్కి ఇవ్వలేదు. రద్దయిన గృహాల్లో 1360 మంది రూ.500 వంతున చెల్లించిన రూ.6.80 లక్షలు, 2784 మంది రూ.50 వేల చొప్పున చెల్లించిన రూ.13.92 కోట్లు, 2384 మంది రూ.లక్ష చొప్పున చెల్లించిన రూ.23.84 కోట్ల డిపాజిట్లను వెనక్కి ఇవ్వలేదు. మొత్తంగా రూ.37.82 కోట్లు వెనక్కి ఇవ్వాల్సి ఉంది. మాకు ఇళ్లు దక్కలేదు.. డిపాజిట్లూ వెనక్కి ఇవ్వలేదంటూ లబ్ధిదారులు నాలుగేళ్లుగా ఆవేదన చెందుతున్నారు. చిత్తూరు నగరంలోని పూణేపల్లె వద్ద టిడ్కో గృహ సముదాయాల్ని నిర్మించారు. టీడీపీ ప్రభుత్వంలో 70 శాతం పనులు పూర్తయ్యాయి. పునాది దశలో ఉన్న 672 గృహాలను ప్రభుత్వం రద్దు చేసింది. మిగిలిన 2832 గృహాల నిర్మాణానికి రూ.140 కోట్లను ఖర్చు చేశారు. గృహ సముదాయంలో రోడ్లు, కాలువలు వంటి మౌలిక వసతులూ కల్పించారు.

2020 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందించారు. అయినా ఇక్కడ లబ్ధిదారులకు ఇళ్లను పంపిణీ చేయలేదు. నెల రోజుల్లో టిడ్కో ఇళ్లను పంపిణీ చేయాలంటూ ఇటీవల జరిగిన చిత్తూరు నగరపాలక సంస్థ సమా వేశంలో ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ అధికారులను ఆదేశించారు. రద్దయిన ఇళ్ల లబ్ధిదారులకూ ప్రజాప్రతినిధులు న్యాయం చేయాల్సిన అవసరం ఉంది. పుంగనూరు మున్సిపాలిటీ పరిధిలోని గూడూరుపల్లె వద్ద నిర్మించిన టిడ్కో గృహ సముదాయాలను గతేడాది అక్టోబరులో అప్పటి మంత్రి పెద్దిరెడ్డి ప్రారంభించారు.

# నోటీసులతో హైడ్రా సరేనా!



హైదరాబాద్, ,: హైడ్రా అధికారులు తొలుత హడావిడి చేశారు. దానిని చూసి అందరూ నిజమేనని అనుకున్నారు. ఇక హైదరాబాద్ నగరంలో అక్రమ నిర్మాణాలన్నీ కూలిపోతాయని భావించారు. కానీ అది భ్రమేనని తేలింది. ఎందుకుంటే అనేకమంది రాజకీయ నాయకులు అక్రమ కట్టడాల జోలికి ఇక హైడ్రా వెళ్లే అవకాశాలు కనిపించడం లేదు. బిల్డర్లు, సాధారణ ప్రజలకు చెందిన ఆస్తులపై మాత్రమే హైడ్రా బుల్ డోజర్లు దూసుకెళుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే కొత్తలో హైడ్రా అధికారులు చూపిన ఉత్సాహం మాత్రం ఇప్పుడు కనిపించడం లేదు. పైగా రాజకీయ నేతల ఆక్రమణలను కూడా వదిలేది లేదని చెప్పిన అధికారుల కనీసం వాటికి నోటీసులు ఇచ్చే ప్రయత్నం కూడా చేయకపోవడం తో వాటి కూల్చివేతలు భ్రమేనని తేలింది.. ఒవైసీకి చెందిన కళాశాల అక్రమ నిర్మాణమని గతంలో హైడ్రా అధికారులు ప్రకటించారు. అలాగే బీఆర్ఎస్ నేత మల్లారెడ్డికి చెందిన కళశాల భవనాలు కూడా ఆక్రమణ చేసినవేనని నిర్ధారించినట్లు హైడ్రా అధికారులు తెలిపారు. కానీ కళాశాలలకు సెలవుల సమయంలో వాటిని కూల్చివేస్తామని, విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతం కూల్చివేయడం లేదని నాలుగైదు నెలల క్రితం ప్రకటించారు. జనం కూడా నిజమేనని అనుకున్నారు. ఇది రాజకీయంగా కూడా విమర్శలు పెద్దయెత్తున విమర్శించాయి. ఒవైసీ బ్రదర్స్ కూడా హైడ్రాపై నిప్పులు చెరిగారు. చెరువులను ఆక్రమించి నిర్మించారనుకుంటే ముందు సచివాలయాన్ని కూల్చివేయాలని కూడా వారు సవాల్ విసిరారుఅయితే ఇటీవల కాలంలో ఒవైసీ సోదరులు అధికార కాంగ్రెస్ కు దగ్గరయ్యారు. రేవంత్, ఒవైసీ సోదరులు కలసి ఈ మధ్య ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. త్వరలోనే పాతబస్తీకి చెందిన ఎంఐఎం ఎమ్మెల్యేలతో తాను సచివాలయంలో సమావేశమై అక్కడి సమస్యల పైచర్చిస్తామని తెలిపారు. అంత వరకూ ఓకే కానీ, ఎన్నికల వరకే రాజకీయాలు అని, తర్వాత తామంతా భాయ్..

భాయ్ అని స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించడంతో ఇక హైడ్రా బుల్ డోజర్ రాజకీయ నేతల అక్రమ నిర్మణాల వైపు వెళ్లదని చూచాయగా అర్థమయింది. దీంతో పాటు ప్రయివేటు సంస్థలకు చెందిన ఆస్తులపైనే ఎక్కువ దృష్టిపెడుతూ తామేంతో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్నట్లు బిల్డప్ ఇస్తుందన్న కామెంట్స్ సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. హైడ్రాకు కూడా రాజకీయ రంగు పులుముకుందన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

## ఆ నాలుగు మండలాలకు మహర్దశ

హైదరాబాద్: హైదరాబాద్ విశ్వనగరంగా అభివృద్ధి చెందుతోంది. ఇప్పటికే అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు నగరంలో పెట్టుబడులు పెట్టాయి. మరికొన్ని సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు క్యూ కడుతు న్నాయి. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ సిటీలు గణనీయమైన అభివృద్ధిని సాధించాయి. నగర విస్తరణలో భాగంగా రేవంత్ సర్కార్ ఫోర్త్ సిటీ పేరుతో ఫ్యూచర్ సిటీని ప్లాన్ చేస్తోంది. అందుకు సంబంధించిన కార్యచరణ ప్రారంభించింది. రాష్ట్రంలో కొత్తగా ఐటీ సంస్థలు, పరిశ్రమలను స్థాపించేందుకు సర్కార్ శరవేగంగా ప్రణాళికల ను రెడీ చేస్తోంది. ఫోర్త్ సిటీ చుట్టూ వీటిని ఏర్పాటు చేసేందుకు వీలుగా ప్రభుత్వ, పట్టా భూముల వివరాలను సేకరించేందుకు ఇప్పటికే రెవెన్యూ అధికారుల కసరత్తు చేస్తున్నారు.రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని ఆరు మండలాల్లో ఈ పరిశ్రమలు స్థాపించనున్నారు. ఔటర్కు సమీపంలోని కొన్ని, ఎయిర్పోర్టుకు దగ్గరగా మరికొన్ని ప్రాంతాలను ఇప్పటికే అధికారులు పరిశీలించారు. ఆరు మండలాల్లో కొన్ని గ్రామా లను సూత్రప్రాయంగా ఎంపిక చేశారు.

# కేంద్రం బడ్జెట్ దేశ ఆర్థిక రంగాన్ని పెంపొందించేలా ప్రవేశపెట్టింది

- బడ్జెట్ లో దేశంలోని పేద మధ్యతరగతి ప్రజల అభివృద్ధి కీలకం
- వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్
- గజ్వేల్ పెండింగ్ పనుల సంగతి ఏమైంది.?
మొదట పెండింగ్ పనులపై చర్చిద్దాం..!
- కేవలం పైరవీలకే గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పరిమితమయ్యారు..?



**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 04, (తెలంగాణ పత్రిక):** గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీజేపీ నాయకులు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ల చిత్రపటాలకు మంగళవారం పాలాభిషేకం చేశారు. అనంతరం బీజేపీ గజ్వేల్ సీనియర్ నాయకులు మాదాటి జస్వంత్ రెడ్డి, గజ్వేల్ – ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, గజ్వేల్ మండల బీజేపీ అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ లు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ పై చర్చకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, స్థానిక పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావులు అవసరం లేదని, పార్టీ కార్యకర్తలుగా బడ్జెట్ లో ప్రతీ అంశంపై మేము క్లారిటీ ఇస్తామని, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నర్సారెడ్డి సిద్ధమా..? అని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్ దేశ ప్రయోజనాలు, అన్నివర్గాల ప్రజల సమగ్రాభివృద్ధి కోసం రూపొందిస్తారని అన్నారు. 2025–26 బడ్జెట్ ముఖ్యంగా దేశ వ్యాప్తంగా అణగారిన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం, వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రవేశపెట్టారని అన్నారు. కేంద్ర బడ్జెట్ లో రక్షణ రంగం, విధ్యుత్ రంగం, పరిశ్రమల ఉత్పత్తి, దేశ ఆర్థిక రంగాలను పెంపొందించే విధంగా ఉందని అన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితిని పెంచనున్నామని, ప్రస్తుతం రూ.3 లక్షలుగా ఉన్న కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితిని రూ.5 లక్షలకు పెంచనున్నామని, కిసాన్ క్రెడిట్ ద్వారా 7 కోట్ల మందికి పైగా రైతులు సులభంగా రుణాలు పొందగలుగుతారని అన్నారు.అదేవిదంగా 2025 సంవత్సరంలో రూ.75 వేల స్టాండర్డ్ డిడక్షన్ తో కలిపి రూ.12.75 లక్షల వరకు పన్ను లేకుండా మోడీ ప్రభుత్వం మధ్యతరగతి ప్రజలకు మద్దతుగా నిలుస్తుందని అన్నారు. రైతుల కోసం ప్రధానమంత్రి ధన ధాన్య యోజనను ప్రారంభించ నున్నామని, ఈ కార్యక్రమం కింద దేశంలోని 1.7 కోట్లకు పైగా రైతులకు మద్దతు లభిస్తుందని, వ్యవసాయ ఉత్పత్తి తక్కువగా ఉన్న 100 జిల్లాలను ఈ కార్యక్రమంలో భాగం చేయనున్నామని, గ్రామీణ ప్రాంతాల శ్రేయస్సు కోసం రాష్ట్రాలతో కలిసి విధానాలను రూపొందిస్తామని అన్నారు. మోడీ ప్రభుత్వం వికసిత్ భారత్ లక్ష్యంగా బడ్జెట్ ను ప్రవేశ పెట్టిందని, ముఖ్యంగా యువతకు



మహిళలకు రైతులకు లాభం చేకూరుస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నర్సారెడ్డి గజ్వేల్ పట్టణంలో పెండింగ్లో ఉన్న పనుల సంగతి ఏమైందని అన్నారు. గజ్వేల్ లో ప్రజాధనంతో నిర్మించిన ఎన్నో అభివృద్ధి పనులు ఆగి ఉన్నాయి, వాటి గురించి ఎప్పుడైనా ఏ మంత్రి దగ్గరికైనా మీరు వెళ్లారా.. మీ పైరవీలకు తప్ప గజ్వేల్ అభివృద్ధిపై మీకు చిత్తశుద్ధి లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు కేంద్ర బడ్జెట్ ను విమర్శించే నైతిక హక్కు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు యెల్లు రాంరెడ్డి, కుడిక్యాల రాములు, రామచందర్ రెడ్డి, చెప్యాల వెంకట్ రెడ్డి, నాగు ముదిరాజ్, మద్దురి నరసింహా ముదిరాజ్, నాయిని సందీప్ కుమార్, భాస్కర్ రెడ్డి, పెండ్యాల శ్రీనివాస్, మైస విజయ్, బార్ అరవింద్, ఐల మహేందర్, మంద వెంకట్, వడ్డేపల్లి ప్రసాద్, కొన్ని రాజశేఖర్ రెడ్డి, ఇటిక్యాల భాస్కర్, లక్ష్మారెడ్డి, దువ్వల రాజు, మెతుకు కర్ణాకర్, సంగం కర్ణాకర్, గణేష్, తలారి రాజు, చేన్నోజి నీరజ, మంతూరి మమత, చింత సరిత, దుబ్బకుంట భక్త మాల, బైరి రవి, గడియారం రాజేశ్వర్, సందరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సు




**తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 04** తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం అవేర్నెస్ ప్రోగ్రాం అండ్ వరల్డ్ క్యాన్సర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బి.రామ్మోహన్ పాల్గొని కార్యక్రమం ఉద్దేశించి క్యాన్సర్ రావడానికి గల కారణాలను మహిళలు వచ్చే క్యాన్సర్ లో రకాలను ఎటువంటి ఆహారం తీసుకోవాలి క్యాన్సర్ రాకుండా తీసుకోవాల్సిన తగు జాగ్రత్తల గురించి మాట్లాడారు. ఇట్టి కార్యక్రమంలో సైకాలజిస్ట్ కె. పున్నం చందర్, హెల్పింగ్ హార్ట్స్ ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ దాసరి తిరుమల, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి. జయ, వైస్ ప్రిన్సిపాల్ రెహానా, ప్రియాంక, వాణిశ్రీ, వనజ, శైలజ, శ్రీలక్ష్మి, మంజుల, సంధ్య, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం అందించాలి



**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి04**ఆర్మూర్ అంగన్?వాడీ కేంద్రాల్లోని చిన్నారులతో పాటు గర్భిణులు, బాలింతలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించాలని మున్సిపల్ కమిషనర్ రాజు సూచించారు. మంగళవారం పెర్కిట్లోని అంగన్?వాడీ కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారుల హాజరు రిజిస్టర్, వారికి అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించారు. ఆయన వెంట టీచర్లు ఉన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 4.**కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో భూపుత్రమ్మ కళ్యాణ మండపం సమీపంలో మంగళవారం ఒక వ్యక్తి గంజాయి అమ్ముతున్నాడు అనే సమాచారం మేరకు, పట్టణ ఎస్సై శ్రీరామ్, సిబ్బంది అట్టి స్థలానికి వెళ్ళగా, అక్కడ ఒక వ్యక్తి అనుమానస్పదంగా తిరుగుతూ, వేరొక వ్యక్తికి ఒక కవర్ నీ అందించడం గమనించిన ఎస్ఐ, సిబ్బంది, ఆ ఇద్దరినీ పట్టుకుని, పంచుల సమక్షంలో విచారణ చేయగా, ఆ కవర్లలో ఉన్నది గంజాయి అని తెలపడముతో, వెంటనే ఆ ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద ఉన్న గంజాయిని తూకం వేయగా అది 380 గ్రాములుగా ఉండటంతో, వెంటనే ఆ ఇద్దరు వ్యక్తులను స్వాధీన పరుచుకున్న గంజాయితో సహా పీఎస్ కు తీసుకురాగా, విచారణ అనంతరం ఇద్దరిలో ఒకరి పేరు మహమ్మద్ ఇమ్రాన్, వయసు 38 సంవత్సరాలు, నివాసం ఇందిరానగర్ కాలనీ, కామారెడ్డి కాగా, రెండవ వ్యక్తి పేరు షైక్ అన్వర్, 38 సం.లు, ఇంద్రానగర్ కాలనీ, కామారెడ్డి అని తెలిసింది. వీరిలో మహమ్మద్ ఇమ్రాన్ అనే వ్యక్తి దాదాపుగా చిన్నతనం నుంచి పలు దొంగతనాలు, కొట్లాట కేసులు, ఇతర కేసులలో ఇన్వాల్వ్ అయి జైలుకు పోయి, బయటకు వచ్చి గంజాయిని దూల్పేట ఏరియాలో, ఇతర ప్రాంతాలలో కొనుక్కొని వచ్చి, కామారెడ్డిలో తెలిసిన వారికి, స్నేహితులకు, ఇతరులకు అమ్మి, డబ్బులు సంపాదిస్తున్నాడు. ఇట్టి వ్యక్తికి నేరచరిత్ర ఉండడం వల్ల, ఆరోగ్యానికి హానికరం అయినటువంటి గంజాయిని అమ్ముతూ తాను సేవిస్తూ, ఇతరులకు అమ్ముతూ అతనితోపాటుగా అన్వర్ నీ గంజాయి అమ్మడానికి వాడుకుంటున్నాడు. ఈ ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి



గౌరవ న్యాయస్థానం లో హాజరు పరిచి, జైలుకు పంపించడం జరిగింది. కామారెడ్డి పట్టణ ప్రజలకు ముఖ్యమైన విన్నపం ఏమనగా, మీకు గంజాయి గానీ లేదా మరేదైనా మారకద్రవ్యాల కు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీస్ స్టేషన్లో గాని లేదా డయల్ 100 ద్వారా పోలీసు వారికి తెలియపరచాలని, తద్వారా మాదకద్రవ్యాలను నిరోధించడంలో భాగస్వామ్యం కావాలని కోరడం జరుగుతుంది. తెలియచేయాల్సిన ఫోన్ నెంబర్ లు: డయల్ -100, టీజీఏఎన్బి టోల్ ఫ్రీ నెంబర్ 1908,కామారెడ్డి పట్టణ సీఐ 8712686145, కామారెడ్డి పోలీస్ స్టేషన్ - 8712666242 నెంబర్లకు తెలియజేయాలని పోలీసులు పేర్కొన్నారు

## దుంపలపల్లి ఉన్నత పాఠశాలలో చేతి వ్రాత శిక్షణ

- ప్రధానోపాధ్యాయులు జోగు ప్రభుదాస్

**దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి04(తెలంగాణ పత్రిక):**దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని దుంపలపల్లి వార్డులో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం చేతిరాత నిపుణుడు ఎజాజ్ మహమ్మద్ తో చేతిరాత నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జోగు ప్రభుదాస్ తెలిపారు.మండల విద్యాధికారి జోగు ప్రభుదాస్ మాట్లాడుతూ చేతిరాత నిపుణుడిగా రాయడం ఒక కల అని దానిని శ్రద్ధతో నేర్చుకోవాలని విద్యార్థులకు తెలిపారు.ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో తెలుగు, హిందీ, ఇంగ్లీష్ రాసే విధానంపై ఎజాజ్ అహమ్మద్ ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారని (అందమైన చేతిరాత అందరికీ సాధ్యమే) అనే పుస్తకానికి రూపకల్పన చేశారనీ ఎంఈఓ అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బిజ్జ లక్ష్మణ్, బోయ రాములు పాఠశాల లో విద్యార్థుల పుస్తకాలకు 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి వారు



దాతృత్వాన్ని చాటుకున్నారన్నారు.పాఠశాలలో చేతిరాత తరగతుల నిర్వహించినందుకు ఏజాజ్ అహమ్మద్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన జోగు ప్రభుదాస్.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, మార్కండేయ విద్యాసాగర్, రామచంద్రం, యాదగిరి, లీలారాణి, రమేష్, అశోక్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల ఆకస్మిక తనిఖీ

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04శాసనమండలి, ఉపాధ్యాయ పట్టభద్రుల ఎన్నికలను పురస్కరించుకొని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం బోధన్?లో పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్ల సంఖ్యను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్?కు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే అన్ని కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, అధికారులు ఉన్నారు.



## మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన చిలిపిచేడ్ బిజెపి మండల అధ్యక్షుడు నాగేష్

**నర్సాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి: 04( తెలంగాణ దినపత్రిక )**చిలిపిచేడ్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు నాగేష్ ఆధ్వర్యంలో ప్రియతమ నేత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి పాలాభిషేకం చేయడం జరిగింది కేంద్ర బడ్జెట్ కేటాయింపులో తెలంగాణకు బిజెపి ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇచ్చినందుకు కేంద్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపడం జరిగిందిప్రెస్ మీట్ లో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ను తప్పుపడుతూ నిన్న కాంగ్రెస్ నాయకులు నిరసన కార్యక్రమాలు చేపట్టడం కోడిగుడ్డు మీద ఈకలు పీకడమే అన్నారు. కేంద్ర ప్రభుత్వం 29 రాష్ట్రాలను ఆయా రాష్ట్రాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని బడ్జెట్ కేబుల్ చేసిందని తెలంగాణకు ఏమిచ్చిందని ప్రశ్నిస్తున్న తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఆయుష్మాన్ భారత్ కింద కోట్ల నిధులను ఇస్తున్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద కేంద్రం వెచ్చించే కోట్ల రూపాయల నిధులను ఇందిరమ్మ ఇండ్ల పేరుతో వాడు కూడా అని ప్రశ్నించారు. ఇవే కాకుండా నిరుపేదలైన ప్రతి వ్యక్తికి ఉచిత రేషన్ బియ్యం మహిళలకు ఉజ్వల గ్యాస్ కనెక్షన్




వైకుంఠధామాలు పల్లె ప్రకృతి వనాలు డంపింగ్ యార్డులు తోపాటు గ్రామాలలో పారిశుధ్యానికి మంచినీటికి గ్రామపంచాయతీలకు కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో చిలిపిచెడ్ మండల్ బిజెపి అధ్యక్షుడు అజ్జమర్రి నాగేష్ మెదక్ జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గౌడ్ మాజీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్ మండల జనరల్ సెక్రటరీ సత్యనారాయణ మండల ఉపాధ్యక్షుడు నారాయణరెడ్డి బూత్ అధ్యక్షులు రాజ గౌడ్ శేఖర్ మైపాల్ యాదగిరి రాజు రవి తదితరులు పాల్గొన్నారు

## పాఠశాలలను సందర్శించిన ఎంపీడీఓ

**గుండాల, తెలంగాణ పత్రిక:**గుండాల మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి. దేవేందర్ రావు మంగళవారం పరిశీలించారు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఉపాధ్యాయులు ఫోటోలు, నాయకుల ఫోటోలు, ఫ్లెక్సీలు డోర్ పోస్టర్లు , క్యాలెండర్లు ఎక్కడ ఉన్న వెంటనే తొలగించాలని ఎన్నికల నిబంధనలకు సంబంధిత సిబ్బంది ఉపాధ్యాయులు అందరు సహకరించాలని సూచించారు.



## బీసీ రాజ్యాధికార సమితి జుక్కల్ నియోజకవర్గం సోషల్ మీడియా ఇంచార్జ్ లోక శ్రీనివాస్..

తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి :పిట్లం మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి కామారెడ్డి జిల్లా ఇంచార్జ్ ప్రెసిడెంట్ కుమ్మరి యాదగిరి , జుక్కల్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రెసిడెంట్ అశోక్ రాజ్ ఆధ్వర్యంలో,బీసీ రాజ్యాధికార సమితి జుక్కల్ నియోజకవర్గం సోషల్ మీడియా ఇంచార్జ్ ప్రెసిడెంట్ గా నీలకంఠ లోక శ్రీనివాస్ ను నియా మించిచారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జుక్కల్ నియోజక వర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ నీలకంఠ లోక శ్రీనివాస్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో పదవి బాధ్యతలు ఇచ్చిన జిల్లా ఇంచార్జ్ అధ్యక్షుడు కుమ్మరి యాదగిరికి, నియోజక వర్గ ప్రెసిడెంట్ అశోక్ రాజు కు కృతజ్ఞతలు తెలిపారు. బీసీ బంధువులందరికీ అందుబాటులో ఉంటూ, బీసీ రాజ్యాధికార సమితి అమలు చేసే కార్యక్రమాలను, పథకాలను పత్రికాపరంగా సమాజానికి తెలియపరుస్తా అని అన్నారు



## 3 పథకాలకు 30 వేల కోట్లు... నిధులు ఎలా...?

పథకాలకు వేల కోట్ల రూపాయలు అవసరం ఉండగా ప్రభుత్వ ఖజానాలో మాత్రం అంత డబ్బు లేదట.కాంగ్రెస్ హామీ ఇచ్చిన గ్యారెంటీల అమలుతో పాటు ఉద్యోగుల జీతాలు–పెన్షన్లు, రోటీన్గా జరిగి అభివృద్ధి సంక్షేమ పథకాలకే నిధులు సరిపోవడం లేదట. పైగా గత ప్రభుత్వాలు చేసిన అప్పులకు వడ్డీలు, నెలవారి వాయిదాలు చెల్లించే సరికే కాంగ్రెస్ సర్కార్కు తలప్రాణం తోకకు వస్తోందట.రైతులకు పెట్టుబడి సాయం కింద ఎకరాకు ఏడాదికి 12 వేల రూపాయలను ఇస్తామని ప్రకటించింది కాంగ్రెస్ ప్రభుత్వం. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలాగా భూములన్నింటికీ కాకుండా వ్యవసాయ యోగ్యమైన భూములకే రైతు భరోసా ఇస్తామంటున్నారు. ఆ లెక్కన చూసుకున్నా తెలంగాణలో దాదాపు కోటీ 40లక్షల ఎకరాల భూములు వ్యవసాయ యోగ్యంగా ఉన్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి.అంటే రైతు భరోసా మొదటి విడత ప్రారంభిస్తే ఎకరానికి 6 వేల రూపాయల చొప్పున దాదాపు కోటీ 40లక్షల ఎకరాలకు దాదాపు 8,400 కోట్ల రూపాయలు అవసరం అవుతాయని వ్యవసాయ శాఖ అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది.ఇక నుంచి భూమి లేని వ్యవసాయ రైతు కూలీలకు ఏడాదికి 12 వేల రూపాయల చొప్పున ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణలో మొత్తం 1.16 కోట్ల కుటుంబాలు ఉన్నాయని నిర్వహించిన ఇంటింటి సర్వేలో తేలింది. వీరిలో నిరుపేదలను గుర్తించేందుకు జాతీయ ఉపాధి హామీకూలీ గుర్తింపు కార్డును ప్రాతిపదికగా తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది.తెలంగాణలో మొత్తం 53 లక్షల మందికి ఉపాధి హామీ గుర్తింపు కార్డులున్నా, వారిలో 32 లక్షల మంది మాత్రమే రోజూ కూలీ పనులకు వెళ్తున్నట్లు రికార్డులు చెబుతున్నాయట. ఈ కార్డుదారుల్లో దాదాపు 22 లక్షల మందికి భూమి లేదని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. వీరికి రైతు భరోసా కింద మొదటి విడతలో 6వేల చొప్పున ఆర్థిక సాయం చేస్తే 1,320 కోట్ల రూపాయలు అవసరం అవుతాయి.రైతు కూలీలను అర్హులుగా గుర్తించే విషయంలో డైలమాలో ఉందట సర్కార్. ఉపాధి హామీ కూలీల్లో సగం మందిని తప్పిస్తే వారిలో వ్యతిరేకత వస్తుందని, దాని ప్రభావం స్థానిక సంస్థల ఎన్నికలపై పడుతుందని రేవంత్ సర్కార్ భావిస్తోందట. ప్రస్తుతం ఉపాధి హామీ కూలీలుగా ఉన్న రైతు కూలీలు 46 లక్షల మందికి ఏడాదికి 12 వేల చొప్పున చెల్లిస్తే 5వేల 200 కోట్లు అవసరం అవుతాయి. అంటే మొదటి విడతలో 6వేల చొప్పున ఇచ్చి 2వేల 600 కోట్లు కావాలి. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఇంత పెద్ద మొత్తంలో నిధులను చెల్లించే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం లేదంటున్నారు అధికారులు. ఇక నెలాఖరు నుంచి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేస్తామంటున్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం తెలంగాణలో దాదాపు 84 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. మొదటి విడతలో నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల ఇళ్లను మంజూరు చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది.ఒక్కో ఇందిరమ్మ ఇంటికి ఐదు లక్షల ఆర్థిక సాయంలో భాగంగా మొదటి విడతలో లక్ష రూపాయల చొప్పున చెల్లించినా 5 వేల కోట్ల రూపాయలు అవసరం అవుతాయి. అంటే రైతు భరోసాకు 8వేల 400 కోట్లు, రైతు కూలీలకు 1,320 కోట్లు, ఇందిరమ్మ ఇళ్లకు 5వేల కోట్లు..మొత్తం కలిపి దాదాపు 15 వేల కోట్ల రూపాయలు అవసరం అవుతాయి. ఇక జనవరి 26 తర్వాత నాలుగు రోజులకే ఫిబ్రవరి 1న ఉద్యోగుల జీతాలు, పెన్షన్లకు మరో 4వేల 500 వేల కోట్లు కావాలి. అంటే తెలంగాణ సర్కార్కు ప్రస్తుతం దాదాపు 20 వేల కోట్ల రూపాయలు అవసరం.ప్రజల్లో నమ్మకం పోతుందని, ప్రతిపక్షాలకు అస్త్రంగా మారతామనే ఆందోళన..ఇక రోటీన్గా జరిగే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు కూడా డబ్బులు కావాల్సిందే.

# తప్పుడు లెక్కలతో తప్పు దోవ పట్టిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి/** ఖమ్మంతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జరిపించిన కులగణన సర్వే తప్పులతడకగా,కాకి లెక్కలతో అశాస్త్రీయంగా ఉందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు.కేంద్ర ప్రభుత్వం 2011లో జరిపించిన లెక్కల ప్రకారం తెలంగాణ జనాభా 3 కోట్ల 50 లక్షల 3674కాగా,2014 సమగ్ర కుటుంబ సర్వే (%ాఖూ%)ప్రకారం 3 కోట్ల 68లక్షల 76వేల 544, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేసిన సర్వేలో జనాభా 3 కోట్ల 70 లక్షల 77 వేల 544 గా నమోదయ్యిందన్నారు. పదేళ్లలో తెలంగాణ జనాభా కేవలం 2లక్షలు మాత్రమే పెరిగిందని ఈ ద్వారా పేర్కొనడం విడ్డూరంగా ఉందని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో వ్యాఖ్యానించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 2014లో జరిపించిన %ాఖూ% ప్రకారం బీసీలు (ముస్లింలలోని బీసీలు కాకుండా) 52% అని నిర్ధారణ కాగా,అదిప్పుడు 46%శాతమేనని ప్రభుత్వం వెల్లడించడం,6% తగ్గించి చూపడం దారుణమని ఆవేదన చెందారు.బీసీల జనాభాను తగ్గించి చూపడమే కాక,ఈ తప్పులతడక సర్వే నివేదికను మంత్రిమండలి ఆమోదించడం, చట్టసభల్లో ప్రవేశపెట్టి ప్రజలకు తప్పుడు సమాచారమిచ్చి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం తీవ్ర అభ్యంతరకరమన్నారు. రాజ్యాధికారంలో బీసీలను భాగస్వాములను చేయాలన్న చిత్తశుద్ధి అధికార పార్టీలో పూర్తిగా లోపించిందని ఎంపీ వద్దిరాజు మండిపడ్డారు.కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేసే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి ఏ కోశానా కూడా లేదనేది ఈ అశాస్త్రీయ కులగణన సర్వేతో తేటతెల్లమయ్యిందన్నారు.బీసీల పట్ల కాంగ్రెస్ పాలకులకు చాలా చులకన భావం నెలకొందని చెప్పడానికి మంత్రిమండలి కూర్పే ఒక ప్రబల నిదర్శనమని ఎంపీ రవిచంద్ర చెప్పారు.బీసీలలో అత్యధిక సంఖ్యలో ఉన్న మున్నూరుకాపు,యాదవ, ముదిరాజ్,కుర్మలకు మంత్రివర్గంలో చోటివ్వకపోవడం,రాజ్యాధికారంలో న్యాయమైన వాటా దక్కకపోవడం శోచనీయమని ఎంపీ రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు.కులగణన సర్వేలో చోటుచేసుకున్న తప్పులను వెంటనే సరిదిద్దాలని, ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్స్ కల్పించాలని, కేబినెట్ విస్తరణలో 4 గురు బీసీలకు స్థానం కల్పించాలని ఎంపీ వద్దిరాజు కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేశారు.అన్ని రంగాలలో తీవ్ర అన్యాయానికి గురవుతున్న బీసీలను బీఆర్ఎస్ మరింత సంఘటితపరుస్తూ న్యాయమైన హక్కులు,వాటా కోసం నిరంతరం పోరాడుతుందని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.



# అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి కళ్యాణ మహోత్సవం

**తుర్కపల్లి, ఫిబ్రవరి 4 తెలంగాణ పత్రిక**తుర్కపల్లి మండలం ఇబ్రహీంపురం గ్రామంలోని నరసింహస్వామి గుట్టపైన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని ఎదుర్కోలు కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం వేద బ్రాహ్మణులు వేద మంత్రం చరణాలతో కళ్యాణ తంతును వైభవంగా నిర్వహించారు. అనంతరం హోమం నిర్వహించారు .భక్తులు అమ్మవారికి ఒడిబియ్యాన్ని సమర్పించి ముక్కులను తీర్చుకున్నారు. కళ్యాణానికి విచ్చేసిన భక్తులకు అన్నం ఇంద్రారెడ్డి సునంద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు తిరోక్కోవలూరు శ్రీనివాస్, నరేందర్,రవీందర్,ఉదయ్ కుమార్,నంద,గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే..లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవ కార్యక్రమానికి ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి ,బొమ్మలరామారం మాజీ ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు పలుగుల నవీన్ కుమార్, గిద్దె కరుణాకర్,భాస్కర్ నాయక్, మాజీ సర్పంచులు నాంసాన్ సత్యనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షుడు బూరుగు మధుసూదన్ రెడ్డి ,కల్యాణోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు.కల్యాణోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు...శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు నాగాయపల్లి శివరాములు, నాయకులు,సామల కనకరాజు, కట్టెల సురేష్ యాదవ్, రంగుల దాత జంగ అంజిరెడ్డి రమాదేవి,తదితరులు పాల్గొన్నారు.



# మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు లక్ష డప్పులు

## - వేల గొంతులు భారీ ర్యాలీని విజయవంతం చేయండిఎంజెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెంగపొంగు సైదులు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఫిబ్రవరి 4 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం : మాదిగ జర్నలిస్టు ఫోరం (ఎంజెఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు చెంగపొంగు సైదులుఫిబ్రవరి 7న ఎస్సీ వర్గీకరణ కోసం జరిగే లక్ష డప్పులు.. వేల గొంతులు భారీ ర్యాలీ ను విజయవంతం చేయాలని మాదిగ జర్నలిస్టు ఫోరం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెంగపొంగ సైదులు పిలుపునిచ్చారు. మంగళవారం రామవరం మాదిగ సంక్షేమ సంఘం కార్యాలయంలో గోడ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాదిగల ఆత్మగౌరానికి సంబంధించిన ఈ లక్ష డప్పులు వేల గొంతులో భారీ ర్యాలీని విజయవంతం చేయాలని, ప్రతి మాదిగ జర్నలిస్టు సోదరులు డబ్బుకుతో హైదరాబాద్ రావాలని పిలుపునిచ్చారు. ఇదే మనకు అంతిమ పోరాటమని దీనిపై ఎవరు అశ్రద్ధ చేద్దున్నారు. ఈ పోరాటంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి వణుకు పుట్టే విధంగా, డప్పుకుల మోతతో హైదరాబాద్ దద్దరిలే విధంగా రాజకీయ నాయకుల గుండెల్లో డప్పులు మూతలు మూతలతో భయం పుట్టి వర్గీకరణకు ను తక్షణమే చేయాలని చేసే విధంగా అందరు తరలిరావాలని అన్నారు. హాలో ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమం సంఘం అధ్యక్ష కార్యదర్శులు కొయ్యడ వెంకన్న, సామర్ల సమ్మయ్య, మాదిగ జర్నలిస్టు ఫోరం (ఎంజెఎఫ్) జిల్లా కార్యవర్గ సభ్యులు బరిగెల భూపేష్,ఈ. మొగిలి, సాక్షి శేఖర్ ,మొగిలి పాక మురళీకృష్ణ ,తాండ్ర రాజకుమార్, దూడపాక వికాస్, మాదిగ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ మీట్ లో నల్లగొండ పోలీసుల పతకాల పంట

## సత్తా చాటిన పోలీస్ సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపిఎస్

తెలంగాణ పత్రిక,నల్లగొండ ఫిబ్రవరి 04:కరీంనగర్‌లో జరిగిన 3వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్-2025 జనవరి 28 నుండి ఫిబ్రవరి 1 వరకు జరిగిన ఈ క్రీడల్లో నల్లగొండ జిల్లా పోలీస్ క్రీడాకారులు వ్యక్తి గత పోటీలు 800 మీటర్ల మెన్ అండ్ ఉమెన్ 2 బంగారు పతకాలు, స్విమ్మింగ్ పోటీల్లో 2 బంగారు పతకాలు,2 సిల్వర్ పతకాలు,1500 మీటర్లు ఉమెన్ పోటీల్లో 1 సిల్వర్, బ్యాట్మెటెన్ డబల్స్ లో సిల్వర్, వాలీబాల్,కబడ్డీలో సిల్వర్ మరియు హాకీ లో కాంస్యం పతకాలు సాధించారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులు జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా జిల్లా, జోనల్ స్థాయిలో ఉత్తిమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించినందుకు క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇదే స్ఫూర్తిని కనబరుస్తూ ప్రతి రోజూ సాధన చేస్తూ ముందుకు సాగుతూ రాబోయే రోజుల్లో జాతీయస్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ శ్రీనివాస్, ఆర్ఐలు హరి బాబు, శ్రీనివాస్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.




# కేంద్ర మంత్రులు, ఎంపీని కలిసిన దినేష్ కులాచారి

**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి04**బీజేపీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన దినేష్ కులాచారి మంగళవారం కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీ ధర్మపురి అర్వింద్?ను ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. తనని రెండోసారి పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని తెలిపారు.



# రిటైర్మెంట్ ప్రభుత్వ ఉద్యోగిని బలవంతంగా ఇల్లు ఖాళీ చేయించారు



**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 4.**ఒకే ఇంట్లో 22 సంవత్సరాలుగా ఉంటూ అద్దె కిరాయి చెల్లిస్తూ అద్దె కుంటున్న రిటైర్మెంట్ ఉద్యోగి తుమ్మగళ్ళ బాలమణి తన ఇంటి సామాగ్రిని ఇంటి బయట పడవేసి బలవంతంగా ఇల్లు కాళీ చేయించారు. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని పలుగడ్డ కాలనీలో ఉంటున్న బాలమణి తన ఇంటి సామాగ్రిని ఇంటి బయటపడేసి తనకు తెలియకుండానే తను ఉంటున్న ఇంటి సామాగ్రిని మొత్తాన్ని బయట పడవేసిన ఇంటి యజమాని పోగుల రవి. ఈవిషయం తెలుసుకున్న తెలంగాణ మాదిగ హక్కుల దండోరా జాతీయ అధ్యక్షులు వేముల బలరాం ప్రభుత్వ రిటైర్మెంట్ ఉద్యోగి బాలమణిని కలిసి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ మాది హక్కుల దండోరా జాతీయ అధ్యక్షులు బలరాం,తుమ్మ గల్ల బాలమణి మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా ఎస్సీ బాలికల హాస్టల్లో వార్డెన్ గా విధులు నిర్వహించడం జరిగిందని అప్పటినుండి ఇంటి యజమాని అయిన వల్ల కట్టి నర్సయ్య ముంబైలో ఉంటున్నాడని అతని ఇంట్లో అద్దెకు ఉండడం జరుగుతుందని , అప్పటినుండి ప్రతినెల అద్దె కూడా కట్టడం జరిగిందని, కానీ గత మూడు సంవత్సరాల క్రితం పోగుల రవి అనే వ్యక్తి బాలమణికి కొడుకును అవుతానని చెప్పి ఈ ఇల్లును కొనుగోలు చేయడం జరిగిందని, ఇట్టి విషయం పైన బిక్నూర్ పోలీస్ స్టేషన్లో సిఐ దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందని , నేనే ఈ ఇల్లును కొనుగోలు చేసుకుంటానని ఇల్లును రెండు మూడు లక్షల రూపాయలు పెట్టి మరమత్తులు చేసుకోవడం జరిగిందని మరమత్తులు చేసిన డబ్బులు ఇవ్వాలని బిక్కనూర్ పోలీస్ స్టేషన్లో కూడా సీఐ కి చెప్పడం జరిగిందని. నేను ఖర్చుపెట్టిన డబ్బులు ఇవ్వకుండానే తన ఇంటి సొంత సామాగ్రిని మొత్తన్ని ఇంటి బయట పాడేయడం జరిగిందని జిల్లా అధికారులు తనకు న్యాయం చేయగలరని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఆరు రోజులుగా నా ఇంటి సామాగ్రి మొత్తం ఇంటి ముందు పడేసి వెళ్లిపోయారని ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ భయభ్రాంతులను గురి చేస్తున్నారని దయచేసి జిల్లా అధికారులు న్యాయం చేయగలరని కోరారు.



# గోపాలరావుపల్లి రెడ్డి సంఘం ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన్న పై ఫిర్యాదు

**తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 04** తంగళ్ళపల్లి మండలం గోపాలరావుపల్లి గ్రామానికి చెందిన రెడ్డి కుల సంఘం సభ్యులు తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్లో తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొన్న రెండు తారీకు నాడు జరిగిన ఎస్సీ బహిరంగసభలో పాల్గొని రెడ్డి కులస్తులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ రెడ్డి కులం వారు బీసీల ఉచ్చ తాగుతున్నారని రెడ్డి సామాజిక వర్గం తలదించుకునేలా అసభ్య పదజాలం పాడారని కక్షపూరితంగా మాట్లాడారని ఇతర బహిరంగ సభలపై వేదికలపై కూడా కూడా రెడ్డి కులస్తులను కించపరిచే విధంగా మాట్లాడారనిరెడ్డి సామాజిక వర్గ ప్రతిష్టలు భంగం కలిగే విధంగా ఉన్నాయని రెడ్డిల పైన ఇతర కులస్తులు దాడులు చేసే విధంగా వ్యాఖ్యలు ఉన్నాయని దీనివల్ల తెలంగాణలో అభద్రత వాతావరణం ఉంటుందని సమాజంలో ఇతర కులాల మధ్య చిచ్చుపెట్టే విధంగా ఉన్నాయని తెలియజేస్తూ గౌరవ ప్రధానమైన పట్టుభద్రుల పదవిలో ఉండి ఎమ్మెల్సీ గా ఎన్నికైన ప్రజలు రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కు స్వేచ్ఛను కాలరాసే విధంగా వాక్యాలు ఉన్నాయని ఇలాంటి వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ ను వెంటనే శాసన సభ మండల నుండి బర్తఫ్ చేసి రెడ్డి సామాజిక వర్గానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని తెలంగాణ నుండి బహిష్కరించాలని ఈ సందర్భంగా రెడ్డి సంఘం తరపున ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు ఇట్టి కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# ఎన్ హెచ్ ఆర్ సి రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శిగా జనార్ధన్ రెడ్డి

**తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 04** జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శిగా తంగళ్ళపల్లి మండలానికి చెందిన బొంగరపు జనార్దన్ రెడ్డిని నియమిస్తూ హైదరాబాదులో జరిగిన ఒక సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య నియామక ఉత్తర్వులు అందించారని జిల్లా అధ్యక్షులు వడ్డీక అనిల్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు బలమైన లీగల్ ప్రొసీజర్ తో ప్రోటోకాల్నిష్టంతో పేద ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండేందుకు ఏర్పడిన ఎన్హెచ్ఆర్సిని బలోపేతం చేయాలని సూచించారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకమైన జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య , జిల్లా అధ్యక్షులు అనిల్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. తనకిచ్చిన బాధ్యతను నిజాయితీగా నిస్వార్ధంగా నిర్వర్తిస్తానని ఆయన స్పష్టం చేశారు.



# అర్ధరాత్రి వరకు తెరిచిన హెూటల్లు నడిపిన వ్యక్తులకు ఒకరోజు జైలు శిక్ష

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04నిజామాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి వరకు షాపు షాపులు నడిపిన వ్యక్తులను న్యాయస్థానం ముందు హాజరు పరిచినారు. సవేరా హెూటల్ యజమాని అయిన పేరు 1) షేక్ అబ్బు తండ్రి పేరు: కాజా మొయినుద్దీన్ వయస్సు 35 సంవత్సరాలు నివాసం హస్మి కాలనీ నిజామాబాద్ మరియు మిలన్ హెూటల్ యజమాని అయిన సమీర్ తండ్రి పేరు: నిజాం వయస్సు 29 నివాసం మహమ్మదీయ కాలనీ నిజామాబాద్ అలాగే బోధన్ బస్టాండ్ నందు స్నూకర్ షాపు యజమాని అయినటువంటి మమ్మద్ షాకీర్ హుస్సేన్ తండ్రి పేరు: ఎండి హుస్సేన్ వయస్సు 46 నివాసం నియర్ పోస్ట్ ఆఫీస్ నిజామాబాద్ యజమాని ఈ ముగ్గురికి ఒకరోజు జైలు శిక్ష గౌరవ న్యాయస్థానం శిక్ష విధించడం అయినది.బి. రఘుపతి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ టౌన్ వన్ నిజామాబాద్ తెలిపారు



# పేకాట స్థావరంపై దాడి: ఆరుగురి అరెస్ట్

**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04**పట్టణ పరిధిలోని భోజన్న తోటలో పేకాట స్థావరంపై దాడి చేసి ఆరుగురిని అరెస్ట్? చేసినట్లు టాస్క్ ఫోర్స్ సీఐ అంజయ్య తెలిపారు. పక్కా సమాచారం మేరకు దాడి చేయగా.. పేకాడుతూ ఆరుగురు పట్టుబడినట్లు పేర్కొన్నారు. వారి వద్ద నుంచి రూ.21,960 నగదు, 5 బైక్ లు, 4 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. తదుపరి చర్యల కోసం ఆర్మూర్ ఎస్?హెచ్?వోకు అప్పగించినట్లు చెప్పారు.



# పోగొట్టుకున్న సెల్ ఫోన్ల అప్పగింత

**నిజామాబాద్ తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04**ఆర్మూర్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పలువురు సెల్?ఫోన్లు పోగొట్టుకోగా.. వాటిని రికవరీ చేసినట్లు సీఐ సత్యనారాయణ తెలిపారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి.. మంగళవారం బాధితులకు అందజేసినట్లు పేర్కొన్నారు.

